ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం

: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-7-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 156 పేజీలు: 12 వెల: 6.50


బుద్ధుని బోధనలతోనే సన్మార్గం: దలైలామా

హత్యారోపణలపై ఆప్ ఎమ్మెల్యే అరెస్టు

5లో



## బర్మింగ్‌హామ్‌లో భారత్ రికార్డు విక్టరీ

### 336 పరుగుల తేడాతో ఇంగ్లండ్ జట్టు ఓటమి

**బర్మింగ్‌హామ్, జూలై 6:** బర్మింగ్‌హామ్‌లో భారత జట్టు రికార్డు సృష్టించింది. బజ్ బాల్ ఆటతో ప్రత్యర్థుల భరతం పట్టే ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (269, 161) విధ్వంసక బ్యాటింగ్‌కు.. ఆకాశ్ దీప్(6/99) అద్భుత బౌలింగ్ తోడవ్వగా చరిత్రలో నిలిపోయే విక్టరీ సాధించింది. ఆల్‌రౌండ్ షోతో ఆతిథ్య జట్టును వణికించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో స్టోక్స్ బృందంపై 336 పరుగులతో చిరస్మరణీయ విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా శుభ్‌మన్‌గిల్ నిలిచాడు. ఐదు టెస్టుల అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో బోణీ కొట్టింది. లీడ్స్‌లో అనూహ్య ఓటమినుంచి తేరుకున్న భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్‌లో దెబ్బతిన్న సింహంలా >>2


# త్వరలో నిరుద్యోగ భృతి

20 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

డిసెంబరుకు పోలవరం డయాఫ్రంవాల్ పూర్తి

మెగా డిఎస్సికింద 16,500 ఉద్యోగాలు: సిఎం చంద్రబాబు

## నెలకు రూ. 3 వేలు చెల్లింపు!



**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సందర్భంలో ఇచ్చిన వాగ్దానం మేరకు నిరుద్యోగులకు నెలవారి భృతిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ఇందుకు సంబంధించి పూర్వరంగం సిద్ధమైందన్నారు.మార్గదర్శకాలు,నిబంధనలను రూపొందించామన్నారు.నిరుద్యోగ భృతికి దరఖాస్తు పెట్టిన వారికి అర్హతలను అనుసరించి ఎంపిక చేస్తామన్నారు. తన వ్యక్తిగత కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు,నిరుద్యోగ భృతి తదితర అంశాలపై జరిగిన సమావేశంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మరో 20లక్షల ఉద్యోగాలను కల్పిస్తామనే వాగ్దానం దిశలో ఇప్పటికే దగ్గరదగ్గర అయిదు లక్షల మంది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామని సిఎం చంద్రబాబుఅన్నారు. ఉద్యోగాలు లభించేంత వరకు నిరుద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. త్వరలోనే నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతామని ప్రకటించారు యువతకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. మెగా డిఎస్సీ కింద 16,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. కొంత మంది మెగా డిఎస్సీకి అనేక అడ్డంకులు సృష్టించారు. నెలలోగా ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. నిరుద్యోగ భృతి ఇచ్చి కుటుంబ పెద్దగా అండగా ఉంటాను.

2029 నాటికి పేదరికం లేని సమాజం చూడాలనేదే నా లక్ష్యం. పోలవరాన్ని పూర్తి చేసే బాధ్యత మళ్లీ దేవుడు నాకే ఇచ్చాడు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. డిసెంబర్ నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుంది. పేదలను ఆదుకునేందుకు పేదల సేవల పి4 కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని ఇంకా వ్యవస్థలన్నీ పడకేశాయని ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని మండిపడ్డారు.రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని >>2

## లోక్ అదాలత్‌కు భారీ స్పందన

### రాష్ట్రవ్యాప్తంగా 78,168 కేసుల పరిష్కారం

**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే 78,168 పైగా కేసులు పరిష్కారమయ్యాయి. రూ.65 కోట్ల పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీ చేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హరీ,హైకోర్టు న్యాయసేవల కమిటీ అధ్యక్షులు జస్టిస్ ఆర్.రఘునందనరావు మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాల్లో శనివారం 411 లోక్ అదాలత్ బెంచిలు నిర్వహించారు. హైకోర్టు ప్రాంగణంలో ఎపి హైకోర్టు న్యాయసేవల కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో జస్టిస్ కుంచం మహేశ్వరరావు,జస్టిస్ వై.లక్ష్మణరావు పాల్గొన్నారు. 135 కేసులను పరిష్కరించారు.



ఆదివారం రియోడిజెనీరోలో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ లూలా సిల్వాతో భేటీ అయిన ప్రధాని మోడీ

## సరిహద్దు ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

- 'బ్రిక్స్' సదస్సులో ప్రధాని మోడీ పిలుపు
- అంతర్జాతీయ సంస్థల్లో సుపరిపాలన సంస్కరణలు అవశ్యం
- ప్రపంచ వేదికల్లో గ్లోబల్ సౌత్‌కు తగ్గుతున్న ప్రాధాన్యం

**రియోడిజెనీరో, జులై 6:** ప్రపంచ ఆర్థికవ్యవస్థకు అత్యధిక వాటాను అందిస్తున్న దేశాలను నిర్ణయాత్మక వేదికల్లోప్రాధ్యాత కనిపించడంలేదని, గ్లోబల్ సౌత్ అనేది ఇపుడు ద్వంద్వప్రమాణాలతో సతమతం అయిపోతున్నదని ప్రధానిమోడీ అన్నారు. ఆదివారం బ్రిక్స్ సమావేశాల ప్రారంభ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇలాంటి అంతర్జాతీయ సంస్థలు, వేదికలకు అత్యవసరంగా సంస్కరణలు రావాలని, వాటిలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికూడా ఉన్నదని ప్రధాని పేర్కొన్నారు. మానవాళిలోని మూడింట రెండొంతుల దేశాలకు అంతర్జాతీయ సంస్థల్లో సరైన భాగస్వామ్యంలేదని, 20వ శతాబ్దంలో స్థాపించిన సంస్థల్లోకూడా ప్రాతినిధ్యం లేదన్నారు. ఈసంస్థల్లో గ్లోబల్‌సౌత్‌కు ప్రాధాన్యం లేదని అన్నారు. ఈ సంస్థలు ఇపుడు సిమ్‌కార్డుతో మొబైల్‌ఫోన్ ఉన్నప్పటికీ నెట్‌వర్క్‌లేని వ్యవస్థగా తయారయ్యాయని చమత్కరించారు. బ్రెజిల్‌లోని రియోడీజెనీరోలో ప్రారంభం అయిన 17వ బ్రిక్స్ సమావేశాల్లో ప్రధాని లాంఛనంగా ఇతర దేశాల నేతలతో గ్రూప్‌ఫోటో దిగారు. నగరంలోని మ్యూజియం ఆఫ్ మోడర్న్ ఆర్ట్ ఆడిటోరియంలో ఈసదస్సును ప్రారంభించారు. తొలిరోజు సమావేశంలో బ్రిక్స్ దేశాల నాయకులు పరస్పరం సహకరించుకుంటూ వృద్ధికి బాసటగా నిలవాలన్న భావన వ్యక్తంచేసారు. బ్రిక్స్‌వేదికగా మోడీ మాట్లాడుతూ భారత్ శాంతి, సోదరసమానత్వానికి కట్టుబడి ఉదందన్నారు. శాంతి, >>2



ఆదివారం మంత్రి సవితకు వినతిపత్రం సమరిస్తున్న మరుపిళ్ల తిరుమలేష్ తదితరులు

## బిసిడిలుగా 'నగరాలు'

### వారికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయిస్తాం: మంత్రి సవిత

**విజయవాడ, జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 'నగరాలు' సామాజిక వర్గీయులను బిసిడిలుగా గుర్తించి, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బిసి, ఇడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత హామీ ఇచ్చారు. ఆదివారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నగరాల సామాజిక వర్గీయులతో కలిసి టిడిపి బిసి నగరాల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నగరాలకు బిసిడిల కుల ధ్రువీకరణ పత్రాలు అందజే >>2

## మామిడి కొనుగోళ్లు భేష్

ఇప్పటిదాకా 3.08 లక్షల మె.ట కొనుగోలు 2లో

## సిబిఐ వలలో రైల్వే అవినీతి చేపలు

### ఎడిఇఎన్, ట్రాక్‌మన్ అరెస్టు

**గుంతకల్లు రైల్వే, జులై 6,ప్రభాతవార్త:** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) వలలో రైల్వేకు చెందిన మరో రెండు అవినీతి చేపలు పడ్డాయి. నార్థన్ రైల్వే జోన్, మొరాదాబాద్ డివిజన్ పరిధిలోని చందౌసీ రైల్వే జంక్షన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సహాయ ఇంజనీర్, మరో టాక్రమెన్‌లు పట్టుబడినట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి. రైల్వేకు పనులు చేసే ఓ ప్రైవేటు గుత్తేదారు రైలు మార్గం ఫిట్టింగ్ పనులను పూర్తిచేసినందుకుగాను తనకు రైల్వే నుంచి రావాల్సిన రూ.17,57,605ల బిల్లు ఏడాదిన్నర కాలంగా పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లు మంజూరు చేయాలంటే 2శాతం చొప్పున రూ.34వేలు కమీషన్ చెల్లించాలని సదరు సహాయ ఇంజనీర్ డిమాండ్ చేయడంతో సదరు గుత్తేదారుడు సిబిఐని ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన సిబిఐ >>2



ఆదివారం శ్రీశైలం డ్యాంను సందర్శించిన విశ్రాంత చీఫ్ ఇంజినీర్ కన్నయ్యనాయుడు తదితరులు

## శ్రీశైలం క్రస్ట్ గేట్లు మార్చడం అవసరం

### డ్యాంను సందర్శించిన విశ్రాంత చీఫ్ ఇంజినీరు కన్నయ్య నాయుడు

**శ్రీశైలంప్రాజెక్టు, జులై 6,ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వాయర్‌ను ఆదివారంనాడు క్రస్ట్‌గేట్ల నిపుణులు, విశ్రాంత చీఫ్ ఇంజినీరు కన్నయ్యనాయుడు క్షేత్రస్థాయిలోపరిశీలించారు. వీరివెంట డ్యాం ఎస్ఇ శ్రీరామచంద్రమూర్తి, డ్యాం ఇంజనీర్లు ఉన్నారు. ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాంకు వరద నీటి వేగం పెరుగుతుండడంతో విశ్రాంత చీఫ్ ఇంజనీరు కన్నయ్యనాయుడు డ్యాం ఇంజనీర్లును వెంటబెట్టుకోని డ్యాంకు ఉన్న క్రస్ట్‌గేట్ల పనీతీరు,నీటి వేగం, గేటు ద్వారా లీకేజి అవుతున్న నీటి పరిస్థితి తదితర అంశాలపై సమీక్షించారు. నలు చెరుగుల పరిశీలన అనంతరం ఎగువ >>2

## బిసిల ఐక్యతతోనే సుపరిపాలన

తిరుపతి జిల్లా వ్యాప్తంగా బిసి భవన నిర్మాణాలకు శ్రీకారం

బిసి ఆత్మగౌరవ భరోసా సభలో మంత్రులు



ఆదివారం తిరుపతిలో జరిగిన సభలో పాల్గొన్న మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సబిత తదితరులు

**తిరుపతి కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త:** బిసిల ఐక్యతతోనే సుపరిపాలన సాధ్యం అవుతుందని, గత ప్రభుత్వం హయంలో బిసిలకు అన్యాయం జరిగిందని, గత మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు విరుచుకుపడ్డారు. తిరుపతి ఇందిరా మైదానంలో ఆదివారం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో బిసి ఆత్మగౌరవ సభ విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సబిత, బిసి జాతీయ, రాష్ట్ర నేతలు, అన్ని కుల సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. మొదటగా ర్యాలీగా జ్యోతి రావు పూలే విగ్రహం నుంచి ఇందిరా మైదానం వరకు జరిగింది.

అనంతరం సభను ఉద్దేశించి బిసి జాతీయ నేతలు ఆల్మెన్ రాజు, రాష్ట్ర అధ్యక్షులు శంకరరావు, జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్, అధికార ప్రతినిధి ఆవుల పాటి బుజ్జిబాబు, కళాకారుల బృంద ప్రతినిధి యాదగిరి, క్రాంతి వారి అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో బిసిలు పడుతున్న కష్టనష్టాలను మంత్రుల దృష్టికితీసుకెళ్లారు.మంత్రులు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రం ప్రధానంగా పిఎం మోడీ, సిఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. టిడిపి అంటేనే బిసిల పార్టీ అని, >>2

## బెజవాడ గుణదలలో భారీ చోరీ

### చెడ్డీ గ్యాంగ్‌గా అనుమానిస్తున్న పోలీసులు

**విజయవాడ క్రైం,జులై 6,ప్రభాతవార్త:** విజయవాడ లోని గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ భారీ చోరీ జరిగింది. అయితే సిసి కెమేరాలను విశ్లేషించిన పోలీసులు ముగ్గురు ఆగంతకులు మంకీ క్యాప్‌లు ధరించి ఈ చోరీకి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. రైల్వే ట్రాప్ సమీపంలోని విల్లాలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బాత్రూం కిటికీ అద్దాలు తీసి లోపలికి ప్రవేశించిన దుండగులు ఇంటి యజమానులు గాఢ నిద్రలో ఉండగా ఇంటి 209 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.20వేల నగదును చోరీ చేశారు. గుణదల స్టార్ విల్లాలో జరిగిన ఈ విల్లాలో సురేష్‌కుమార్ అనే వ్యక్తి సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. >>2

## రొట్టెల పండుగకు భక్తుల రద్దీ

### 2 లక్షల మందికి పైగా రాక

### ప్రశాంత వాతావరణంలో రొట్టెలు మార్చుకున్న భక్తులు

**నెల్లూరు, జూలై 6, ప్రభాతవార్త :** నెల్లూరు బారాషహీద్ దర్గాలో ప్రారంభమైన రొట్టెల పండుగకు తొలి రోజు భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారు రెండు లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు >>2

## సోషల్ మీడియా కేసులపై 'సుప్రీం' గీత దాటొద్దు




### మేజిస్ట్రేట్‌లకు హైకోర్టు రిజిస్ట్రార్ ఆదేశాలు

**విజయవాడ, జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో అనుచిత, అభ్యంతరకర పోస్టులు, వ్యాఖ్యలకు సంబంధించిన కేసులలో నిందితులకు రిమాండ్ విధించే సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్రంలోని మేజిస్ట్రేట్లకు హైకోర్టు స్పష్టంచేసింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జ్యుడీషియల్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. నిందితులకు రిమాండ్ విధించే సమయంలో అర్నేషకుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ కేసులో సుప్రీంకోర్టు మార్గ >>2

>>



ఆదివారం న్యూఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న బిజెపి అధ్యక్షుడు నడ్డా

# మామిడి కొనుగోళ్లు భేష్

**విజయవాడ,, జూలై 6,ప్రభాతవార్తప్రతినిధి:** తోతాపురి మామిడి రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ఇప్పటి వరకూ 3,08,261 మెట్రిక్ టన్నులమేర తోతాపురి మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల నుంచి కొనుగోలు చేశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు తమ సామర్థ్యం మేరకు మామిడిని కొనుగోలు చేస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు జరిగాయి. ర్యాంపులు, మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయించారు. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు జరిగినట్టు అధికారులు వెల్లడించారు. మూడు జిల్లా కలెక్టరేట్లలోనూ కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ మామిడి కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. రోజువారీగా మామిడి రైతుల నుంచి ఏ మేర కొనుగోళ్లు జరిగాయనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. మొత్తంగా ఈ సీజన్ లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవలే కుప్పంలో మామిడి రైతులు, పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులుతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు, పల్ప్ పరిశ్రమల యాజమాన్యాలకు దిశా నిర్దేశం చేశారు. రైతుల నుంచి యూనిట్ సామర్థ్యం మేరకు మామిడి కాయలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆదేశించారు. రైతులకు అదనంగా కేజీకి రూ.4 రూపాయల మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటోంది. ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు కేజీకి రూ.8 చెల్లించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మొత్తంగా రైతులకు కేజీ మామిడికి రూ.12 ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పల్ప్ పరిశ్రమల వద్ద గత ఏడాది మిగిలి పోయిన ఉత్పత్తిని విక్రయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పార్లే ఆగ్రో, కోకోకోలా, పెప్సీ తదితర సంస్థలు రైతుల నుంచి మామిడిని కొనుగోలు చేసేలా ప్రభుత్వంఆదేశించింది. అలాగే మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకంద్వారా మామిడి రైతును ఆదుకునేందుకు వీలుగా కేంద్రం రూ.130 కోట్లను విడుదల చేయాలని గతంలోనే సిఎం చంద్రబాబు లేఖ రాశారు.

# త్వరలో నిరుద్యోగ భృతి

>> అన్నట్లుగానే విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నామని నెలకు రూ.2,750 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికామని సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సిఎం తెలిపారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిపైన దృష్టి పెట్టామన్నారు. ఈ రంగంలో ప్రత్యేక పాలసీని అమలు చేస్తున్నామన్నారు. త్వరలో సమావేశ నిర్వహిస్తామని పర్యాటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతామని అన్నారు. పర్యాటక రంగంలోను ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో జీరో పావర్టీ, మెరుగైన జీవన ప్రమాణాలుండాలని అన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ప్రస్తుతం 510 సేవలు అందిస్తున్నామని రాబోయే రోజుల్లో 100 శాతం సేవలు అందిస్తామని సిఎం వెల్లడించారు.

**పేదలను చులకనగా చూస్తే అంతే**

తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు జమ చేస్తున్నామని ఇంక ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలు చేస్తామని సిఎం చంద్రబాబు వెల్లడించారు. యోగాంధ్రలో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు వచ్చాయని అన్నారు. పేదలకు పింఛన్లు సేవాభావంతో అందజేయడం ముఖ్యమని అలానే పేదలను చులకనగా చూస్తే వదిలిపెట్టనని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. రాజకీయ ముసుగులో ప్రజాధనం దుర్వినియోగం సబబు కాదని అన్నారు. రాష్ట్రంలో ఎవరైనా డ్రగ్స్, గంజాయి అమ్మితే వారిపై తీవ్ర స్థాయిలో చర్యలు తీసుకుంటామని సిఎంహెచ్చరించారు.

పేద ప్రజల బాగుకు మార్గదర్శి, బంగారు కుటుంబం నినాదంతో సిఎం చంద్రబాబు పి4 విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. ఎన్నికల హామీ అయిన పేదరిక నిర్మూలన లక్ష్యంలో భాగంగా ఈ ఏడాది ఉగాది రోజున లాంఛనంగా ప్రారంభించామన్నారు.. ప్రభుత్వం, ప్రవేటు, ప్రజలు భాగస్వాములై సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగాఆ పనిచేయడమే ఈ పీ 4 కార్యక్రమం ముఖ్యోద్దేశం. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 మంది అట్టడుగున ఉన్న 20 మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుంచి పైకి తీసుకురావాలనేది ఈ పథకం ఆశయంగా సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం సైతం ఉంటే అద్భుత ఫలితాలు సాధించవచ్చదనేది తన ఆలోచన అన్నారు. రాష్ట్రంలోని స్థితిమంతులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన ధనవంతులు కలిసి తమ గ్రామంలో పేద కుటుంబాలకు ఎలా ఉపయోగపడవచ్చో అనేదే పి4 విధానంలో కీలక సూత్రమన్నారు. స్థానిక అభివృద్ధిలో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యం, సొంత గ్రామానికి మేలు చేయాలన్న స్ఫూర్తి రగిలించేందుకు ప్రభుత్వం వారధిలా పనిచేస్తోంది. అట్టడుగున ఉన్న ప్రజలకు సంపన్న కుటుంబాల సాయం అందించడమే లక్ష్యంగా పి4 కార్యక్రమం సాగుతోంది. లబ్ధి పొందేవారిని బంగారు కుటుంబంగా, సాయం చేసే వారిని మార్గదర్శిగా పిలిస్తున్నారు. పి4కి, ప్రభుత్వ పథకాల అమలుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. రాజధానిలో ఏ ప్రాజెక్టూ ఆలస్యం కావడానికి వీల్లేదన్న ఉద్దేశంతో కొత్త ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఆ దిశలో అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. అమరావతిలో వివిధ నిర్మాణ పనులు సరిగా చేయని సంస్థలకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలన్నారు. గడువులోగా నిర్మాణాలు పూర్తిచేసేలా నిర్దేశించాలని తెలిపారు. డిసెంబరు 2027 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీ సర్వే 2.0 పూర్తి చేయనున్నట్లు తెలిపారు. భూ వివరాలు దృశ్యరూపంలో కనిపించేలా ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాబోయే తరాలు రెవెన్యూ ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. శ్మశాన వాటికల నిర్మాణానికి రూ.137 కోట్ల విడుదలకు సిఎం ఆమోదం తెలిపారన్నారు. ప్రతీ పేదవాడికి నివాసయోగ్యమైన ఇళ్లు ఉండేలా చర్యలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం అనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆ దిశలోనే తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని క్షేత్రస్థాయి నుంచి అమలు చేస్తుందన్నారు.



ఆదివారం మొహరం సందర్భంగా హైదరాబాద్‌లో ముస్లిం సోదరుల 'మాతం' దృశ్యం

# బిసిడిలుగా 'నగరాలు'

>> యాలని జిఒ ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కేవలం విజయనగరం, శ్రీకాకుళం, విశాఖతో పాటు కృష్ణా జిల్లాలో మాత్రమే నగరాలకు బిసిడిల కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నారన్నారు. మిగిలిన జిల్లాలో బిసిడి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే స్పందించి, రాష్ట్ర వ్యాప్తంగా నగరాలకు బిసిడిల కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవితను వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ పై అధికారులతో మాట్లాడతానన్నారు. జీవో ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాలందరినీ బిసిడిలుగా గుర్తించి, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగరాల సామాజిక వర్గ ప్రతినిధులు కుమార్ నాయుడు, నల్లాని గిరిధర్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునీటి ఆక్వా సాగులో కొత్త ఆవిష్కరణలు
## సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా సాగుకు సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కోరారు. సిబా ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి. రాష్ట్రంలో సిబా ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి అని కేంద్ర వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ , కేంద్ర, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు వేర్వేరుగా లేఖలు రాశారు. చెన్నైలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఉంది. దేశంలోనే ఆక్వా సాగుకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా ఉన్నా, రాష్ట్రంలో పరిశోధన కేంద్రం లేదు. సాంకేతిక నిపుణులు లేరు. వ్యాధుల నిర్ధారణకు ఆధునిక వసతుల్లేవు. ఉప్పునీటి ఆక్వా సాగులో కొత్త ఆవిష్కరణలకు ఆస్కారం లేకుండా పోయింది. ఈ నడులో తాజాగా ఆక్వా పరిశ్రమ వ్యాధుల బారినపడి ఎలా నష్టపోతోందో, ఇక్కడ పరిశోధన కేంద్రం లేని వైనంపై కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్రానికి సీఎం లేఖలు రాశారు. వాటిలోని ప్రధానాంశాలుఇలా ఉన్నాయి. దేశ ఆక్వా ఉత్పత్తుల్లో వాటా 75% 2.30 లక్షల హెక్టార్లలో ఆక్వా సాగవుతోంది. రొయ్యల సాగుకు ఏపీ కేంద్రంగా ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు స్థూలవిలువ జోడింపులో ఆక్వారంగం కీలకం. ఈ రంగంలో వేల మంది చిన్న, సన్నకారు రైతులు భాగస్వాములు. రొయ్యలకు వచ్చే వ్యాధులనివారణకు శాస్త్రీయ పరిష్కారాలు కనుగొనాలి. ఫీడ్ అభివృద్ధి , పర్యావరణ సుస్థిరత జన్యు ఆధారిత రొయ్య రకాల అభివృద్ధిపై దృష్టి సారించాలి. రాష్ట్రంలో రొయ్యలకు వైట్‌స్పాట్ సిండ్రోమ్ వైరస్, ఈహెచ్‌పీ , వైట్ గట్ లాంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. వీటివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో కేంద్రీయ మత్స్య పరిశోధన సంస్థలు ఏవీ లేవు అని ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూర్ ఐకార్ గుర్తింపు ఉన్న నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనెటిక్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. ఆ సంస్థ ప్రాంతీయ కార్యాలయం ఏపీలో ఏర్పాటుచేయాలి. అలా చేస్తే జన్యు ఆధారిత మత్స్య రకాలు అభివృద్ధి చేయడం వల్ల ఆర్థికంగా ఎంతో తోడ్పాటు లభిస్తుంది. ఈ కార్యాలయం ఏర్పాటుచేస్తే జన్యు స్వచ్ఛతను పర్యవేక్షించడంతోపాటు నాణ్యమైన బ్రూడ్‌స్టాక్ నిర్వహణ సాధ్యమవుతుంది అని సీఎం పేర్కొన్నారు. జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును 2006లో ఏర్పాటుచేసిన దేశంలోనే మత్స్య అభివృద్ధి కార్యకలాపాలకు అవకాశం కల్పించారు. ఈ బోర్డును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్‌లో ఏర్పాటుచేశారు. ప్రస్తుతం రాష్ట్రం విడిపోయినా ఆక్వా మత్స్య ఉత్పత్తులో ఆంధ్రప్రదేశ్‌దే కీలక వాటా. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉన్న మత్స్య అభివృద్ధి బోర్డును అమరావతికి తరలించాలి అని కేంద్ర మత్స్య పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌కు రాసిన లేఖలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

# ఏఐతో పటిష్టంగా 'స్మోస్'
## ఆరు నగరాల్లో దోమల నిఘా వ్యవస్థ పైలట్ ప్రాజెక్టు అమలు

**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ కోసం డీప్ టెక్నాలజీని ఉపయోగించి స్మార్ట్ దోమల నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. కృత్రిమ మేధస్సు శక్తితో పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ (స్మోస్)ను రాష్ట్రంలోని ఆరు ప్రధాన మునిసిపల్ కార్పొరేషన్లలో 66 ప్రాంతాల్లో పైలట్ ప్రాతిపదికన ప్రారంభించబడుతుంది. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఆశాఖ డైరెక్టర్ పి. సంపత్ కుమార్‌లు ఓ సంయుక్త సమాచార పత్రంలో ఈ విషయం వెల్లడించారు. స్మోస్ ప్రధానంగా దోమల బెడదను అరికట్టడంద్వారా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందుకు సంబంధించి పురపాలక సిబ్బంది పని భారాన్ని తగ్గించడానికి, పట్టణ స్థానిక సంస్థల వ్యయాలను కూడా తగ్గించేందుకు దోహదపడుతుంది. డ్రోన్లు, సెన్సార్లు, హీట్ మ్యాప్స్, ట్రాప్స్ వంటి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) సాధనాల సహాయంతో ఈ కార్యక్రమం మరింత సమర్థవంతంగా పర్యవేక్షించబడుతుంది. గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో 16 ప్రాంతాల్లోను, కాకినాడలో 4, రాజమహేంద్రవరంలో 5, విజయవాడలో 28, నెల్లూరులో 7, కర్నూలులో 6 ప్రాంతాల్లో ఈ పైలట్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభించ బడుతుంది. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఆశాఖ డైరెక్టర్ పి. సంపత్ కుమార్ దీని సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఇటీవల ఒక ప్రైవేట్ ఏజెన్సీ అభివృద్ధి చేసిన ఎఐ శక్తితో ఉన్న స్మోస్ గురించి అధ్యయనం చేశారు. పైలట్ ప్రాజెక్ట్ భాగంగా ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థల్లో ప్రధానంగా దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎఐ శక్తితో కూడిన స్మార్ట్ దోమ సెన్సార్లు ఏర్పాటు చేయబడతాయి. ఈ స్మార్ట్ సెన్సార్లు దోమల జాతులు, వాటి లింగం, సాంద్రత, ఉష్ణోగ్రత మరియు తేమను గుర్తించగలవు. ప్రస్తుతం తక్కువ ప్రభావం చూపుతున్న బ్లైండ్ స్ప్రేయింగ్ ప్రక్రియకు బదులుగా దోమల సమర్థవంతమైన నియంత్రణ కోసం డేటా ఆధారిత విధానం అనుసరించబడుతుంది.

# సుపరిపాలన

>> గత ప్రభుత్వ హయాంలో బిసిలు పడరాని కష్టాలు పడ్డారని బాధపడ్డారు. బిసిలకు రావాల్సిన అన్ని వసతులను, సౌకర్యాలను, రిజర్వేషన్లు, రక్షణ, కులగణన, రుణ సదుపాయాలను సులభతరం చేసి బిసిలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదలకు నిరంతరం కృషి జరుగుతుందని తెలిపారు. ఐక్యమత్యంతో బిసిలు ఉండాలని పిలుపునిచ్చారు.

# అవినీతి చేపలు

>> బృందం ఈ నెల 4న కేసు నమోదు చేసుకుని ఎడిఇఎన్, అతని సహాయకుడు ట్రాక్‌మెన్‌లకు సదరు గుత్తేదారుడు రూ.34వేలు లంచాన్ని ఇస్తున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులో తీసుకుని అరెస్టు చేసి ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ సిబిఐ 1వ కోర్టు, సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా న్యాయమూర్తి రెండు వారాల పాటు రిమాండ్‌కు ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 07-07-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
ద్వాదశి రా.11.08
అనూరాధ రా.1.10
వర్జ్యం ఉ.7.15-ఉ.8.59
దు.మ.12.39-1.31, మ.3.06-4.08
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం :** నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఎవరినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు.

**మిథునం:** ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి. షేర్ల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యంపట్ల మెలకువ చాలా అవసరం. నూతనవస్తు, వస్త్రాలు కొనుగోలు.

**తుల :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాల విషయాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. మిత్రుల సాయంతో పనులు చక్కదిద్దుతారు.

**మకరం:** జీవిత భాగస్వాం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారికి యోగదాయకంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మీనం :** పాత బాకీలు వసూలవుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భారత్ రికార్డు విక్టరీ

>> గర్జించింది. తొలి రెండురోజులు నాలుగోరోజు ఆధిపత్యం చెలాయించిన భారత్ ఆఖరి రోజు ఇంగ్లండ్‌ను ఓటమి రుచి చూపించింది. తొలి ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ (269) ద్విశతకంతో చెలరేగి భారీ స్కోర్ అందిస్తే సిరాజ్ ఆరు వికెట్లతో బెన్ స్టోక్స్ సేనను దెబ్బకొట్టాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లోనూ సారథి గిల్ సెంచరీతో విజృంభించగా 161), రవీంద్ర జడేజా(69), రిషభ్ పంత్ (65) బ్యాటింగ్ మెరుపులతో ఆతిథ్య జట్టుకు 608 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది టీమిడియా. భారత్ నిర్దేశించిన కష్టసాధ్యమైన ఛేదనలో ఆకాశ్ దీప్, సిరాజ్ ధాటికి నాలుగో రోజు ఆఖరి సెషన్‌లో ఇంగ్లండ్ 72కే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. వాన కారణంగా ఐదోరోజు ఆట ఆలస్యంగా ప్రారంభమైనా ఇంగ్లండ్‌కు ఓటమి తప్పలేదు. ఓలీ పోప్(24)ను క్లీన్‌బౌల్డ్ చేసిన ఆకాశ్ దీప్ (458) వికెట్ల వేటకు తెరతీశాడు. ఆ తర్వాతి ఓవర్లోనే ఊహ కందని బంతితో హ్యారీ బ్రూక్(23)ను ఎల్బీగా వెనక్కిపంపి టీమిండియాను గెలుపు వాకిటనిలిపాడు. అయితే కెప్టెన్ బెన్ స్టోక్స్(35), జేమీ స్మిత్ (88)లు డిఫెన్స్ ఆడుతూ విసిగించారు. ఈ జోడీని విడదీసేందుకు గిల్ ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరకు వాషింగ్టన్ సుందర్ బ్రేకిచ్చాడు. లంచ్‌కు ముందు ఓవర్లో స్టోక్స్ ఎల్బీగా ఔటయ్యాడు. భోజన విరామం తర్వాత కూడా స్మిత్ పట్టుదలగా ఆడాడు. క్రిస్ ఓక్స్(7)ను ప్రసిధ్ ఔట్ చేసి ఏడో వికెట్ అందించాడు. ఆకాశ్ ఓవర్లో రెండు భారీ సిక్సర్లు బాదిన స్మిత్.. హ్యాట్రిక్ సిక్సర్ కొట్టే క్రమంలో డీప్ స్క్వేర్ లెగ్‌లో సుందర్ చేతికి చిక్కాడు. అయితే.. బ్రాండన్ కార్స్(38), షోయబ్ బషీర్(12)లు పెద్దషాట్లు ఆడడంతో చివరి రెండువికెట్లు తీసేందుకు శ్రమపడాల్సివచ్చింది. చివరి వికెట్‌కూడా ఆకాశ్‌కే దక్కడంతో భారత్ 336 పరుగుల తేడాతో విజయం సాధించింది.

# మార్చడం అవసరం

>> నుండి వచ్చిచేరుతున్న నీటి చేరికలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రస్ట్‌గేటు ద్వారా నీటి లికేజిపై ఎటువంటి అపాయం లేదని, రానున్న రోజుల్లో జలాశయంకు ఉన్న క్రస్ట్‌గేట్ల మార్పు జరిగితే బాగుటుందని తెలిపారు. జలాశయంపై ప్రభుత్వం చోరవచూపిస్తూ అవసరమైనంత మేరకు మరమత్తు పనులుకు సంబంధించి నిధులు కేటాయించి పనులను వేగవంతపరచాలని చెప్పారు. అదే విధంగా డ్యాంకు ముందు బాగాన ఉన్న ప్లంజుపూల్ గుంతపై ఇప్పటికే పలు అధ్యయనాలు జరిగాయి కాబట్టి దానికి సంబంధించి ప్రస్తుతానికి ఇబ్బంది ఏమి ఉండదని అన్నారు. జలాశయంకు చెప్పట్టాల్సిన మరమత్తు పనులు, భద్రతపై ఇంజనీర్లు, ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రొట్టెల పండుగకు భక్తుల రద్దీ



రొట్టెలు మార్చుకుంటున్న భక్తులు

>> తీరిన వారు రొట్టెలను వదలడం, కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి.

**పటిష్ట బందోబస్తు**

దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ అవుట్ పోస్ట్ ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు.

**పారిశుద్ధ్య సిబ్బంది సేవలు భేష్**

దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదరాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

**వైద్య శిబిరాలను వినియోగించుకుంటున్న భక్తులు**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్‌ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మొదటిరోజు సుమారు 500 మంది పైగా భక్తులకు బిపి, రక్త పరీక్షలు, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత తెలిపారు.

**అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ**

స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలు అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

**భక్తులందరికీ అన్నదానం**

రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 30 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన తాగునీటిని స్టాల్స్ ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు అందజేస్తున్నారు.

**ప్రత్యేకంగా మీడియా పాయింట్**

రొట్టెల పండుగ కవరేజ్ నిమిత్తం దర్గాకు విచ్చేస్తున్న మీడియా వారికి ప్రత్యేకంగా జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో మీడియా పాయింట్‌ను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. పాత్రికేయులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఈ కేంద్రం నుంచి తమ విధులు నిర్వహిస్తూ రొట్టెల పండుగ విశేషాలను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నారు. మీడియా వారికి ప్రత్యేకంగా అల్పాహారం, భోజన సౌకర్యాలు కల్పించారు.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

>> భద్రత, ప్రపంచ సుపరిపాలన, సంస్కరణలు ప్రధానాంశాలుగా బ్రిక్స్ సదస్సును ఈ సారి నిర్వహిస్తున్నారు. అద్భుత భవిష్యత్తుకు కీలక పునాదులు, భద్రత, సుపరిపాలన, సుస్థిర శాంతిసౌభ్రాతృత్వమేనని మోడీ పునరుద్ఘాటించారు. ప్రపంచాన్ని ఇపుడు ఉగ్రవాదం సవాల్‌చేస్తోందని, మానవాళికి పెనుముప్పుగా మారిందన్నారు. భారత్‌లో ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడే ఇందుకు నిదర్శనమని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి యావత్తు మానవాళిని కలవరపరిచిందన్నారు. ఉగ్రవాదులపై ఆంక్షలు ప్రకటించడానికి వెనుకాడకూడదని, ఉగ్రసాయం అందిస్తున్న దేశాలనుసైతం ఆంక్షల చట్రంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. బాధితులు, ఉగ్రవాదమద్దతుదారులను ఒకే త్రాసులో చూడకూడదని అన్నారు. తమ వ్యక్తిగత, రాజకీయ లబ్ధికోసం మౌనంగా అభిప్రాయం చెప్పి ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి మద్దతివ్వడం ఎంతమాత్రం ఉపేక్షించే అంశం కాదన్నారు. అంతర్జాతీయ సుపరిపాలన సంస్కరణలు, సరిహద్దు ఉగ్రవాదం నిర్మూలన వంటి కీలక అంశాలతో నడిచింది. ప్రత్యేకించి ప్రపంచస్థాయి సంస్థల్లో గ్లోబల్‌సౌత్‌కు ప్రాతినిధ్యం పెరగాల్సిందేనని అభిప్రాయపడ్డారు.

# బెజవాడ గుణదలలో భారీ చోరీ

>> శనివారం ఉదయం నిద్ర లేచి చూడగా అలమారా తెరిచి ఉండి, నగల బాక్సులు నేలపై పడి ఉన్నాయి. అందులో ఉండాల్సిన బంగారం కనిపించలేదు. బాత్‌రూంలోని కిటికీ అద్దాలు తొలగించి ఉండటంతో నగలు చోరీకి గురైనట్లు గుర్తించి గుణదల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు నేరం జరిగిన పద్ధతిని బట్టి అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పని అయి ఉంటుందని అనుమానించారు. విల్లాకు సమీపం లోని మరో విల్లాలో కిటికీ ఇనుప మెష్ విరగకొట్టి ఉండటాన్ని గమనించిన పోలీసులు ఆ ఇంటిలో చోరీ జరగ్గపోవడంతో అక్కడ కూడ నేరం చేసేందుకు ప్రయత్నించి ఉంటారని, కుదరక వెళ్లిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. స్థానికంగా ఉన్న సిసి కెమేరాలను పోలీసులు పరిశీలించారు. ముగ్గురు దుండగులు మంకీ క్యాప్‌లను ధరించి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. తెల్లవారుజామున 4 గంల సమయంలో బయటకు వెళ్లిపోయినట్లు సిసి కెమేరాల్లో రికార్డు అయ్యింది. ఈ తరహా నేరాలకు పాల్పడేది చెడ్డీ గ్యాంగ్ అని సిసిఎస్ పోలీసులు అనుమానిస్తున్నారు. ఒక ప్రాంతానికి వచ్చిన వీరు వరుస నేరాలు చేసుకొని వెళ్ళిపోతారని పోలీసులు పేర్కొంటున్నారు.

# 'సుప్రీం' గీత దాటొద్దు

>> దర్శకాలు పట్టించుకో కుండా మేజిస్ట్రేట్‌లు నిందితులకు రిమాండ్ విధిస్తున్నట్లు కోర్టు దృష్టికి వచ్చిందని హైకోర్టు తెలి పింది. ప్రసంగం, రచన, కళాత్మక వ్యక్తీకరణకు సంబంధించి అందిన ఫిర్యాదులలో ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 173(3)కింద ప్రాథమిక విచారణ జరపాలని(3 నుంచి 7 ఏళ్లలోపు శిక్ష పడే కేసులు) పోలీసులకు స్పష్టం చేసింది. ప్రాథమిక విచారణకు ముందు సంబంధిత డిఎస్పీ నుంచి అనుమతి తీసుకోవాలని, 14 రోజుల్లో విచారణ ముగించాలని తీర్పులో పేర్కొంది. నిందితులు సదరు నేరాలను మళ్లీ మళ్లీ చేశారా?. సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందా?. ఆధారాలను తారుమారు చేయగలరా?. కస్టోడియల్ విచారణ అవసరమా?. తదితర అంశాలపై మేజిస్ట్రేట్లు సంతృప్తి చెందిన తర్వాతే రిమాండ్ విధింపుపై నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. సర్క్యులర్‌లో సూచనలను మేజిస్ట్రేట్‌లు తప్పకుండా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే శాఖాపరమైన విచారణను ఎదుర్కోవడమే కాకుండా కోర్టు ధిక్కరణ కింద చర్యలకు బాధ్యులవుతారని స్పష్టం చేసింది.

సోషల్ మీడియాలో అనుచిత, అభ్యంతరకర పోస్టులు, వ్యాఖ్యల కేసుల్లో నిందితులకు రిమాండ్ విధించే సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని తేల్చిచెప్పింది. ఈ మేరకు రాష్ట్రంలోని మేజిస్ట్రేట్లకు హైకోర్టు స్పష్టం చేసింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే శాఖాపరమైన విచారణ, కోర్టు ధిక్కారణ చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఈ మేరకు మేజిస్ట్రేట్‌లకు వివరాలు వెల్లడిస్తూ.. రిజిస్ట్రార్ జ్యూడీషియల్ సర్క్యులర్ జారీ చేశారు. ఈ సర్క్యులర్ ప్రకారం మానవ హక్కుల పరిరక్షణతో పాటు ఆచరణలో పోలీసులు, న్యాయవ్యవస్థ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఏపీ హైకోర్టు వెల్లడించింది.

**హైకోర్టు ముఖ్య సూచనలు ఇలా ఉన్నాయి**

- 3 నుంచి 7 సంవత్సరాల శిక్ష ఉన్న కేసుల్లో, విచారణ అధికారి ముందుగా ప్రాథమిక విచారణ జరపాలి.
- ఈ కేసులవిచారణను 14 రోజుల లోపు పూర్తి చేయాల్సిందే!
- ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటే డిఎస్పీ స్థాయి అధికారి అనుమతి తప్పనిసరి.
- మేజిస్ట్రేట్లు ఈ ఆదేశాలను అతిక్రమిస్తే హైకోర్టు సీరియస్ గా పరిగణిస్తుంది,
- డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ కూడా ఎదురవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది.

# సామాజిక న్యాయం కోసం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్: సిఎం చంద్రబాబు

**విజయవాడ జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక న్యాయం కోరుతూ బడుగువర్గాల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన యోధుడు భాకత దివంగత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆయన సేవలు మరువలేని అపూర్వమైన వన్నారు. అసమానతలు లేని సమాజం కోసం, జీవితాంతం కృషి చేసిన మహనీయ నేత బాబు జగ్జీవన్ రామ్. మానవతావాది బాబూజీ వర్ధంతి సందర్భంగా 'ఎక్స్' వేదికగా నివాళులర్పించారు. ఈ పోస్టులో ఆ దేశభక్తుని స్మృతికి నివాళులర్పిస్తున్నారు. జగజ్జీవన్ స్ఫూర్తిగా నేటి తరం జీవితంలో మంచి స్థితికి చేరుకుంటానకి శ్రమించాలన్నారు.

**జగజ్జీవన్‌రామ్ ఆదర్శనీయులు: మంత్రి నారా లోకేష్:** జగజ్జీవన్ బడుగు ,బలహీనవర్గాల సంక్షేమం కోసం అనితర సాధ్యమైన కృషి చేసారన్నారు. ఆయన జీవితం అందరికి ఆదర్శనీయమన్నారు. ఎక్స్ వేదికగా చేసిన పోస్టులో జగజ్జీవన్ ఎందరికో స్ఫూర్తి అని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

## వైఎస్సార్సీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ వర్ధంతి

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఆదివారం వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. పార్టీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సహా పలువురు నేతలు హాజరయ్యారు.

# కేన్సర్ నియంత్రణలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలి: మంత్రి సవిత

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** క్యాన్సర్ నియంత్రణకు ప్రభుత్వం క్రియాశీలకంగా చేపట్టిన కార్యచరణలో స్వచ్ఛంధ సంస్థలు భాగస్వాములు కావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత కోరారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆయన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్నవారికి పూర్తిస్థాయి వైద్యసేవలు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా వైద్య రంగానికి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా రూ. 20,000 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. అంతేకాకుండా రాష్ట్రాన్ని హరితాంధ్ర గా మార్చేందుకు కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేశారన్నారు. సేవా దృక్పధంతో గత 12 సంవత్సరాలుగా పేదలకు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తున్న రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఎంతో మందికి ఆదర్శనీయమన్నారు. పీబీ సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం రూట్స్ హెల్త్ ఫౌండేషన్ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా రూట్స్ హెల్త్ సర్వీస్ అవార్డ్స్-2025 సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మంత్రి సవిత, ప్రముఖ నటుడు సుమన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి



కేన్సర్ సేవలపై రూట్స్ రూపొందించిన గ్రంధాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత,నటుడు సుమన్

మాట్లాడుతూ రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. గత 12 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో అత్యుత్తమ సేవలు అందించిన 82 మంది డాక్టర్స్ ను గౌరవించి సన్మానించటం మంచి పరిణామమన్నారు. రాష్ట్రంలో ఆర్గానిక్ ఫుడ్‌ను ప్రోత్సహించేలా కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. రాయలసీమలో కూడా ఇలాంటి వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దే రామ్మోహన్ రావు మాట్లాడుతూ వైద్య రంగంలో రూట్స్ ఫౌండేషన్ సేవలు అద్వితీయమన్నారు. నా వంతుగా ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఆర్థికంగా సాయం అందిస్తానన్నారు.క్యాన్సర్ తో బాధపడుతున్న 12 ఏళ్ల భక్త సింగ్ అనే బాలుడుకు రూట్స్ హెల్త్ ఫౌండేషన్ రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందించారు. వైద్య వృత్తిలో నిష్ణాతులైన డాక్టర్స్ కు రూట్స్ హెల్త్ సర్వీస్ అవార్డు2025 ను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవో అధ్యక్షులు ఏ. విద్యా సాగర్, హీరో సుమన్, రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ పోలవరపు విజయ భాస్కర్, డాక్టర్ రమణ మూర్తి, డాక్టర్ సమరం, డాక్టర్ ఎన్ మరళీకృష్ణ, సిద్దార్ధ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఏవై రావు, ఫిలిమ్ ఛాంబర్ ఛైర్మన్ శ్రీనివాస రాజు, తదితరలు, వైద్య విద్యార్థులు, తదితరలు పాల్గొన్నారు.

## అరుదైన బోన్ కేన్సర్‌కు నియోడ్జువెంట్ రెజిమెన్ కీమోథెరపీ చికిత్స

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నారుల్లో వచ్చే ఎవింగ్స్ సర్కోమా అనే అరుదైన బోన్ క్యాన్సర్‌కు ఆధునీక సాంకేతిక,వైద్య నిపుణతతో 8ఏళ్ళ బాలునికి ప్రయోగాత్మక చికిత్స చేసినట్లు విజయవాడ మణిపాల్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు.ఇటువంటి క్యాన్సర్ సమస్యలు ఉన్న వారికి తమ ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యసేవల పరిధిలో అందిస్తామన్నారు. ఎనిమిదేళ్ల చిన్నారికి అకస్మాత్తుగా కాలి నొప్పితో బాధపడుతూ, సరిగ్గా నడవలేకపోవడంతో, ఎముకకు ఏదైనా చిన్న గాయం అయ్యిందేమోనని, తల్లిదండ్రులు తమ వద్దకు తీసుకు వచ్చారు. కొన్ని పరీక్షల తరువాత, ఎవింగ్స్ సర్కోమా అనే అరుదైన, చాలా ప్రమాదకరమైన ఎముక క్యాన్సర్ అని తేలింది.

ట్యూమర్ తొడ ఎముకని దాదాపు 23 సెంటీ మీటర్ల మేర, అంటే రెండొంతుల ఎముకని చుట్టుముట్టింది. ఈ క్రమంలో చాలా ప్రభావవంతమైన కీమోథెరపీతో చికిత్సని మొదలుపెట్టామన్నారు. పీడియాట్రిక్ సర్కోమా మానేజ్ మెంట్ లో, ఇది చాలా కీలకమైనది. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణారెడ్డి బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ ఫిజీషియన్ డా. శ్రవణ్ కుమార్, పర్యవేక్షణలో, అత్యంత తీవ్రమైన నియోడ్జువెంట్ రెజిమెన్ కీమోథెరఫీ విజయవాడ, బెంగుళూరులకు చెందిన వైద్యులు నిర్వహించారు.

# బిసి రిజర్వేషన్లకోసం ఉద్యమిస్తాం

## రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు చందు జనార్ధన్



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న చందుజనార్ధన్

**విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త :** కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు 10 శాతం ప్రత్యేక బిసి రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. కాపులెదుర్కొంటున్న సమ్యలపై కార్యాచరణ కోసం ఆదివారం విజయవాడలో సీనియర్ నేతలు, పలు సంఘాల నేతలు, రాధారంగా మిత్ర మండలి ముఖ్య నేతలు, ఉద్యమ జెఎసి నేతల సమావేశం అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాపు వర్గాలపై దాడులు అరికట్టాలని, కృష్ణాజిల్లాకు వంగవీటి మోహనరంగా పేరుపెట్టాలని, కాపు కార్పొరేషన్‌కు రు.3వేలకోటు ప్రతిఏడాది మంజూరు చేయాలని, హామీ మేరకు రెండెకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని, కూటమి ప్రభుత్వం కాపులకు ధామాషా ప్రకారం రాజకీయ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని, కాపు ఉద్యోగస్తులకు పోలీస్, రెవెన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో ఫోకల్ స్థానాల్లో పోస్టింగ్ ఇవ్వాలని, ఉద్యోగుల అణచివేతపై సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర విభజన సమయంలో ఏపిలో కలిపిన 7 ముంపు మండలాల్లోని మున్నూరు కాపు కుటుంబసభ్యుల సమస్యలను పరిష్కరించాలని, బిసి రిజర్వేషన కోసం న్యాయపరమైన సమీక్ష కోసం సీనియర్ న్యాయవాదులతో సబ్‌కమిటీ వేసి వారి ఆలోచనలతో జెఎసి కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.

సమావేశంలో జెఎసి నేతలు ముత్యాల రామదాసు, ఆకుల శ్రీనివాస్, నీలిబండ్ల రాజు, కోటా శ్రీనివాస్, ఒతుకోలు మార ్కండేయులు, రాధా రంగా మిత్రమండలి సుంకర సాంబశివ రావు, ఎం నాగేశ్వరరావు, గంటా సాయి, కాపు నాడు నేత గాళ్ళ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.





డాక్టర్‌గజల్ శ్రీనివాస్ ఆలపించిన 'ఇందువాగ నీ ఇరుందాల్ 'హిందూ చైతన్య తమిళ గీతాన్ని విడుదల చేస్తున్న నాగాలాండ్ గవర్నర్ ఎల్.జి. గణేషన్

# హిందూ నేషన్ హుడ్ గ్రంథావిష్కరణ

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మం వైపు ప్రపంచం చూస్తోందని, భారతీయ ప్రాచీన యోగా, వైద్యం , జీవన విధానం వైపు ప్రపంచ యువత ఆసక్తి చూపుతోందని నాగాలాండ్ గవర్నర్ ఎల్.జి. గణేషన్ అన్నారు.విజిల్ సంస్థ, చెన్నై మద్రాస్ సంస్కృత కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన గ్రంథావిష్కకరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు,స్వర్గీయ డా. కలికివాయి మహంకాళి రావు రాసిన హిందూ నేషన్ హుడ్ గ్రంథాన్ని ఆవిష్కరించారు. హిందూ మున్ననీ, సేవ్ టెంపుల్స్ భారత్ సంయుక్త రూపొందించిన డా. గజల్ శ్రీనివాస్ తమిళంలో ఆలపించిన ఇందువాగ నీ ఇరుందాల్ హిందూ చైతన్య గీతాన్ని గవర్నర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సనాతన ధర్మం వైపు ప్రపంచం చూస్తోందని, భారతీయ ప్రాచీన యోగా, వైద్యం , జీవన విధానం వైపు ప్రపంచ యువత ఆసక్తి చూపుతోందని సభలో ఆయన అన్నారు. హిందుస్థాన్ యథాతథ చరిత్ర ను ఈ నాటి తరం వారికి అందజేయాలని, ఆ ప్రయత్నం చేసిన డా. కె. ఎమ్.రావు మనకు స్ఫూర్తి దాయకమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో .తమిళ్ నాడు పూర్వ మంత్రి హెచ్ వి.హాండే, ప్రముఖ నర్తకి పద్మశ్రీ పద్మా సుబ్రహ్మణ్యం,జయంతి నటరాజన్, గ్రంథ రచయిత శబరీష్ , సుజాతా మహంకాళి రావు, హిందూ మున్ననీ చెన్నై అధ్యక్షులు ఎలాన్ గోవన్ పాల్గొన్నారు.

# ఎస్‌బిఐతో ఆర్థిక శాఖ ఒప్పందం

**విజయవాడ జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌జీఎస్‌పీకింద ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించేందుకు ఎస్‌బీఐతో ఆర్థిక శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో ఆ బ్యాంకులో జీతాల ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు లభించే సౌకర్యాను పేర్కొంటూ ఆర్థిక శాఖ సర్క్యులర్ జారీ చేసింది. ఏదైనా ప్రమాదం జరిగి మృతి చెందినా, శాశ్వత అంగవైకల్యం ఏర్పడినా రూ.కోటి వరకు పాక్షికంగా వైకల్యం ఏర్పడితే రూ.80 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. గ్రూపుటర్మ్ జీవిత బీమా రూ.10లక్షలు ఉంటుంది. ఈ సదుపాయలు లభించేందుకు నెల వారీ జీతాల ఆధారంగా ఖాతాలను రోడియం, ప్లాటినం,డైమండ్, గోల్డ్ , సిల్వర్‌లుగా విభజించింది.లాకర్ ఛార్జీల్లో రోడియం, ప్లాడినం డైమండ్ వారికి 50 శాతం రాయితీ మిగితా వారికి ఉచితంగా అందిస్తుంది. ప్రతి నెలా 25 పేజీల చెక్‌బుక్‌ను ఉచితంగా ఇస్తుంది. ఖాతాల్లో కనీస నిల్వ నిర్వహించాల్సిన అవసరం లేదు. ఇందుకోసం ఉద్యోగులు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.

## ఫిర్యాదుదారులు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలి

**విజయవాడ, జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నదాతా సుఖీభవ పోర్టల్‌లో ప్రవేశపెట్టిన ఫిర్యాదుల మాడ్యూల్‌పై వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు కీలక ఆదేశాలు జారీ చేసారు.జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులనుంచి రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకుల వరకు పూర్తి స్థాయి అవగాహనతో ఉండాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో సంయుక్త కలెక్టర్లతో కలిసి తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.జూన్ 30 తర్వాత వెబ్‌ల్యాండ్‌లో నమోదైన రైతు భూమి ఖాతాలకు కూడా ఈ పథకానికి అర్హత కల్పించిన సంగతిని గుర్తించి తదనుగుణంగా రైతులకు సమాచారం ఇవ్వాలి అని మొదటి దశ పరిశీలన, రెండో దశ ధ్రువీకరణలో అనర్హత పొందిన రైతుల రికార్డులను ఫిర్యాదుల మాడ్యూల్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదిదారు మొదట రైతు సేవాకేంద్రంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ఈనెల 10 లోపు ఫిర్యాదుల స్వీకరణ ముగించాలని సూచించారు.

# పవన్ తిక్కకు బాటా లెక్కలిస్తున్న చంద్రబాబు

## మాజీ మంత్రి రోజా

**పుత్తూరు రూరల్, జూలై 6 ప్రభాతవార్త:** పవన్ కల్యాణ్ సినిమాల్లో తనకు కొంచెం తిక్కుంది దానికి ఓ లెక్కుంది అంటారని వాస్తవానికి పవన్ తిక్కకు చంద్రబాబు వద్దే లెక్కుందని మాజీ మంత్రి రోజా అన్నారు. ఆదివారం తన నివాస కార్యాలయం వద్ద నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు చెప్పే కళ ఉందన్నారు. దీంతో పాటు నిజం చెబితే తల పగిలే శాపం ఉందన్నారు. అందుకే ఆయన అబద్ధాలు మాత్రమే చెబెతారంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏమి జరుగుతున్నా పవన్ నోరు మెదపరని ఆయనకు చంద్రబాబు చూపే గ్రాఫిక్స్ తప్ప ఏదీ కనబడదన్నారు. తిరుమలలో దేవుడితో సమానమైన గోవుని కాపాడుకోలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని, శ్రీ కూర్మంలో తాబేళ్లు సనాతన యోధుడు పిఠాపురం పీఠాధిపతి పవన్ ఎందుకు



మేనిఫెస్టో కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి రోజా

హామీలు నెరవేర్చేశానని చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎంత మంది ఉంటే అంత మందికి జగన్ చేసిన సంక్షేమం కన్నా ఎక్కువ చేస్తాం అంటూ ఎన్నికల సభల్లో గంభీరంగా చెప్పి నేడు ధీన స్వరంతో పథకాల అమలు తలుచుకుంటే భయమేస్తుందంటున్నారని ఆయన నటకు ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చన్నారు. ఆర్టిస్టులుగా మమ్మల్ని మించిపోయే నటన ఆయన ప్రదర్శిస్తున్నారన్నారు. ఆయనకు స్పందించడం లేదన్నారు. ఆయన తమిళనాడుకి వెళ్లితే నేను అక్కడప పుట్టానంటాడని, గుంటూరుకు వెళ్లితే నేను అక్కడే పుట్టానంటాడు, పిఠాపురం వెళ్లితే ఇక్కడే పుట్టానంటున్నాడని దీంతో ఆయన ఎక్కడ పుట్టాడో ప్రజలకే తికమకగా ఉందన్నారు. అందరూ వీకెండ్‌కు వెకేషన్‌కు వెళ్తారని పవన్ వీకెండ్ మాత్రమే రాష్ట్రానికి వస్తారన్నారు. ఎవరు రాష్ట్రానికి మంచి చేస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు.

# దాత విరాళాల సైకిళ్లు గోడౌన్‌లో!

## మూడునెలలుగా టిటిడి రికార్డుల్లోనే

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానానికి దాత మూడునెలల క్రిందట విరాళంగా ఇచ్చిన వంద సైకిళ్ళు టిటిడి గోడౌన్‌లోనే మూలుగుతున్నాయి. ఈ సైకిళ్ళను వినియోగించుకోవడంపై ఏ విభాగం సిబ్బంది కూడా పెద్దగా సుముఖత చూపడంలేదు. వంద సైకిళ్ళు ఇప్పుడు ఏం చేయాలనే విషయంపై టిటిడి అధికారులు సమాలోచనలో ఉన్నారు. ఇప్పటివరకు టిటిడికి సైకిళ్ళు విరాళంగా ఇచ్చిన దాతలు పెద్దగా లేరనేది తెలుస్తోంది. అలాంటిది ఓ దాత ఇచ్చిన ఈసైకిళ్ళను ఎలా ఎవరు వినియోగించుకోలేక అలానే గోడౌన్‌లో ఉంచారు. ప్రపంచవ్యాప్తంగా తిరుమల శ్రీవారికి కోటీశ్వరులు, లక్షాధికారులు, పారిశ్రామికవేత్తలైన భక్తులు భారీగా ఉన్నారు. గత కొంతకాలంగా దాతలు పలు రకాలుగా తమకు తోచిన విధంగా నగదు రూపంలో, వస్తువుల రూపంలో, వాహనాలు విరాళాలిస్తుంటారు. అయితే వీటన్నిటికీ భిన్నంగా ఈఏడాది ఏప్రిల్ 10వతేదీ తమిళనాడు చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ యజమాని టిఐ సైకిళ్ళు ఆఫ్ ఇండియా సంస్థ వంద సైకిళ్ళను టిటిడికి తిరుమలలో విరాళంగా అందజేసింది.విరాళాల రూపంలో దాత ఇచ్చిన సైకిళ్ళకు ఆ రోజు ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి టిటిడి అధికారులు స్వీకరించారు. అంతే ఈ సైకిళ్ళలో 10 బ్యాటరీతో నడిచే సైకిళ్ళు, మిగిలిన 90 సాధారణ సైకిళ్ళు ఉన్నాయి. రవాణాశాఖ ఈ సైకిళ్ళను స్వీకరించి మూడునెలలుగా అలాగే గోడౌన్‌లో పెట్టేశారు. బ్యాటరీతో నడిచే సైకిళ్ళలో నాలుగువరకు వినియోగించుకుంటున్నారు.మిగిలినవన్నీ అలాగే వృధాగా ఉన్నాయి. అయితే మూడునె లలుగా గోడౌన్‌లో ఉన్న విరాళాల రూపంలో అందజేసిన సైకిళ్ళను ఏలా వినియోగించుకో నున్నారనేది చూడాల్సిందే.




# తిరుమల సమాచారం

## గోవిందునికి రెండు గరుడసేవలు

## 10న గురుపౌర్ణమి, 29న గరుడపంచమి

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి గరుడసేవ అత్యంత ప్రాధాన్యత ఉంది.గతంలో కొన్నేళ్ళక్రిందట వరకు ఏడాదిలో తొమ్మిదిరోజులు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల రోజుమాత్రం గరుడసేవ నిర్వహించేవారు. ఆ తరువాత భక్తుల నుండి వస్తున్న విశేష స్పందనతో ప్రతినెలా పౌర్ణమిన గరుడసేవ జరుగ ుతుంది. ఈ నేపథ్యంలో జులైలో రెండు దఫాలు తిరుమలలో గరుడవాహనసేవ కన్నులపండువగా జరగనున్నాయి. ఈనెల 10వతేదీ గురువారం రోజు గురుపౌర్ణమి సందర్భంగా గరుడసేవ,ఆ తరువాత 29వతేదీ మంగళవారం గరుడపంచమిరోజు గరుడసేవ జరగడం ఆనవాయితీ. ఆయా రోజుల్లో రాత్రి 7గంటలకు మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. 108 వైష్ణవ దివ్యదేశాలలో గరుడవాహనసేవకు అత్యంత ప్రాధాన్యత ఉంది.





## తొలి ఏకాదశిన వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నాం

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణా యణం ఆరంభంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్ళే పవిత్రమైన తొలి ఏకాదశి ఘడియల సందర్భంగా ఆదివారం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం సంతోషమని ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం ఆదాయపు పన్నుశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఘనాపాటి భట్, ఎంఎల్ఏ పరిటాల సునీత,శ్రీరామ్‌తో కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వీరంతా వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆణివార ఆస్థానానికి ఆలయం ముస్తాబు

## ఆలయం ప్రధాన ప్రహరీలపై రంగులు

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో 16వతేదీ సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం జరగనుంది. ఇందుకు ఆలయాన్ని ముందుగానే ముస్తాబుచేసే పనుల్లో భాగంగా ఆలయం ఫ్రధాన ప్రహరీగోడలపై చిన్నపాటి రంధ్రాలు, రాళ్ళమధ్య గ్యాప్‌లను ప్లాస్టర్ ఆఫ్ సిమెంట్‌తో ప్యాచ్‌పనులు చేస్తున్నారు. ఆదివారం కొందరు సిబ్బంది ఆలయానికి ముందు ప్రహరీగోడలను ధుమ్ముదులిపి, గోడల మధ్య రంధ్రాలను మరమ్మతులు చేశారు. ఆ తరువాత రంగులువేసి విద్యుద్దీపాలంకరణలు



చేయనున్నారు. సాధారణంగా వార్షిక బ్రహ్మోత్సవాలకు స్వామివారి ఆలయాన్ని సర్వాంగసుందరంగా కలియుగవైకుంఠంగా అలంకరించడం జరుగుతుంది. ఆణివార ఆస్థానం ఎంతో ప్రాధాన్యత ఉండటంతో ఇప్పుడు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు.

## ఎండిన చెట్లకొమ్మలు తొలగింపు వేగవంతం



**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న వాతావరణ పరిస్థితులతో రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తిరుమలకొండపై ఎండిన చెట్లకొమ్మలను తొలగించే పనులు వేగంగా చేపడుతున్నారు. టిటిడి అటవీశాఖ సిబ్బంది ఈ కొమ్మలు తోలగింపు పనులను ఆదివారం పాపవినాశనం మార్గం, అన్నదానం భవనం ప్రాంతం,మేదర మిట్టప్రాంతాల్లో నిరంతరాయంగా చేపట్టారు. ప్రతి ఏడాది మే,జూన్,జూలై నెలల్లో భారీ గాలులు, వర్షాలు తాకిడి ఉంటుంది. ఈ సమయంలో కొండపై విస్తరించిన భారీ వృక్షాలు,చెట్లు కొమ్మలు చాలావరకు ఎండిపోయి విరిగిపడుతుంటాయి. రానున్నరోజుల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. కొండపై ఎండిన చెట్లకొమ్మలు గాలికి, వర్షానికి విరిగి పడి ప్రమాదాలు, వాహనాలు దెబ్బతినడం జరిగిపోతుంది. ఈ ఏడాది ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని ముందుగానే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, టిటిడి డిఎఫ్ఒ పవన్‌కుమార్‌నాయుడు వర్షాకాలానికి ముందుగానే ఎండిన ,భారీ వృక్షాలను తొలగించే పనులు వేగవంతం చేయిస్తున్నారు. ఎంబిసి, టిబిసి, ఏటిసి, జిఎన్‌సి, లేపాక్షి, పాపవినాశనం మార్గం, రాంభగీచా అతిథిగృహాల ప్రాంతం, నారాయణగిరి షెడ్లు ప్రాంతాల్లో ఎండిన చెట్ల కొమ్మలు వర్షాలకు విరిగిపడితే ప్రమాదాలు జరిగే సూచనలు లేకపోలేదు. ఎండిన కొమ్మలను అటవీశాఖ సిబ్బంది తొలగించే పనులు చేస్తున్నారు.


## భద్రతే లక్ష్యంగా పోలీసుల వరుస తనిఖీలు

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలపుణ్యక్షేత్రంపై మరింత ప్రశాంతవాతావరణం నెలకొల్పేందుకు, నేరాల నియంత్రణ, అనధికార వ్యక్తుల గుర్తింపులో భాగంగా పోలీసులు వరుస తనిఖీలు చేస్తున్నారు. ఆదివారం ఉదయం కూడా తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌తోబాటు హెచ్‌టి కాంప్లెక్స్, పాపవినాశనం ప్రాంతాల్లో తిరుమల పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది, బాంబుడిస్పోజల్‌టీమ్, పోలీసుజాగిలాలతో తనిఖీలు చేశారు. ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, దుకాణాల సిబ్బంది వివరాలను రాబట్టారు. భద్రతకు సంబంధించి,అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు పై అవగాహన కల్పించారు. తిరుమలలో ఇప్పటికే భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజయకుమార్, రాముడు, విజిలెన్స్ సిబ్బంది దుకాణాదారులను, సిబ్బందిని, 40మంది అనధికారికంగా లైసెన్స్‌లేకుండా అంగళ్ళు పెట్టుకున్నవాళ్ళను గుర్తించారు. వారి ఆధార్ కార్డులను తనిఖీ చేశారు. ఆలయ మాడవీధులుల్లో ,దుకాణాల వద్ద పోలీసులు, విజిలెన్స్ నిఘాతో బాటు ఆక్టోపస్ బలగాలు మొహరించి తనిఖీలు కొనసాగిస్తున్నారు.

## అన్నప్రసాదంలో ఇక సాయంత్రం కూడా 'మసాల వడ'

### రోజుకు 70వేలు తయారీకి సిద్ధం

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగు నెలల వ్యవధిలో పూర్తిస్థాయిలో భక్తులకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో వడ్డిస్తున్న అన్నప్రసాదంతోబాటు రాత్రి 10గంటల వరకు మసాలవడ్ల చేరింది.ఇప్పటికే అన్నప్రసాదం మెనూలో అదనంగా వడ వడ్డిస్తున్నారు. మార్చి 6వతేదీ మొదలైన ఈ వడ అందించడం సాయంత్రం 4గంటలవరకే పరిమితం చేశారు. ఇప్పుడు నిరంతరాయంగా ఉదయం 11గంటల నుండి రాత్రి 10గంటల వరకు వెంగమాంబ భవనంలో భక్తులకు మసాలవడ అందించేలా చర్యలు తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం 6.30గంటలకు తరి గొండ వెంగమాంబ అన్నప్ర సాద భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మసాలవడ వడ్డించడంతో అందరికీ అందనుంది. భక్తులకు ఆకలి తెలియకుండా రుచికరంగా, శుచిగా వడ్డిస్తున్న అన్నప్రసాదంలో ఇప్పుడు సాయంత్రం వచ్చే భక్తులకు భక్తులకు వడ్డించే వడ తయారీలో శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం,కరింపాకు, కొత్తిమీర,పుదీన,సోంపు కలిపి తయారుచేసిన మసాలవడ కూడా అదనంగా వడ్డిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడిబోర్డు సభ్యుడు శాంతారామ్, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, క్యాటరింగ్ అధికారి శాస్త్రి సిబ్బంది పాల్గొన్నారు. నిన్నటి వరకు సాయంత్రంవరకు వచ్చిన భక్తులకు 35వేలవడలు మాత్రమే వడ్డించేవారు.



వార్త

మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి, అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# పెరుగుతున్న పేదరికం!

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమ సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని, అందుకోసమే పేదల అభ్యున్నతికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్లు వెచ్చిస్తున్నామని పాలకులు పదేపదే చెప్తుంటారు. కానీ ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతుంటే పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారత దేశానికి సంబంధించి కూడా మొత్తం సంపద యాభై, అరవై మంది గుప్పెట్లో చిక్కుకుపోయిందని ఎంతోకాలంగా అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ అంతరాయం అంతకంతకు పెరుగుతున్నది. దేశ జనాభాలో డెబ్బైశాతం మంది వద్ద ఎంత సంపద ఉందో కేవలం ఆ గుప్పెడు మంది చేతుల్లో అంతకుమించి సంపద చిక్కుకుపోయిందని గతంలో కూడా ఎన్నో నివేదికలు వెల్లడించాయి. యేడాది యేడాదికి లక్ష్మీపుత్రుల ఆదాయం పెరుగుతుంటే నిరుపేదల ఆదాయం తగ్గిపోతున్నది. చివరకు కరోనా సమయంలో కూడా కొందరు లక్ష్మీపుత్రుల సంపదఊహించని రీతిలో పెరిగితే నిరుపేదల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మూడు పూటల తిండి సంగతి దేవుడెరుగు ఒక్క పూటకు కూడా నోచుకోని నిర్భాగ్యులెందరో ఉన్నారు. ఇండోనేషియా, చైనా, లావోస్, తదితర దేశాలు పది శాతం ధనికుల సంపద ఇరవైయేళ్లలో పదిహేనుశాతం పెరిగితే అదే సమయంలో దేశంలో ఆర్థికంగా అట్టడుగున్న పదిశాతం ప్రజల సంపాదన పదిహేను శాతం మించి పడిపోయింది. కూలీల చెల్లింపుల విషయంలోనే ఆసియా దేశాల్లో మహిళలపై వివక్ష నేటికీ కొనసాగుతూనే ఉన్నది. ఒకే పనిచేస్తున్నా పురుషులకు ఇచ్చే కూలి మహిళలకు ఇవ్వడం లేదు. వేతనాల చెల్లింపుల్లో వివక్ష భారత్‌లోనే ఎక్కువగా ఉన్నట్లు ఎన్నో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లోనే కాటన్, స్పిన్నింగ్ మిల్లులకు వ్యాపార లావాదేవీలు ఉన్నాయి. కానీ ఈ మిల్లుల్లో బాలికలతో తక్కువ వేతనంతో పనిచేయిస్తున్నారు. ఏదిఏమైనా భారత దేశంలో సంపద అసమానత పెచ్చుమీరుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. మరోకవక్క మనిషి ఆకలితో అలమటించే పరిస్థితులను రూపుమాపే లక్ష్యాన్ని 2030 నాటికి చేరుకోవాలనే ఐక్యరాజ్యసమితి లక్ష్యం నెరవేరే పరిస్థితులు కనుచూపు మేరలో కన్పించడం లేదు. మరోక పక్క యేటా ఆకలితో అలమటించేవారి సంఖ్య పెరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. 2021లో ప్రపంచ వ్యాప్తంగా ఎనభైరెండు కోట్ల మందికిపైగా ఆకలి సమస్య ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యను ప్రపంచం నుంచి తరిమివేయాలని 2015లోనే ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. కానీ ఆవుటి నుంచి ఆకలితో అలమటించే వారిసంఖ్య పెరుగుతూ కరోనా తర్వాత ఏకంగా ఒకేసారి పదిహేను కోట్ల మంది అదనంగా వచ్చిచేరారు. దీంతోపాటు ప్రపంచంలోదాదాపు రెండువందల ముప్పైకోట్ల మంది ఏదో రకమైన ఆహార భద్రత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని భరించే స్థితిలో లేనివారి సంఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతున్నట్లు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఇటీవల ప్రపంచంలో ఫుడ్ సెక్యూరిటీ న్యూట్రిషన్-2022 నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2030 నాటికి ప్రపంచ జనాభాలో ఎనిమిది శాతం మంది పోషకాహార లోపానికి గురవుతారని 2015లో ఉన్న స్థాయికి మళ్లీ చేరుకుంటారని ఆ నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనే కాదు భారత్‌లోనూ ఈ సమస్య తీవ్రంగానే ఉన్నట్లు ఆ నివేదిక వెల్లడించింది. ఇక దక్షిణాసియా కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగానే ఉన్నాయి. పేదలు అధికంగా ప్రస్తుతం దక్షిణాసియా, సబ్‌సహారాఆఫ్రికా దేశాల్లోనే ఉన్నారు. 1990తో పోలిస్తే ఆ దేశాల్లోజనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నది. భారతదేశానికి సంబంధించి పేదరికంపై ఏనాటి నుంచో పోరాటం చేస్తున్నారు. లక్షలాదికోట్లరూపాయలు పెద్దఎత్తున వివిధ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారు. కానీ వాటి ఫలితాలు ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్ప వృత్తి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేద కుటుంబాలకు ఆకలి బాధలేకుండా చేయాలనేలక్ష్యంతో ఎన్నో సబ్సిడీ పథకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దది. దేశంలో దాదాపు డెబ్బై, ఎనభై కోట్ల మందికిపైగా ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. కానీ లబ్ధిపొందేవారి సంఖ్య యేడాది యేడాదికి పెరుగుతున్నది. మరో వైపు లబ్ధిపొందేవారి సంఖ్య యేడాదికి పెరుగుతున్నట్టే పేదల సంఖ్య పెరుగుతుండటంతో సంకేతాలు వెలువడుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధి సంస్థ చేస్తున్న లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతన ఉండడం లేదు. ఆ లెక్కల ప్రకారం పేదల సంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో ఊహించని రీతిలో నిరుపేద కుటుంబాలు పెరిగిపోతున్నాయి. మరోవైపు ఎన్ని పథకాలు రూపొందించినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలువెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పేదరికం దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే అదే భ్రమే అవుతుంది. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తేనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యమవుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెబుతున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య తదితర అంశాలపై కేంద్రీకరించాలి.

అలవాటు అబ్బడం మన చేతిలోనే ఉంది. ఎలాంటి అలవాటు ఏర్పర్చుకొంటే అలా తయారవుతాము.



నెహ్రూ

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగినంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

# తెలుగు రాష్ట్రాల మధ్య బనకచర్ల చిచ్చు

**రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ తమ ఆవశ్యకతలు సమర్పించుకుని, కేంద్ర ప్రభుత్వం పారదర్శక విచారణతో తేల్చాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం నీటి ప్రాజెక్టు అనేగాక, నీటి రాజకీయం, న్యాయం, సహకార పద్ధతుల పరీక్షగా భావించాలి. మిగతా రాష్ట్రాలకు ఇది ఒక ఉదాహరణ కావాలి. అవసరాల నేపథ్యంలో కూడా చట్టబద్ధతకు, సమగ్ర అనుమతులకు, సమన్వయానికి విలువ ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉంది. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు సాగునీటి శాపమా, లేక తెలంగాణకు నదీ హక్కుల అపహరణా అనే ప్రశ్న ఇప్పటికీ తేలలేదని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు అమలు చేయకుండా రెండు రాష్ట్రాలకు మధ్య సంఘర్షణ కొనసాగే అవకాశం ఉంది. జలాలపై సమన్వయ, పారదర్శకత, న్యాయబద్ధమైన వాటా నిర్ణయాలు కేంద్రం ద్వారా తీసుకోవడం అత్యవసరం. రాష్ట్రాలు పరస్ప రం నమ్మకం కలిగి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.**

రామ కిష్టయ్య సంగన భట్ల

రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద అంశంగా మారింది. రాష్ట్రవిభజన తర్వాత గోదావరి- కృష్ణా జలాల వినియోగంపై తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న ఉద్వేగపూరిత పోరాటానికి బనకచర్ల ప్రాజెక్టు తాజా ఉదాహరణగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల లింక్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రస్తుతం తీవ్ర వివాదానికి దారి తీసింది. ఒకవైపు ఇది రాయలసీమ సాగునీటి అవసరాల తీర్చడానికని ఏపీ వాదిస్తుండగా, మరోవైపు అనుమతులు లేకుండానే ప్రాజెక్టును ప్రారంభించడంపై తెలంగాణ తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పోలవరం, పత్యరేడు, గాలేరు నాగరి, వేలు గోడు వంటి ప్రాజెక్టుల విషయంలో అనుమతుల లేమిపై నిరసన వ్యక్తం చేస్తోంది. ఇక బనకచర్ల లిఫ్ట్ కూడా అదే కోవలోనిదే. గోదావరిలోని మించి సముద్రంలోకి పోతున్న నీటిని ఎత్తిపోసి నంద్యాల జిల్లా బనకచర్ల వరకు తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది పూర్తిగా ఎత్తిపోతల పథకంగా రూపొందించబడింది. గోదావరి నుంచి నీటిని తీసుకొని కృష్ణా నదీ పరివాహక ప్రాంతమైన రాయలసీమకు తరలించాలన్నదే దీని లక్ష్యం. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు, కృష్ణా నదిపై ఉన్న సంజీవయ్య సాగర్ (వెలిగొండ జలాశయం) వద్ద నుండి నీటిని ఎత్తిపోసి ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సాగునీటిగా వినియోగించాలనే ఉద్దేశంతో రూపొందించబడింది. ఇది ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి నీటి అవసరాలను తీర్చడానికే లక్ష్యంగా ఉంది. ప్రాజెక్టు ద్వారా నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో కొత్తగా 7.4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు, ఇప్పటికే సాగులో ఉన్న 22.6 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేయనున్నారు. పథకాన్ని పురోగతిలో పెట్టేందుకు 9,600 కోట్ల రూపాయల టెండర్లు మే 2024లోనే విడుదల చేయడమే కాకుండా, పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ ప్రాజెక్టుపై నైతిక, న్యాయ, పారిశ్రామిక, పర్యావరణ పరంగా అనుమతుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ నుంచి టెక్నికల్ క్లియరెన్స్, కేంద్ర పర్యావరణ శాఖ నుంచి పర్యావరణ అనుమతులు, కేంద్ర జల కమిషన్,గోదావరి నది నిర్వహణ మండలి, రెండు రాష్ట్రాల సమన్వయ సంస్థ అయిన ఏపెక్స్ కౌన్సిల్ నుండి ఎలాంటి అంగీకారం లేకుండానే ఏపీ ప్రాజెక్టును చేపట్టింది. ఇది ఏక పక్ష చర్యగా భావిస్తూ తెలంగాణ రాష్ట్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా నాలుగు విషయాల్లో అభ్యంతరాలు తెలియజేసింది. మొదటిది - ఇది చట్ట ఉల్లంఘన. 2014లో అమలులోకివచ్చిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంప్రకారం, రెండు రాష్ట్రాల మధ్య నీటి వినియోగానికి సంబంధించి ఏవైనా ప్రాజెక్టులు ప్రారంభించడానికి కేంద్ర అనుమతులతో పాటు ఏపెక్స్



కౌన్సిల్ అంగీకారం తప్పనిసరి. రెండవది-ఈ లింక్‌ప్రాజెక్టు వల్ల గోదావరిలోని ప్రవాహం తగ్గి తెలంగాణలోనిములుగు, భూపాలపల్లి, మానుగూరు ప్రాంతాలలో బ్యాక్వాటర్ ప్రభావంతో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. మూడవది - కృష్ణా జలాలపై ఇప్పటికే అన్యాయం జరుగుతుంటే,మరింత నీటిని డైవర్ట్ చేయడం అన్యాయమని తెలంగాణ అభిప్రాయం. నాలుగవది - కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరించకపోవడం వల్లే ఏపీకి కొంత ధైర్యం వచ్చినట్టు తెలంగాణ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ మంత్రులు ఈఅంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించారు. ఇది తెలంగాణ రైతుల హక్కులపై దాడిగా పేర్కొంటూ కేంద్రాన్ని పలుమార్లు అప్రమత్తం చేశారు. ఇక్కడ గణాంకాలు ఆసక్తికరంగా ఉన్నాయి. గోదావరిలో ప్రతి ఏడాది సుమారు 3,000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తుంది. ఏపీ ప్రతిపాదించిన ప్రాజెక్టు ద్వారా దాదాపు 200 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసి రాయలసీమకు తరలించాలన్నదే ప్రధాన ఉద్దేశం. దీనిని 'పొయ్యే నీటిని వినియోగించుకుంటున్నాం' అనే పేరుతో సమర్థించుకుంటున్నారు. కానీ ఇందులోను ఓ వ్యాజ్యం ఉంది. 1980లో ఏర్పడిన గోదావరి జలాల తత్వ విచారణ కమిటీ తీర్పుల ప్రకారం, ఏ ఒక్క రాష్ట్రం కూడా ఇతర రాష్ట్ర అంగీకారం లేకుండా గోదావరి నీటిని వేరే బేసిన్‌కు తరలించ లేదు. ఇది న్యాయపరంగా మాత్రమే కాదు, సాంకేతికంగా, పర్యావరణ పరంగా కూడా తీవ్ర పరిణామాలను కలిగించే అంశం. ఎత్తిపోతల ద్వారా 250 మీటర్ల ఎత్తువరకు నీటిని తరలించాలి. ఇందుకోసం విద్యుత్ వినియోగం, పారిశ్రామిక నిర్మాణం, బ్యాక్వాటర్ ప్రభావం వంటి అంశాలు వివరంగా పరిశీలించాల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు కీలక నివేదికలు అందుబాటులో లేవు. ఇక కేంద్రం పాత్ర విషయానికి వస్తే, అది ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా రెండు రాష్ట్రాలకు మధ్య వివాదాన్ని పెంపొందించేలా వ్యవహరిస్తోంది. రెండు రాష్ట్రాలు ఒకే నదిని పంచుకుంటున్నప్పుడు కేంద్రం నిష్పక్షపాత ధోరణితో మెలగాల్సిన, వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కానీప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలు రాజకీయ పక్షపాతం, ప్రాంతీయ ఒత్తిళ్లకు లోనవుతున్నట్టు అనిపిస్తోంది. సంపూర్ణంగా చూస్తే బనకచర్ల ప్రాజెక్టు అవసరం కలిగిన ప్రాంతానికి నీరు అందించాలన్న మంచి ఉద్దేశంతో ప్రారంభమైనా, పారదర్శకత, చట్టపరమైన ప్రక్రియలు, పర్యావరణ ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఈ ప్రాజెక్టు వ్యతిరేకతకు గురవుతోంది. ఒక రాష్ట్రం నీటి ప్రాజెక్టును కొత్తగా ప్రారంభించడమంటే అది పరస్పర అపనమ్మకానికి, నదీ జలాల పంచాయితీకి, అవకాశం లేకుండా ఉండాలి. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ తమ ఆవశ్యకతలు సమర్పించుకుని, కేంద్ర ప్రభుత్వం పారదర్శక విచారణతో తేల్చాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం నీటి ప్రాజెక్టు అనేగాక, నీటి రాజకీయం, న్యాయం, సహకార పద్ధతుల పరీక్షగా భావించాలి. మిగతా రాష్ట్రాలకు ఇది ఒక ఉదాహరణ కావాలి. అవసరాల నేపథ్యంలో కూడా చట్టబద్ధతకు, సమగ్ర అనుమతులకు, సమన్వయానికి విలువ ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉంది. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు సాగునీటి శాపమా, లేక తెలంగాణకు నదీ హక్కుల అపహరణా అనే ప్రశ్న ఇప్పటికీ తేలలేదని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు అమలు చేయకుండా రెండు రాష్ట్రాలకు మధ్య సంఘర్షణ కొనసాగే అవకాశం ఉంది. జలాలపై సమన్వయ, పారదర్శకత, న్యాయబద్ధమైన వాటా నిర్ణయాలు కేంద్రం ద్వారా తీసుకోవడం అత్యవసరం. రాష్ట్రాలు పరస్పరం నమ్మకం కలిగి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ●

# ఇంజినీరింగ్ ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరి

అయినేని సంతోష్ కుమార్

తిలాపాపం తలా పిడికెడు అన్నట్టుంది ఇంజినీరింగ్ కళాశాల పరిస్థితి.వాళ్లు విద్యార్థుల నుంచి కట్టించుకునే ఫీజుల్లోనే ఉద్యోగుల జీతాలు చెల్లిస్తారని అంతా అనుకుంటారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాల ఫీజులచరిత్ర చూసినా అంతే. ఒక ఫీజుల దోపిడీ ఉన్నా అధ్యాపకులకు జీతాలు సరిగా ముట్టచెపుతున్న పాపాన ఏకాలేజీ లేదనేచెప్పాలి. అంతేసి మొత్తంలో ఫీజులు తీసుకున్నప్పుడు విద్యార్థులకు ఉద్యోగాలకు పనికొచ్చే మంచి చదువును చెప్పాలిన బాధ్యత కళాశాలల యాజమాన్యంపై ఉంది. ఫీజుల కౌంటర్‌లో విద్యార్థినీ విద్యార్థుల ముక్కుపిండి వసూలు చేయడమే తప్ప, వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కానీ, ఇంజినీర్లుగా తయారు చేయాలని కానీ వారికి ఏ కోశానా ఉండదు. తప్పనిసరి పరిస్థితుల్లో అప్పోసప్పో చేసి ఫీజులు కడ్తుంటారు విద్యార్థులు. తీరా చదువులు విషయానికొస్తే పట్టించుకునే వారుండరు. అలా ఎవరైనా ఉంటే వారిని బోధనావృత్తిలో ఉండనివ్వరు. ఇలాంటి పరిస్థితుల మధ్య ఇంజినీరింగ్ కళాశాలల ఉద్యోగుల ఉసురు తీస్తున్నారు యాజమాన్య పెత్తందార్లు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 177 ఇంజనీరింగ్ కళాశాలలుండగా వాటిలో 155 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నాయి. ఇక్కడ అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి సంఖ్య 50 వేలకి పైమాటే. పనిచేస్తున్న అధ్యాపకుల కష్టాలు వర్ణనాతీతం. 7వ వేతన సంఘ జీతాలు చెల్లించడం లేదు కానీ చెల్లిస్తున్నామంటూ తప్పుడు నివేదికలు తయారు చేసి గత పదిఏళ్ల నుంచి ఫీజులు పెంచుకుంటూవస్తున్నారు. దీనితో విద్యార్థులపై పెనుభారం పడుతుంది.ఇటు ఉద్యోగులకి జీతాలు రాక మానసికంగా ఆర్థికంగా బలహీనపడుతున్నారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఆలోచించి అధ్యాపకులు జీతాలురాకున్నా పాఠాలు చెప్పడం ఆపడం లేదు.నేటి బాలలే రేపటిపౌరులు అన్న ఆలోచనతో విద్యార్థులకి నష్టం కలగకుండా విద్యా బోధన చేస్తూ వస్తున్నారు. కొన్ని కాలేజ్ లో 26 నెలలుగా జీతాలు చెల్లించడం లేదు కారణం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కావడం లేదని సాకు చూపుతూ జీతాలు చెల్లించడం లేదు.వాస్తవంగా విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వంచెల్లించే ఫీజు రీయింబర్స్మెంట్ రూ.35000 మాత్రమే మిగతా ఫీజు విద్యార్థినే చెల్లిస్తారు.అయినప్పటికీ ఉద్యోగుల జీతాలు చెల్లించడం లేదు అంతేకాకుండా చెల్లించే జీతాలు తాత్కాలిక జీతాలు మాత్రమే అవే చెల్లించకపోతే వారి జీవనం ఎలా గడుస్తుంది వారి నిత్యవసర వస్తువులు కొనుగోలు ఎలా ? ఇంటి అద్దెలు కట్టడం, వారి పిల్లల బడి ఫీజులు కట్టడం ఏ విధంగా సాధ్యమవుతుంది ?తెలంగాణ విద్యా హక్కు చట్టం 1982 చాప్టర్ 14 సెక్షన్ 84 ప్రకారం ప్రతినెల ఒక తేదీన జీతాలు చెల్లించాలని తెలియజేస్తుంది. ఒకవేళ చెల్లించినట్లయితే అట్టి వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకొవలనీ, అంతే కాకుండా రూ.2000 అపరాధరుసుము చెల్లించాలని చట్టంలో తెలియజేస్తుంది. దీనిపై ప్రభుత్వాలు తగిన విచారణ చేపట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు.మరికొన్ని కళాశాలలో జేఎన్టీయూహెచ్ ఎఫ్ఎఫ్సిల పేరుతో కళాశాలల తనిఖీలు నిర్వహించింది. అట్టి కమిటీలకు తప్పుడు ధ్రువ పత్రాలు అనగా ఉద్యోగుల జీతాలకి సంబంధించి ఫామ్16, 26 ఏఎస్‌లు పారదర్శకంగా లేకపోవడం గమనార్హం. మరికొన్ని కళాశాలలో జేఎన్టీయూహెచ్ ఎఫ్ఎఫ్సిలు, ఏఐసిటిఈ ఆన్లైన్ తనిఖిలకోసం వేతన సంఘ జీతాలు ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి, కాలేజీలో ఉండే ఏటీఎం మెషీన్‌నుంచి డ్రా చేసుకోవడం ఒకఎత్తు, లేదా సెల్ఫ్ చెక్‌లద్వారా ప్రత్యక్షంగా తీసుకుంటున్నట్టు చూపిస్తారు. కానీ అక్కడ ఉద్యోగి లేకుండానే సెల్ఫ్ చెక్ డ్రా కావడం ఆశ్చర్యమే మరి. ప్రతి సంవత్సరం 700 కోట్లనుంచి 1000కోట్ల వరకు లావాదేవీలు జరుగుతాయి. అయిన దీనిపైన ప్రభుత్వం స్పందించి వెంటనే విచారణ జరిపి తగినచర్యలు తీసుకోవాలని ఉద్యోగులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి సదరుబోర్డుకి ఫీజు రీయింబర్స్మెంట్ మళ్లించి దానిద్వారా ప్రతినెలా ఉద్యోగులకు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీని ద్వారా విద్యార్థులకు సరైనటువంటి బోధన, విద్య అందుతుందని దానితో వారి భవిష్యత్తు ఎంతో బాగుంటుందని ఉద్యోగులు కోరుతున్నారు.మరొక విషయం ఏమిటంటే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగం గానీ, ఉన్నత చదువులకు వెళ్లాలని ఉన్నప్పుడు ధ్రువపత్రాలను అడిగితే 23 నెలల జీతం కట్టించుకుంటున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. దీనితో వచ్చేజీతం చాలా తక్కువ అది ప్రతినెల ఉన్న నిత్యవసర ఖర్చులకే సరిపోతుంది అలాంటి సమయంలో మీరు అడిగినటువంటి డబ్బులను కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యూనివర్సిటీలకు ఫిర్యాదు చేసిన ఒక నోటీస్ ఇచ్చిచేతులు దులుపుకుంటున్నారు.కానీ ఉద్యోగులకుమాత్రం న్యాయం జరగడంలేదు.ఇప్పటికైనా యూనివర్సిటీలు ఉద్యోగుల ఫిర్యాదు పైన స్పందించి ఉద్యోగులకు మేలు జరిగే విధంగా తగిన విచారణ చేపట్టి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు. చాలా కాలేజీల్లో 5 సంవత్సరాలు ఆపై సం ఒకే విద్యాసంస్థలో పనిచేసినట్లయితే గ్రాట్యుటీ చెల్లించాలి. కానీ చాలా కాలేజీలో అది చెల్లించకపోవడం గమనహరం. కొన్ని కాలేజీలు మాకు వర్తించదని చెపుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. గ్రాట్యుటీ యాక్ట్ 1972 ప్రకారంగా 50 లేదా 50కి పైగా మంది ఉద్యోగులు ఆయా సంస్థలో పనిచేసినట్లయితే వారికి గ్రాట్యుటీ యాక్ట్ ప్రకారంగా అట్టి సంస్థలు ప్రతి ఉద్యోగికి గ్రాట్యుటీ చెల్లించాలి. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంస్పందించి ఉద్యోగులకు గ్రాట్యుటీ అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. చాలా కాలేజీలో పరీక్షలకి సంబంధించిన ఇన్విజిలేషన్ డబ్బులు కూడా చెల్లించడం లేదని ఉద్యోగులువాపోతున్నారు. ఒక్కపరీక్షకి 3గంటల డ్యూటీ చేస్తే రూ.100రుసుం చెల్లిస్తారు.కానీ అది చెల్లించడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. దీనిపైన ఆయ యూనివర్సిటీలు స్పందించి వెంటనే ఉద్యోగులకి పరీక్షల నిర్వహణ రెమ్యూనరేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యార్థులకి నాణ్యమైన విద్య అందాలంటే అధ్యాపకులు ఆర్థికంగా,మానసికంగా దృఢంగా ఉండాలి. ●

# ప్రజావాక్కు



## గ్రామీణ రహదారులకి మోక్షం ఎప్పుడో?

గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాహదారులను పట్టించుకోకపోవడంతో పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండల పరిధిలోనిఊరదాళ్ళపాలెం గ్రామ ప్రధానరహదారి మీదుగా డి.కుమదవల్లి, కోమర్రు, వరిఘేడు, దువ్వ రహదారులు అధ్వాన్నంగా మారడంతోఏళ్ల తరబడి గుంతలు, తేలాడిన కంకరపై వాహనదారులు ప్రయాణం చేస్తూ ప్రమాదాల బారినపడుతున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఈ రహదారిపై ప్రయాణం అంటే ఒక సాహసమే. అధికారులు, పాలకులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కనీసం మరమ్మతులు చేపట్టడం లేదని గ్రామ ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. అటు రైతులు తమ ఎరువులను, పంట ఉత్పత్తులను తరలించడానికి ఈ రహదారే ప్రధాన మార్గం. మరో పక్క ప్రభుత్వాలు గ్రామీణ రహదారుల మరమ్మతులు చేపట్టేందుకు గ్రాంటులు రిలీజ్ అయ్యాయి అని చెబుతున్నా ఆచరణకు నోచు కోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

- దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం, ప.గో జిల్లా

## ఆప్షనల్ హాలిడేస్ మీద ఆంక్షలు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆప్షనల్ హాలిడేస్ 5 రోజులు అనేవి పాఠశాల మొత్తానికి ఇచ్చుకొనేవిధంగా గతంలోఉండేది. ప్రస్తుత ప్రభుత్వం ఈసంవత్సరం నుండి ఆప్షనల్ హాలిడేస్‌ని వ్యక్తిగతంగా యాభై శాతం ఉపాధ్యాయ సిబ్బందిమాత్రమే వాడుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఏకోపాధ్యాయ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆప్షనల్ హాలిడేస్ వినియోగించుకోవడం వీలుకావడం లేదు. కావున ఆప్షనల్ హాలిడేను ఎక్కవ మంది ఉపాధ్యాయులు వినియోగించుకోలేకపోతున్నారు.కాబట్టిప్రభుత్వం పునరాలోచనచేసి గతంలోలాగా పాఠశాలమొత్తం వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

స్కూళ్లు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రతి ఒక్కవిద్యార్థి కూడా కొత్త విద్యాసంవత్సరంలో వేళుతున్నారు.కనుకఒక మొక్కనాటినట్లయితే వాళ్ల విద్యా సంస్థలతో పాటు ఆ మొక్క కూడా పెరుగుతుంది. విద్యార్థి కూడా తాపత్రయపడి ఆ మొక్కను పెంచుతాడు.

- కె.రాఘవేంద్ర బాబు, ఆంధ్రప్రదేశ్

## కార్పొరేట్ వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షే

రాష్ట్రాలలో పరిశ్రమలు ఎన్ని ఉన్నాయో అంతకంటే ఎక్కువ చిన్న పెద్దా ఆసుపత్రుల సంఖ్య ఉంది. కార్పొరేట్ హాస్పటల్స్ అన్నీ ప్రతీరోజు రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. ప్రతీ చిన్న నలతకు సవాలక్ష పరీక్షలు చేయించకు రమ్మని డాక్టర్లు రాస్తున్నారు. ఈపరీక్షలు, డాక్టర్ల, ఫీజులు అన్నీకలపి వేలు లక్షల్లో బిల్లులు చెల్లించవలసి వస్తోంది. డాక్టర్లు ఎంత బిజీగా ఉన్నారంటే పేషెంట్లతో ఓపిగ్గా మాట్లాడరు. రోగుల బాధలు పూర్తిగావినరు. ఈమధ్య హైద్రాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పిటల్‌లో కేవలం అర నిముషం లోపలే మందుల చీటీ రాసిచ్చి పంపేసారు. అందరూ అలా ఉంటారనికాదు. ఏమయినా కార్పొరేట్ వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షే.ప్రభుత్వ ఆసుపత్రులలో అయితేఅక్కడక్కడా చేయి తడిపితేకాని పనులు జరగవు. వృద్ధులకు కేంద్రం ఆయుష్మాన్ భారత్ ఏడాది క్రితం ప్రవేశపెట్టినా ఇంతవరకు తెలంగాణా లో జారీ కావట్లేదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## యువతను ఆకర్షిస్తున్న డిజిటల్

ఆధునిక డిజిటల్ విప్లవంతో ప్రపంచం మన చేతిలోకి వచ్చింది. సమాచార మార్పిడిలో వేగం పెరిగింది. కానీ ఇదే డిజిటల్ ప్రపంచం నేటియువతను,చిన్నారులను ప్రమాదకరమైన మార్గాలవైపు నడిపిస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియా, ఓటిటి ప్లాట్‌ఫారమ్‌లలోఅశ్లీలకంటెంట్ విపరీతంగా పెరిగిపోతుండటం ఆందోళనకరం. పబ్లిక్ డొమైన్‌లో సులభంగా లభించే పోర్న్ వీడియోలు,అసభ్య షార్ట్ క్లిప్స్, ఛాట్ గ్రూపులు యువత మనస్తత్వాన్ని వికృతంగా మార్చుతున్నాయి. టీనేజర్ వయసులోనే లైంగిక ఆలోచనలు పెరగడం,అమ్మాయిలను వస్తువుల్లా చూడడం వంటిపరిణామాలు ఆవిష్కృతమవుతున్నాయి. చిన్నారులు కూడా మొబైల్ ద్వారా ఈ విషపూరిత కంటెంట్‌కు చేరువ అవుతుండటం మరింత భయంకరం. ఇది దేశ భవిష్యత్తుకు ముప్పుగా మారుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## గెజిటెడ్ హోదా కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలలో జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పోస్టుల భర్తీ చేసింది. వీరికి గెజిటెడ్ హోదా ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌లకు గెజిటెడ్ హోదా కల్పించారు. డాక్టరేట్ పట్టభద్రులైన గురుకుల లెక్చరర్ కు గెజిటెడ్ హోదా కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

# నౌపాడ ఉప్పు రైతుల కష్టాల సాగు!

అప్పన్న గొనప

ఉప్పుసాగు జరిగే భూములలో అక్రమ మట్టి తవ్వకాలను ఆపకపోతే తీవ్ర పర్యావరణ సమస్యత తలెత్తుతుంది. ఉప్పు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడడమే కాకుండా, లోటు ఏర్పడ్తుంది. రైతులకు జీనవోపాధి కరవవుతుంది. ప్రభుత్వం వీటిపై దృష్టిసారిస్తే తప్ప సమస్యకు పరిష్కారం దొరకదు. ఉప్పు సాగుకు అలవాటుపడిన ప్రాంతం శ్రీకాకుళం జిల్లా, నౌపాడలో దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఉప్పు ఉత్పత్తిలో ముందంజలో కొనసాగుతోంది. ఇక్కడి ఉప్పు భూములపై ఆధారపడి వందలాది చిన్న రైతులు, కార్మికులు జీవనాధారాన్ని పొందుతున్నారు. అయితే, 2018 నుంచి ఈ ప్రాంతంలో ఉప్పు పరిశ్రమ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దీనివల్ల వేలాది కుటుంబాల జీవితం ప్రశ్నార్థకంగా మారింది. 2018లో నౌపాడలోని సుమారు 2,650 ఎకరాల ఉప్పు భూముల లీజు గడువు ముగిసింది. కేంద్ర ప్రభుత్వం ఈ లీజులను పునరుద్ధరించక సాచివేత ధోరణిని అవలంబించడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. దీని ఫలితంగా ఉప్పు రైతులు ఉత్పత్తి కొనసాగించలేక తీవ్రంగా నష్టపోయారు. గతంలో నౌపాడ ప్రాంతంలో ప్రతి సంవత్సరం సుమారు 50వేల మెట్రిక్ టన్నుల ఉప్పు ఉత్పత్తి అయ్యేది. ఇప్పుడు అది 10,వేల నుండి 15,వేల టన్నులకే పరిమితమైంది. ఉప్పు ఉత్పత్తిలో వచ్చిన ఈ పెద్ద దెబ్బ కారణంగా సుమారు నాలుగు వేల కుటుంబాలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నాయి. ఉప్పు భూములపై ఇప్పుడు మరో తీవ్రమైన సమస్య ఏర్పడింది. అక్రమ మట్టితవ్వకం, అధికార అనుమతులు లేకుండానే నౌపాడ ఉప్పు భూముల నుండి మట్టిని తవ్వి, వాణిజ్య ప్రయోజనాల కోసం తరలిస్తున్నారు. రోజూ వందల ట్రాక్టర్ల ద్వారా మట్టి తీసుకెళుతున్నారు. ఈ మట్టి ప్రధానంగా ప్రైవేటు లేఅవుట్లు, గృహ నిర్మాణ ప్రాజెక్టుల కోసం ఉపయోగించబడుతోంది. దీని వల్ల ఉప్పు భూములు శాశ్వతంగా పాడవుతున్నాయి. భవిష్యత్‌లో ఈ భూముల్లో ఉప్పు సాగు చేయడం అసాధ్యమవుతోంది. ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎటువంటి ప్రభావవంతమైన చర్యలు చేపట్టలేదు. పర్యావరణ పరిరక్షణ చట్టాలు, భూసంరక్షణ నిబంధనలు అన్నీ ఉల్లంఘించబడ్డా, స్థానికపాలకులు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. అక్రమ



మట్టికోసకాన్ని ఆపే ప్రయత్నాలు కనీసం ప్రారంభించకపోవడం ప్రజలను తీవ్రనిరాశకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో నౌపాడ ప్రజలు ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లు ఉంచుతున్నారు. తక్షణమే లీజులు పునరుద్ధరించాలి. గతంలో ఉన్న లీజులను మరోసారి పొడిగింపు ద్వారా ఉప్పు ఉత్పత్తి తిరిగి పునరుద్ధరించవచ్చు. రైతులు, కార్మికులు మళ్లీ తమ పాత ఉపాధిని పొందగలుగుతారు. అక్రమ మట్టికోసకాన్ని తక్షణమే నిలిపివేయడం తప్పనిసరి. ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించే ప్రక్రియపై వెంటనే చర్యలు తీసుకుని బాధ్యులపై కేసులు నమోదు చేయాలి. మూడవది - జీవనాధారం కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యోగాలు, పింఛన్లు, స్వయం ఉపాధి పథకాలు ద్వారా వారికి జీవించడానికి సాధనాలు కల్పించాలి. ఈ సమస్య సామాన్యమైనది కాదని ప్రభుత్వ యంత్రాంగం గుర్తించడంఅవసరం. ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్య కాదు. ఇది వందలాది కుటుంబాల జీవన సమస్య. ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలకు స్పందించడమే ప్రభుత్వ కర్తవ్యం. ఉప్పు భూములపై అక్రమ మట్టికోసకాన్ని అడ్డుకోకపోతే ఇది తీవ్ర పర్యావరణ సమస్యగా మారే ప్రమాదం ఉంది. భూమి నాణ్యత దెబ్బతినడంతోపాటు ఉప్పు ఉత్పత్తికి అవసరమైన మట్టిశాఖలు పూర్తిగా నాశనమవుతాయి. ఇది భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం. నౌపాడ ప్రజలు న్యాయపరమైన మార్గాల్లో ఇప్పటికే అనేక దఫాలు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు. కానీ వాటికి ఇంకా సానుకూల ప్రతిస్పందన రాలేదు. వారి డిమాండ్లు సాధారణమైనవే. ఉపాధి కోసం, భూమి కోసం, జీవన గౌరవం కోసం ఈ డిమాండ్లు తీర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే, అది ప్రజల నమ్మకాన్ని పోగొట్టేలా మారుతుంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నౌపాడ ఉప్పు రైతుల సమస్యపై జాగ్రత్తగా స్పందించి, గట్టి చర్యలు తీసు కోవాలి. లీజు పునరుద్ధరణ, అక్రమ మట్టికోసకానికి ఆపేసే చర్యలు, ఆర్థిక ప్యాకేజీ లాంటి అంశాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలి. నౌపాడ ప్రజలు తమ హక్కుల కోసం న్యాయపరంగా, శాంతియుతంగా పోరాడుతున్నారు. ఇది కేవలం వారి జీవనాధారం కోసం కాదు, సమాజంలోని ప్రతి చిన్న రైతు, శ్రామికుడి న్యాయం కోసం చేసే పోరాటం. ఈ గొంతును వినిపించేందుకు మనందరం భాగస్వాములం కావాలి. ప్రభుత్వ యంత్రాంగం ఈ ప్రజల ఆశలకూ, సమస్యలకూ దోహదపడాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి పరిరక్షణ కలుగుతుంది. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మ్యాడ్‌మ్యాన్ థియరీతో ట్రంప్ దూకుడు..

## అంతుచిక్కని అమెరికా అధ్యక్షుడి వైఖరిపై ప్రపంచదేశాల విమర్శలు!



**వాషింగ్టన్,జూలై 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండోసారి అధ్యక్ష పదవిలో అనుసరిస్తున్న అనూహ్య వైఖరి ఇప్పుడు ప్రపంచ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇరాన్‌పై దాడి చేస్తారా అని గత నెల అడిగినప్పుడు, "చేయొచ్చు, చేయకపోవచ్చు. నేనేం చేస్తానో ఎవరికీ తెలియదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. చర్చలకు రెండు వారాల సమయం ఇస్తున్నట్లు ప్రపంచాన్ని నమ్మించి, ఆ తర్వాత ఉన్నట్లుండి బాంబులతో విరుచుకుపడ్డారు. ఇదే ఆయన నూతన విదేశాంగ విధానం. రాజకీయ నిపుణులు దీనిని 'మ్యాడ్‌మ్యాన్ థియరీ'గా అభివర్ణిస్తున్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు చెందిన ఒక ప్రొఫెసర్ ప్రకారం, "రిచర్డ్ నిక్సన్ తర్వాత అత్యంత కేంద్రీకృత విదేశాంగ విధానాన్ని ట్రంప్ రూపొందించారు. దీనివల్ల అన్ని నిర్ణయాలు ట్రంప్ వ్యక్తిగత అభిరుచులు, స్వభావంపైనే ఆధారపడి ఉంటాయి." తన అంతుచిక్కని తత్వాన్ని ట్రంప్ ఒక రాజకీయ ఆస్తిగా, వ్యూహాత్మక అస్త్రంగా మార్చుకున్నారు. తాను మానసికంగా ఎలాంటి చర్యకైనా సిద్ధమని శత్రువులను నమ్మించి, వారి నుంచి ప్రయోజనాలు పొందడమే ఈ సిద్ధాంతం యొక్క ముఖ్యఉద్దేశం. ట్రంప్ విధానం మిత్రదేశాలపై బాగానే పనిచేస్తోందనడానికి నాటో దేశాలే నిదర్శనం. నాటో చార్టర్‌లోని ఆర్టికల్ 5 ప్రకారం ఒక దేశంపై దాడి జరిగితే అన్ని సభ్యదేశాలు రక్షించాలి. ఈ నిబద్ధతపైనే ట్రంప్ మొదట సందేహాలు రేకెత్తించారు. కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా కలవాలని అవమానించారు. డెన్మార్క్ పరిధిలోని గ్రీన్‌లాండ్‌ను సైనిక బలంతో స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. దీంతో భయపడిన నాటో సభ్య దేశాలన్నీ తమ రక్షణ వ్యయాన్ని జీడీపీలో 2.5 నుంచి ఏకంగా ఐదుశాతానికి కి పెంచాయి. దశాబ్దాలుగా ఏ అమెరికా అధ్యక్షుడు సాధించలేనిది ట్రంప్ సాధించారని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే లాంటి నేతలు ఆయన్ను పొగడ్తలతో ముంచెత్తారు. అయితే, ఈ మ్యాడ్ మ్యాన్ థియరీ శత్రుదేశాలపై పనిచేస్తుందా అన్నదే అసలు ప్రశ్న. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ట్రంప్ బెదిరింపులకు గానీ, పొగడ్తలకు గానీ లొంగడం లేదు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఆపేందుకు పుతిన్ సిద్ధంగా లేరని ట్రంప్ నిరాశ వ్యక్తం చేశారు. ఇక ఇరాన్ విషయంలో ట్రంప్ తీసుకున్న అనూహ్య నిర్ణయం మరింత ఎదురుదెబ్బ తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా దాడితో ఇరాన్ మరింత పట్టుదలగా అణ్వాయుధాన్ని తయారుచేసుకునే అవకాశం ఉందని బ్రిటన్ మాజీ విదేశాంగ మంత్రి విలియం హేగ్ అభిప్రాయపడ్డారు. సద్దాం హుస్సేన్, గడాఫీలకు పట్టిన గతే తమకు పట్టకూడదంటే అణ్వాయుధం ఎకైక మార్గమని ఇరాన్ భావించవచ్చని పేర్కొంటున్నారు. ట్రంప్ అనూహ్య వైఖరి వల్ల మిత్రదేశాలు తాత్కాలికంగా లొంగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాపై నమ్మకాన్ని కోల్పోతున్నాయి. అమెరికాను నమ్మదగిన మధ్యవర్తిగా చూడలేని పరిస్థితి వస్తోందని, ఇది అమెరికా ఏకాకిగా మిగిలిపోయే ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్, ఐరోపా దేశాలు రక్షణ పరంగా అమెరికాపై ఆధారపడకుండా స్వతంత్రంగా ఎదగాలని పిలుపునిచ్చారు. మొత్తం మీద, ట్రంప్ అంతుచిక్కని అస్త్రం కొందరిపై పనిచేస్తున్నా, దీర్ఘకాలంలో అమెరికా విశ్వసనీయతను దెబ్బతీసి, ప్రపంచ రాజకీయ సమీకరణాలను శాశ్వతంగా మార్చేస్తుందన్నప్రచారం ప్రపంచదేశాల్లో పతాకస్థాయిలో కొనసాగుతోంది.

## ఎలాన్ మస్క్ ప్రకటించిన 'ది అమెరికా పార్టీ'

### దేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదు: మస్క్



**వాషింగ్టన్, జూలై 6:** ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. 'ది అమెరికా పార్టీ' స్థాపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదని మస్క్ పేర్కొన్నారు. ప్రజలకు స్వేచ్ఛ ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' కు ఆమోదం తెలిపితే కొత్త పార్టీ ప్రకటిస్తానని ఇటీవల మస్క్ చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అనుకున్నట్లుగానే ఆయన కొత్త పార్టీ పేరును వెల్లడించారు. గతంలో ఎక్స్‌లోనూ మస్క్ పార్టీ పెట్టే అంశంపై ఓటింగ్ నిర్వహించారు. ఆసక్తికరంగా 80 శాతం మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ క్రమంలో అప్పట్లోనే 'ది అమెరికా పార్టీ' అంటూ ఆయన చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల నెలవేరింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రతిష్ఠాత్మకంగా భావించి తీసుకొచ్చిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' చట్టంగా మారింది. ఇప్పటికే కాంగ్రెస్‌ని ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు దేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజైన శుక్రవారం అధ్యక్షుడి సంతకంతో చట్ట రూపు సంతరించుకుంది. ట్రిలియన్ల కొద్దీ డాలర్ల పన్ను మినహాయింపులతోపాటు 1.2 ట్రిలియన్ డాలర్ల విలువైన మెడిక్ ఎయిడ్, ఆహార కూపన్ల కోతకు ఉద్దేశించిన చట్టమిది. దీంతోపాటు వలస సేవల విభాగానికి ఇది మరిన్ని నిధులను అందించనుంది. కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం అంచనాల ప్రకారం పదేళ్లలో 3.3 ట్రిలియన్ల ద్రవ్య లోటును తీర్చనుంది. అదే సమయంలో 1.2 కోట్ల మంది ఆరోగ్య బీమాకు దూరమవుతారు.

## దలైలామా నిర్ణయానికే భారత్ మద్దతు

### ఆయన వారసుని ఎంపిక విషయంలో స్పష్టం చేసిన కేంద్రమంత్రి రిజిజు

**న్యూఢిల్లీ, జులై 6:** టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో చైనాకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ విషయంలో బయటి శక్తుల జోక్యాన్ని సహించేది లేదని, దలైలామా సంస్థ తీసుకునే నిర్ణయానికే తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఆదివారం జరిగిన దలైలామా 90వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దలైలామా వారసుడిని బీజింగ్ ఆమోదించిన పద్ధతుల ప్రకారమే ఎంపిక చేయాలని, టిబెట్ సంబంధిత విషయాల్లో భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలని ఇటీవల చైనా విదేశాంగ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కిరణ్ రిజిజు చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చారు. "దలైలామా సంస్థ, దాని సంప్రదాయాలు, కట్టుబాట్ల ప్రకారం తీసుకునే ఏ నిర్ణయానికైనా మేం పూర్తిగా కట్టుబడి ఉంటాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది భక్తుల తరఫున నేను ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో రిజిజు మాట్లాడుతూ, "దలైలామా కేవలం ఒక ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు. ప్రాచీన విజ్ఞానానికి, ఆధునిక ప్రపంచానికి మధ్య ఆయనొక సజీవ వారధి" అని కొనియాడారు. ఖిఆర్యభూమిఖిగా భావించే మన దేశంలో ఆయన ఉండటం మనందరికీ ఆశీర్వాదమని పేర్కొన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా దలైలామా మాట్లాడుతూ, "మేం మా దేశాన్ని కోల్పోయి, భారత్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నప్పటికీ ఇక్కడి నుంచే ఎంతో మందికి సేవ చేయగలుగుతున్నాను. తన వారసుడిని, తాను స్థాపించిన భారత ఆధారిత 'గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్' ఎంపిక చేస్తుందని, ఇందులో బయటిశక్తుల జోక్యం ఉండదని దలైలామా ఇప్పటికే తేల్చిచెప్పడం గమనార్హం. షిమ్లా సమీపంలోని దోర్జిడాక్ మొనాస్టరీలో కూడా టిబెటన్ బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# బుద్ధుని బోధనలతోనే సన్మార్గం

### పుట్టిన రోజు సందేశంలో దలైలామా



**ధర్మశాల, జూలై 6:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తన 90వ పుట్టినరోజు సందర్భంగా హృదయపూర్వక సందేశాన్ని ఎక్స్‌లో పంచుకున్నారు. కరుణ, జాలి కలిగిన మంచి హృదయంతో జీవించడం వల్ల మనశ్శాంతిని పొందగలం అని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల అనే కొండ పట్టణంలో నివసించే దలైలామా తాను ఒక సాధారణ బౌద్ధ సన్యాసినని, పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఇష్టం లేదని అన్నారు. నా 90వ పుట్టిన రోజు సందర్భంగా టిబెట్‌తో సహా అనేక ప్రదేశాలలో శ్రేయోభిలాషులు పుట్టిన రోజు వేడుకల కోసం గుమిగూడుతున్నారని నేను అర్థం చేసుకున్నాను. మీలో చాలామంది కరుణ, పరోపకారానికి ఉన్న ప్రాముఖ్యాన్ని హైలైట్ చేసే కార్యక్రమాలలో పాల్గొనడానికి ఈ సందర్భాన్ని ఉపయోగించుకుంటున్నారని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మీరు నా పుట్టినరోజును దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున నేను కొన్ని ఆలోచనలను పంచుకోవాల నుకుంటున్నాను. మానవ విలువలు, మత సామరస్యాన్ని ప్రోత్సహించడం, మనస్సు భావోద్వేగాల పనితీరును వివరించే పురాతన భారతీయ జ్ఞానం టిబెటన్ సంస్కృతి వారసత్వంపై దృష్టి పెట్టడం వంటి నా నిబద్ధతలపై నేను దృష్టి సారిస్తాను. మనశ్శాంతి కరుణకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రపంచానికి దోహదపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. బుద్ధుని బోధనలు, శాంతిదేవ వంటి భారతీయ గురువుల ద్వారా తన దైనందిన జీవితంలో దృఢ సంకల్పం, ధైర్యాన్ని పెంపొందించుకుంటానని పేర్కొన్నారు. మరోవైపు, ప్రధాని మోదీ దలైలామా 90వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రెజిల్‌లోని రియో డిజనీరోలో ఉన్న ప్రధాని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దలైలామా మంచి ఆరోగ్యంతో పాటు దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేస్తున్నాం. దలై లామాకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడంలో నేను 1.4 బిలియన్ల భారతీయులతో కలిసి ఉన్నానని ప్రధాని మోదీ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆయన ప్రేమ, కరుణ, సహనం, నైతిక క్రమశిక్షణకు శాశ్వత చిహ్నంమని, మతాలకు అతీతంగా ఇచ్చే సందేశాలు ప్రజలను ప్రభావితం చేస్తుందన్నారు. అదే సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా దలైలామాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో ఆయన స్ఫూర్తిని నింపుతూనే ఉండాలని ఆయన అన్నారు.

## దలైలామా వారసుని ఎంపికలో పూర్తిగా చైనాకే అధికారం

### భారత్‌లో చైనా రాయబారి జుఫెయిహాంగ్

**న్యూఢిల్లీ, జూలై 6:** టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా పునర్జన్మ అంశంపై మరోసారి వివాదం రాజుకుంది. ఈ విషయంలో దలైలామాకు ఎలాంటి అధికారం లేదని, ఆయనే తుది నిర్ణయం తీసుకోలేరని భారత చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా వైఖరిపై భారత ప్రభుత్వం, టిబెట్ ప్రవాస ప్రభుత్వం తీవ్రంగా స్పందించాయి. టిబెటన్ బౌద్ధమతంలో లివింగ్ బుద్ధా పునర్జన్మ అనేది 700 ఏళ్లకు పైగా కొనసాగుతున్న ఒక చారిత్రక, మతపరమైన సంప్రదాయమని ఫెయిహాంగ్ తన ఎక్స్ ఖాతాలో తెలిపారు. ఈ వ్యవస్థను కొనసాగించాలా వద్దా అని నిర్ణయించే అధికారం 14వ దలైలామాకు లేదని ఆయన స్పష్టం చేశారు. చైనా చట్టాలు, మతపరమైన ఆచారాల ప్రకారమే పునర్జన్మ ప్రక్రియ జరగాలని చైనా విదేశాంగ శాఖ కూడా గతంలోనే తేల్చిచెప్పింది. చైనా వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. మత విశ్వాసాలు,నమ్మకాలకు సంబంధించిన విషయాల్లో తాము జోక్యం చేసుకోబోమని విదేశాంగ శాఖఅధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. అయితే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాత్రందీనిపై భిన్నంగా స్పందించారు. దలై లామా పునర్జన్మ పూర్తిగా మతపరమైన అంశమని, దీనిపై నిర్ణయం తీసుకునే హక్కు కేవలం ఆయనకు,బౌద్ధ సంప్రదాయాలకు మాత్రమే ఉందని స్పష్టంచేశారు. ఈ విషయంలో ఇతరుల జోక్యానికి తావులేదని ఆయన అన్నారు. ఆదివారం 90వ పుట్టినరోజు తరుణంలో ఈ వివాదం మళ్లీతెరపైకి రావడం గమనార్హం. ఇదిలా ఉండగా, చైనా చర్యలను టిబెట్ ప్రవాస ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. టిబెటన్ల గుర్తింపును చెరిపేసేందుకు చైనా "సాంస్కృతిక మారణహోమానికి" పాల్పడుతోందని ప్రవాస ప్రభుత్వ అధ్యక్షుడు పెన్పా త్సెరింగ్ ఆరోపించారు.

## ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ముగిశాక తొలిసారి కనిపించిన ఖమేనీ



**టెహ్రాన్, జూలై 6:** ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య 12 రోజులపాటు భీకర యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. రెండు దేశాలు హోరాహోరీగా క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసుకున్నాయి. దాదాపు 12 రోజులపాటు ఈ యుద్ధం కొనసాగింది. 12 రోజుల తర్వాత రెండు దేశాలు కాల్పుల విరమణకు వచ్చాయి. 10 రోజుల కిందట ఈ ఒప్పందం జరిగింది. అయితే, యుద్ధం కారణంగా ఇరాన్ బాగా నష్టపోయింది. వందల మంది చనిపోయారు. యుద్ధంలో 900 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. ఎక్కడ కూడా కనిపించలేదు. చాలా రోజుల తర్వాత అయుతుల్లా బయట కనిపించారు. శనివారం మతపరమైన కార్యక్రమానికి హాజరయ్యారు. టెహ్రాన్‌లోని ఇమామ్ ఖమేనీ మసీదులో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన విడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ విడియో అయతుల్లా కుర్చీ దగ్గరకు రాగానే అక్కడి జనం పైకిలేచి ఆయనకు జేజేలు కొడుతూ ఉన్నారు. ఆయన కుర్చీలో కూర్చున్నా జేజేలు మాత్రం ఆగలేదు. 41 సెకన్ల ఈ విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, అయతుల్లా ఖమేనీ 1989లో ఇరాన్‌లో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాతో సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇరాన్ అణుబాంబు తయారీకి అమెరికా పూర్తి వ్యతిరేకంగా మారిపోయింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్ దేశానికి పూర్తి మద్దతు ప్రకటించింది. ఇరాన్ న్యూక్లియర్ సైట్లపై దాడులు సైతం చేసింది.

## భారత్‌పై పాకిస్థాన్ పిఎం మళ్లీ విషపూరిత వ్యాఖ్యలు



**ఇస్లామాబాద్, జూలై 6:** పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ మరోసారి భారతదేశంపై విషం కక్కారు. భారతదేశం రెచ్చగొట్టకుండానే శత్రుత్వాన్ని ప్రదర్శిస్తోందని, ప్రాంతీయ శాంతికి భంగం కలిగించడానికి పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఉపయోగిస్తోందని ఆయన ఆరోపించారు. మరోసారి కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. లష్కర్‌తో సంబంధం ఉన్న ఒక సంస్థ పహల్గామ్ దాడికి బాధ్యత వహించినప్పటికీ భారతదేశం సౌమ్యంగా ఉన్నట్లు నటిస్తూనే శత్రుత్వాన్ని ప్రదర్శిస్తోందని ఆయన ఆరోపిం చారు. అలాగే గాజా, ఇరాన్‌లలో 'అమాయక ప్రజలను' లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆయన ఖండించారు. అజర్‌బైజాన్‌లో జరిగిన ఆర్థిక సహకార సంస్థ (ఇసిఒ) శిఖరాగ్ర సమావేశంలో చేసిన ప్రసంగంలో షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అజర్‌బైజాన్ పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చింది.

అంతర్జాతీ వేదికపై పాకిస్థాన్ మరోసారి ఇండియాపై తన అక్కసు వెళ్లగక్కింది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి దుర దృష్టకరమని షెహబాజ్ అభివర్ణించారు. కానీ అదే సమయంలో భారతదేశం ప్రాంతీయ శాంతిని అస్థిరపరుస్తోందని ఆరోపించారు. కానీ, పాకిస్థాన్ ఉగ్రవాదులను ఎలా పెంచి పోషిస్తుందో ఆ దేశ సైన్యం ఉగ్రమూకలను రక్షించేందుకు శక్తివంచన లేకుండా ఎలా కృషి చేస్తున్నదో ప్రపంచానికంతా తెలిసిందే. నలుగురిలో నవ్వులపాలవుతామని తెలిసినా సిగ్గువిడిచి అంతర్జాతీయ వేదికలపై భారతదేశంపై నీచమైన ఆరోపణలు చేస్తూనే ఉంది దాయాది దేశం. ఒక పక్కఉగ్రవాదాన్ని భారతదేశంపైకి ఎగదోస్తూనే శాంతిమంత్రం పఠిస్తున్న పాక్ ప్రధాని షెహబాజ్ ధైర్యం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది.

**ఇజ్రాయెల్ దాడులను ఖండించిన షరీఫ్**

ఇరాన్‌పై ఇటీవల జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులను కూడా పాక్ ప్రధాని షరీఫ్ తీవ్రంగా ఖండించారు. దీనిని దురాక్రమణ చర్యగా అభివర్ణించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ఇజ్రాయెల్ జూన్‌లో ఆపరేషన్ రైజింగ్ లయన్‌ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుకార్యక్రమం తమ ఉనికికి ముప్పుగా మారుతుందని ఇజ్రాయెల్ భావించడమే కారణం. 12 రోజుల యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఈ పోరులో 600 మందికిపైగా ఇరానియన్లు మరణించారు.

## శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీ లేకుంటే కాశ్మీర్ భారత్‌లో కలిసేదేకాదు..

### గుజరాత్‌లో హోంమంత్రి అమిత్‌షా



**ఆనంద్(గుజరాత్), జూలై 6:** భారతీయ జన్‌సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ లేకపోతే కశ్మీర్ భారత్‌లో కలిసేది కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా గుజరాత్ లోని ఆనంద్‌లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ దేశానికి ముఖ్యంగా జమ్ముకశ్మీర్ కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే భారత రాజ్యాంగంలోని 370ఆర్టికల్‌ను శ్యామా ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. కశ్మీర్‌కు స్వయంతప్రతిపత్తి కల్పించకుండా భారత్‌లోనే పూర్తిగా విలీనం చేయాలని వాదించారు. ఈ రోజు చాలా ముఖ్యమైన రోజు. 1901లో బెంగాల్‌లో పుట్టిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయవాద నాయకుడు. దేశ ప్రజలు ఆయనను జమ్ముకశ్మీర్‌తో అనుసంధానిస్తున్నారు. అది నిజమే ఎందుకంటే ఆయన లేకపోతే కశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా ఉండేది కాదు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛలెంగే అంటూ నినాదాలు చేస్తూ కశ్మీర్ కోసం తనప్రాణాలను అర్పించారు. అలాగే బెంగాల్ ఈ రోజున భారత్‌లో భాగంగా ఉండటానికీ కూడా శ్యామా ప్రసాద్ ముఖర్జీ, స్వామి ప్రణవానందకే పూర్తి క్రెడిట్ చెందుతుంది అని అమిత్‌షా అన్నారు. ఇక 10 మందితో ప్రారంభించిన భారతీయ జనసంఘ్ ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అమిత్‌షా పేర్కొన్నారు. మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గాన్ని బుజ్జగించే విధానానికి నిరసనగా ఆయన రాజీనామా చేశారు. ఆ తర్వాత భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. ఇది భారతీయ సంస్కృతి, ప్రయోజనాలకు కోసం అంకితమైన పార్టీగా దీనిని తీసుకొచ్చారు. నాడు 10మందితో ప్రారంభమై, నేడు 12 కోట్ల మంది సభ్యులతో అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది. ఈ సందర్భంగా ఆయనకు నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాఖి అని అమిత్ షా చెప్పారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంలో పరిశ్రమల, సరఫరా శాఖ మంత్రిగా చేరారు. ఆ పదవిలో ఉండగా, చిత్తరంజన్ లోకోమోటివ్ ఫ్యాక్టరీ, సింద్రి ఫర్టిలైజర్ కార్పొరేషన్, హిందుస్థాన్ వంటి దిగ్గజ సంస్థలుప్రారంభించి, భారత పారిశ్రామిక వృద్ధికి బలమైన పునాది వేసే సంస్థలను స్థాపించారు. ఆ తర్వాత వచ్చిన విభేదాల కారణంగా తన పదవికి రాజీనామాచేసి 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. లియాకత్ అలీఖాన్‌తో జరిగిన ఢిల్లీఒప్పందంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ముఖర్జీ 1950,ఏప్రిల్ 6న కేంద్ర మంత్రివర్గానికి రాజీనామాచేశారు.1953లో కశ్మీర్‌లో సందర్శించేందుకు వెళ్లినప్పుడు అక్కడు అరెస్ట్ చేశారు. జైలులో ఉండగానే జూన్ 23న మరణించారు.


## హత్యారోపణలపై ఆప్ ఎమ్మెల్యే అరెస్టు



**అహ్మదాబాద్, జూలై 6:** గుజరాత్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేశారు. హత్యాయత్నం తో పాటు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఆప్ ఎమ్మెల్యే అరెస్ట్ నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నర్మదా జిల్లాలోని దేడియాపడా నియోజకవర్గం పరిధిలో శనివారం ఒక సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే చైతర్ వాసవ ఇందులో పాల్గొన్నారు. సమన్వయ కమిటీలో సభ్యుడిగా తనను నియమించకపోవ డంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సగ్బారా తాలూకా పంచాయతీ మహిళా అధ్యక్షురాలిని దుర్భాషలాడారు. కాగా, దేడియాపడ తాలూకా పంచాయతీ అధ్యక్షుడు సంజయ్ వాసవ జోక్యం చేసుకున్నాడు. దీంతో ఎమ్మెల్యే చైతర్ మొబైల్ ఫోన్ విసిరడంతో అతడి తలకు గాయమైంది. ఆ తర్వాత గ్లాస్‌తో దాడి చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అయితే పగిలిన గాజు గ్లాస్ పెంకుతో తనను చంపుతానని ఎమ్మెల్యే చైతర్ వాసవ బెదరించినట్లు పంచాయతీ అధ్యక్షుడు సంజయ్ వాసవ ఆరోపించాడు. అక్కడి నుంచి తప్పించుకుని వచ్చినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కార్యాలయంలోని కుర్చీని కూడా ఆ ఎమ్మెల్యే ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. మరోవైపు హత్యాయత్నంతోపాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం రాత్రి వేళ ఎమ్మెల్యే చైతర్ వాసవను అరెస్ట్ చేశారు. దీంతో దేడియాపడాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యం లో జనం గుమిగూడటంపై ఆంక్షలు విధించారు.

## ఆస్తికోసం అత్తను చంపించిన కోడలు!



**లక్నో, జూలై 6:** ఒక మహిళ ఆస్తి కోసం తన అత్తను చంపింది. ఆమె నగలను చోరీ చేసింది. మహిళ సోదరి, ఆమె ప్రియుడు దీనికి సహకరించారు. ఈ హత్యపై దర్యాప్తు చేసిన పోలీసులు షాక్ అయ్యారు. అత్తను చంపిన కోడలికి ఆమె భర్త సోదరులతో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుసుకున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 24న కుంహారియా గ్రామానికి చెందిన 54 ఏళ్ల సుశీలా దేవి ఆమె ఇంట్లో అనుమానాస్పదంగా మరణించింది. రూ.8 లక్షల విలువైన ఆమె నగలు చోరీ అయ్యాయి. కాగా, కేసు దర్యాప్తు చేసిన పోలీసులు కోడలైన పూజ తన సోదరి కమల, ఆమె ప్రియుడు అనిల్ వర్మతో కలిసి అత్త సుశీలా దేవిని హత్య చేసినట్లు తెలుసుకున్నారు. దీంతో పూజ, ఆమె సోదరిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న అనిల్ నగలు అమ్మేందుకు ప్రయత్నించగా ఎన్‌కౌంటర్ చేసి పట్టుకున్నారు. చోరీ చేసిన నగలు, తుపాకీ, బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఉమ్మడి భూమిలోని తన వాటా అమ్మి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు వెళ్లాలని పూజ భావించిందని పోలీస్ అధికారి తెలిపారు. అత్త సుశీలా దేవి అభ్యంతరం చెప్పడంతో ఆమె అడ్డు తొలగించుకునేందుకు సోదరి, ఆమె ప్రియుడితో కలిసి హత్య చేసిందని చెప్పారు. కాగా, పూజ భర్త మరణించడంతో ఝాన్సీలో ఉన్న మరిది కళ్యాణ్ సింగ్‌తో సహజీవనం చేసిందని పోలీస్ అధికారి తెలిపారు. ఆరేళ్ల కిందట అతడు చనిపోగా మరో మరిది సంతోష్‌తో కూడా సంబంధాన్ని ఆమె కొనసాగించిందని చెప్పారు. అతడి ద్వారా ఆడ పిల్లను కన్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో తొమ్మిది నెలల కిందట సంతోష్ భార్య తన పుట్టింటికి వెళ్లిందని చెప్పారు. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## హిమాచల్‌ను ముంచెత్తిన వరదలు, 75కి పెరిగిన మృతుల సంఖ్య

**సిమా, జూలై 6:** హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రకృతి ప్రకోపానికి మండి జిల్లాలో మృతుల సంఖ్య 75కు చేరడం తీవ్ర విషాదాన్ని నింపింది. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వానల కారణంగా కొండచరియలు విరిగిపడుతుండగా, మెరుపు వరదలతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ విపత్తు కారణంగారాష్ట్రంలో 240కి పైగా రహదారులు పూర్తిగామూతపడ్డాయి. వాటిలో అత్యధికంగా 176రోడ్లు ఒక్క మండి జిల్లాలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. భారీ వర్షాలతో సహాయక చర్యలకుకూడా తీవ్ర ఆటంకం కలుగుతోందనిఅధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఒక్కరోజులోనే 115నుంచి 204 మిల్లీమీటర్ల అత్యంత భారీ వర్షపాతం నమోదైంది.



## బ్యాంక్ ఆఫ్ లండన్ పక్కనే చైనా స్పై సెంటర్!

**లండన్, జూలై 6:** లండన్‌లో చైనా నిర్మించతలపెట్టిన భారీ దౌత్యకార్యాలయం ఇప్పుడు యుకెకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ విషయాన్ని డెయిలీ మెయిల్ పత్రిక కథనంలో పేర్కొంది. టవర్ లండన్ సమీపంలోని రాయల్ మింట్ వద్ద ఇది ఉండటమే దీనికి కారణం. గతంలో యుకె నిఘా సంస్థ ఎంఐ 5, స్కాట్లాండ్ యార్డ్ హెచ్చరించడంతో చైనా కార్యాలయానికి అనుమతులు నిలిపివేశారు. కానీ, ప్రభుత్వం మారిన తర్వాత మళ్లీ పునరుద్ధరించారు. సున్నితమైన ఫైనాన్షియల్ సెంటర్ సమీపంలో చైనా దౌత్యకార్యాలయం నిర్మించడంపై బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ కూడా ప్రధానమంత్రి కార్యాలయానికి అభ్యంతరాలను పంపింది. చైనా దౌత్యకార్యాలయ స్థలం అత్యంత సమీపంలోనే మూడు భారీ డేటా సెంటర్లు, స్టాక్ ఎక్స్ఛేంజి కూడా ఉన్నాయి. చైనా చేపట్టిన నిర్మాణంలో బేస్‌మెంట్ సూట్లు, సొరంగం ఉన్నట్లు కూడా గతేడాది వార్తలొచ్చాయి. గూఢచర్యం కోసం అవసరమైన నిర్మాణాలు చేస్తోందని డెయిలీ మెయిల్ వెల్లడించింది. ఈ భవనంలోని కల్చరల్ ఎక్స్ఛేంజి విభాగాన్ని మాత్రం యుకె అధికారుల తనిఖీ నుంచి మినహాయించాలని చైనా అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా గూఢచర్యం కోసం వాడే వాటిని కల్చరల్ ఇంట్రెస్ట్స్, ఎక్స్ఛేంజిగా పేర్కొంటారని అమెరికాకు చెందిన మాజీ సెక్యూరిటీ అధికారి వెల్లడించారు.

**ఏమిటీ మెగా ఎంబసీ..**

2018లో బ్రిటన్ రాయల్ మింట్‌కు చెందిన 5.4 ఎకరాల భూమిని చైనా కొనుగోలు చేసింది. 1809-1967 మధ్యలో బ్రిటన్ రాయల్ మింట్‌లో ఇది భాగమే. అంతకుముందు బ్లాక్ డెత్‌ప్లేగు సమాధులు ఇక్కడున్నాయి. రాయల్ నేవీ కూడా కొన్నాళ్లు ఈ స్థలాన్ని వినియోగించుకొంది. ఇది టవర్ ఆఫ్ లండన్‌కు అత్యంత సమీపంలోనే ఉంది. బ్రిటన్ రాజకుటుంబం ఈ ప్రదేశాన్ని రియల్ ఎస్టేట్ డెవలపర్లకు విక్రయించింది. దీంతో చైనా కొనుగోలు చేయడం తేలికైంది. దీనిని ఐరోపాలోనే అతిపెద్ద దౌత్య కార్యాలయంగా నిర్మించాలని బీజింగ్ నిర్ణయించింది. ఇందులో 225 ఇళ్లు, కల్చరల్ ఎక్స్ఛేంజి భవనం కూడా ఏర్పాటు చేసేలా ప్లాన్ చేసింది. వాషింగ్టన్ డిసిలోని దౌత్యకార్యాలయం కంటే ఇది రెండు రెట్లు పెద్దగా ఉంటుంది. కొన్ని నెలల క్రితం చైనా దౌత్యకార్యాలయం నిర్మాణంపై ఆందోళనలు కూడా జరిగాయి.

# ఆగస్టు 17 నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు

**కాణిపాకం, జూలై 6 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఆగస్టు 27 నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా ఆగస్టు 27న వినాయకచవితి, 28న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 5న జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తాయి. అలాగే 6న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు 16న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు ఆగస్టు 27న వినాయక చవితి, 28న ధ్వజారోహణం, హంసవాహనసేవ, 29న బంగారు నెమలివాహన సేవ, 30న మూషికవాహన సేవ, 31న బంగారు చిన్నశేషవాహనం, బంగారు పెద్ద శేశవాహనసేవ, సెప్టెంబర్ 1న చిలుక వాహనం (పగలు), వృషభవాహనసేవ (రాత్రి), 2న గజవాహన(ఏనుగు)సేవ, 3న రథోత్సవం, 4న బిక్షాండి, తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 5న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవ జరుగనుంది. అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 6న అధికార నందివాహనసేవ, 7న రావణ బ్రహ్మ వాహనసేవ, 8న యాళి వాహనసేవ, 9న సూర్యప్రభ వాహనసేవ, 10న చంద్రప్రభ వాహనసేవ, 11న కల్పవృక్ష వాహనసేవ, 12న విమానోత్సవం, 13న పుష్పంల్లకిసేవ, 14న కామధేనువాహనం,15న పూలంగిసేవ, 16న తెప్పోత్సవం జరుగనుంది. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఆదివారం ఉభయదారుల సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై చర్చించారు.

# ఇస్లామిక్ ఉగ్రవాదుల మూలాలపై సమగ్ర విచారణ

**పుంగనూరు రూరల్, జూలై 6, ప్రభాతవార్త:** రాయచోటిలో పట్టుబడిన ఇస్లామిక్ ఉగ్రవాదుల యొక్క మూలాలపై సమగ్ర విచారణ జరపాలని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకుడు పి అయూబ్ ఖాన్ డిమాండ్ చేశారు. బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకేంద్రం రాయచోటిలో ఇటీవల అరెస్టు అయిన ఇస్లామిక్ ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధికి,మహమ్మద్ అలీ యొక్క మూలాలపై జిల్లా పోలీసు యంత్రాంగం దృష్టి సారించాలని సూచించారు. అరెస్టు కాబడిన ఇస్లామిక్ ఉగ్రవాదులు మరింత మంది స్లీపర్ సెల్స్ ఇస్లామిక్ ఉగ్రవాదులను తయారు చేసి ఉంటారని వీరి మూలాల పై పరిశోధన చేయాలని డిమాండ్ చేశారు. మత విద్వేషాలు నూరిపోసి సంఘవిద్రోహులుగా మార్చిఉండవచ్చునని బిజెపి అనుమా నిస్తోంది. భారత దేశాని అస్థిరపరిచే వ్యూహంలో భాగమే ఈ స్లీపర్ సెల్స్ ఉద్దేశమని,



దొరికిన ఇస్లామిక్ తీవ్రవాదులు ఆషామాషీ వ్యక్తులు కాదు అని వీరి గత చరిత్ర బట్టి తెలుస్తున్నది. ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు బి నరసింహులు అకారణంగా గతంలో జిల్లాలో హిందూ సంస్థల కార్యకర్తలపై లాఠీ ఛార్జీ చేసే ఉత్సాహం ప్రదర్శించిన జిల్లాపోలీసు అధికారులు. జిల్లాలో ఇస్లామిక్ తీవ్ర వాదం పై కూడా అదేరీతిన చర్యలు తీసుకుంటే ప్రజలు హర్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటప్ప, వెంకటరమణ, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను పచ్చి దగా చేసిన సిఎం

## మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి ఆగ్రహం



**పాలసముద్రంలో ఇంటింటికి వంచన కార్యక్రమంలో మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి, వైకాపా నాయకులు.**

**పాలసముద్రం, జులై 6 ప్రభాతవార్త:** సిఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు బాబు ష్యురిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ ఒక అందమైన అబద్దంను సృష్టించి ప్రచారం చేసి ప్రజలను పచ్చి దగా చేసి మోసం చేశారని మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి అన్నారు. రాష్ట్రంలో మోసం అనే పేరు వింటే సిఎం నారా చంద్రబాబునాయుడు గుర్తుకు వస్తారని, మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబునాయుడు అని ఆయన ఎద్దేవా చేశారు. పాలసముద్రంలో శనివారం సిఎం చంద్రబాబునాయుడు చేసిన మోసాలను గుర్తు చేస్తూ మాజీ డిప్యుటీ సిఎం ఇంటింటికి వంచన అనే కార్యక్రమం మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ కృపాలక్ష్మీ, మండల వైకాపా అధ్యక్షులు తులసీయాదవ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతున్నదని, కూటమి ప్రభుత్వంలో మోసగాళ్ళు ఎక్కువగా వున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరగడం లేదని, ప్రజలకు న్యాయం కోసం వైకాపా ముందుండి పోరాటం చేస్తోందన్నారు. కలెక్టర్, అధికారుల వద్దకు వెళ్ళినా సైతం న్యాయం జరగని పరిస్థితి వుండటంతో కలసికట్టుగా వుండి సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన 9 కుటుంబాలు మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి సమక్షంలో వైకాపా పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. అలాగే ఈ సందర్భంగా మాజీ డిప్యుటీ సిఎం నారాయణ స్వామి జిడి నెల్లూరు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రకృతి వనరుల ధ్వంసంపై ఎల్ఇడి స్క్రీన్లపై ప్రదర్శించి ప్రజలందరికీ తెలియజేశారు.



# ధర్మరాజుల స్వామి ఆవరణలో హోరెత్తిన జనం

**శ్రీకాళహస్తి, జూలై 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు, పట్టణానికి చెందిన పలు ప్రాంతాలకు చెందిన మహిళలు తండోపతండాలుగా తరలి వచ్చారు. ప్రతి ఏడాది ఇక్కడ దుర్యోధన దుశ్శాసన వధ సందర్భంగా పొంగళ్ళు పెట్టడం ఆనవాయితీ. ఈ ఏడాది వేలాది మంది మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

తమను చల్ల ఒగా చూడాలని పంటలు విస్తారంగా పండి గాదెలు నిండాలని,వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ పొంగళ్ళు పెట్టుకున్నారు.

# ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి, జూలై 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నేటి తరానికి భారత,భాగవతం, ఇతిహాసాలంటే ఏమిటో తెలియని ఆయోమయ పరిస్థితి చోటు చేసుకుంది. ఈ తరుణంలో ప్రతి ఏటా శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించే ధర్మరాజుల స్వామి తిరునాళ్ళు సందర్భంగా భారతం అంటే ఏమిటి? సారాంశం ఏమిటి? ఎందుకు యుద్ధాలు చేశారనే అంశాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించే రంగస్థల నాటక బృందాలతో ప్రదర్శిస్తున్నారు. దాంతో కొంత వరకు అయినా భారతం గురించి యువతకు అవగాహన రావటానికి ఎంతో దోహద



పడుతుంది. సత్యం, న్యాయమే ఎప్పటికి గెలుస్తుందనే సారాంశాన్ని భారతం బోధిస్తుంది. ధర్మాన్ని ఆచరించే వారికి ఎన్ని కష్టాలు,నష్టాలు ఎదురైనా అవమానాల్ని ఎదుర్కొన్నా చివరకు విజయం వారిదే అనే విషయాన్ని చక్కగా అవగాహన కల్పించేందుకు దోహద పడుతుంది.

# వైఎస్సార్సీ జాయింట్ సెక్రెటరీగా చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి

**పామిడి, జులై 6 ప్రభాతవార్త:** వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా అనంతపురం జిల్లా గుం తకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఎద్దుల పల్లి గ్రామానికి చెందిన చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈమేరకు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తనను రాష్ట్ర



పార్టీ జాయింట్ సెక్రెటరీగా ఎన్నిక చేసి అందించిన నియామక ఉత్తర్వులను చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి ఆదివారం పత్రికలకు విడుదల చేశారు. వైసీపీ ఆవిర్భావం నుండి నేను పార్టీకి విధేయుడినే అని తెలిపారు.

# ప్రజల కోసం తపించే ఉపముఖ్యమంత్రి పవన్

## కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల కోసం తపనపడే నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌అని కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. ఆయనను విమర్శించే నైతికత వైకాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. వైకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను పట్టించుకోని నాయకులు అధికారం పోగానే ప్రజల కోసం ఏదో



చేసేస్తున్నామనే మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్ష హోదా లేకుండా 151 సీట్ల నుంచి 11 స్థానాలకు దిగజార్చినా పేర్ని నాని బుద్ధి రాలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలతో మమేకం అయి తెలుసుకున్నారా అని ప్రశ్నించారా, ప్రజల కష్టసుఖాలను తెలుసుకోలేకపోయారన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రజల గురించి ఆలోచించికుండా వ్యక్తిగత స్వార్థాలతో చేయడం వల్లే ఈ స్థితిలో వైసీపీ పార్టీ ఉందన్నారు.

# సిపిఐ బలహీనంతో పెరుగుతున్న అసాంఘిక శక్తులు

## మామిడి రైతులను కూటమి మోసం చేస్తోంది: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**తిరుచానూరు, జూన్ 6, ప్రభాతవార్త:** సిపిఐ పార్టీ బలహీనపడటంతో అసాంఘిక శక్తులు ఆగడాలు పెరుగుతున్నాయని పార్టీ బలోపేతానికి పెద్ద సంఖ్యలో సభ్యత నమోదు విస్తృతస్థాయి సభలు సమావేశాలు నిర్వహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో మహాసభల నిర్వహణ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదివారం తిరుపతిలో లెనిన్ నగర్ ప్రగతి నగర్ ఏబీ బర్ధన్ కాలనీ దేముడు కాలనీ శాఖ మహాసభలు సందర్భంగా ప్రగతి నగర్ కొత్త రోడ్లు బహిరంగ సభ ఎం రామకృష్ణ మునీశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ మహాసభల ద్వారా కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చెయ్యడానికి క్షేత్రస్థాయిలో ఆరోగ్యకరమైన కొత్త సభ్యత్వాలు నమోదు చేసి పాత సభ్యులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి చోట వంద జెండాలు, వంద చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ బలహీనపడడం వల్ల మతోన్మాదం పెరుగుతోందన్నారు. టెర్రరిజం, రౌడీయిజం, ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా వంటి అరాచక శక్తులు పెరిగిపోతున్నారని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రులు మారినా పాతవాల్లే ప్రకృతి సహజ వనరుల దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. గుజ్జు పరిశ్రమ యజమానులు సిండికేట్ అయ్యి తక్కువ ధరలకు కొంటుంటే ప్రభుత్వం 4 రూపాయిలు ఇస్తాంలే అని కంటి తుడువు ప్రకటనలు చేసి రైతులను



మోసం చేయడం దుర్మార్గం అన్నారు. మామిడి తక్కువ ధరలకు కొన్న పరిశ్రమ యజమానులు జ్యూస్ తక్కువ ధరలకు విక్రయిస్తారా అని ప్రశ్నించారు. విద్యుత్ విషయం లో అంతర్జాతీయ స్థాయిలో అవినీతి జరిగిందన్నారు. ఇక్కడి విద్యుత్ వ్యవహారం న్యూయార్క్‌లో 27 వేల లక్షల డాలర్లు ఆదాని ద్వారా అప్పటి ముఖ్య మంత్రికి చేరిందని అన్నారు. అదే విషయమై కోర్టులో ప్రూవ్ అయితే శిక్షలు పడలేక పోగా లంచాలు వెనక్కి రాలేదన్నారు. ఈ బహిరంగ సభలకు ముందుగా దేవుడు కాలనీలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ లెనిన్ నగర్ శాఖలో సిపిఐ జిల్లా కార్యదర్శి మీ మురళి ప్రగతి నగర్ శాఖలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏ బి బర్ధన్ కాలనీలో పార్టీ సీనియర్ సభ్యులు లక్ష్మిలు ఎర్రజెండాలలో ఎగురవేశారు సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి కాలనీలో ఇంటికి ఒక చెట్టు చొప్పున చెట్లను పెంచాలని సూచించడంతో దేముడు కాలనీలో ఏబీ బర్ధన్ కాలనీలో జాతీయ కార్యదర్శి నారాయణ మొక్కలను నాటి ప్రారంభించారు. ఈ బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, కే శివారెడ్డి, నగర కార్యదర్శి జె విశ్వనాథ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, బి నదియా, బండి చలపతి, ఉదయ్ శాఖా, కార్యదర్శులు సహాయ కార్యదర్శిలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పురాణపండ 'శ్రీమాలిక' మహాద్భుతం

## సుసంపన్న రాష్ట్ర ప్రయోజనాలకు చేసిన ఈ మహాసంకల్పానికి ఇఓ వికె శీనా నాయక్ అభినందనలు

**ఇంద్రకీలాద్రి, జూలై 6, ప్రభాతవార్త :** భారతీయ సనాతన ధర్మం ప్రసాదించిన సర్వ శక్తివంతమైన అపురూప అద్భుత అంశాలతో ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ రచనా సంకలనంగా అందించిన శ్రీ మాలిక మహాగ్రంథంలో వేదాది విద్యలు బలాలు నిండి వుండడం ప్రశంసనీయమని దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ శీనా నాయక్ అన్నారు. శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ మంగళరచనా వైభవం శ్రీ మాలిక గ్రంథాన్ని దుర్గమ్మవారి సన్నిధిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ అనుష్ఠానబలం నిండిన మంత్ర విద్యల, స్తోత్ర విద్యలను పొందుపరిచి నాలుగు వందల పేజీల ఈ శ్రీమాలిక అమృత కలశాన్ని సుమారు ఐదువేల ప్రతులను శ్రీ దుర్గమ్మవారి అనుగ్రహంగా దర్శనానికి వచ్చిన దాతలకు, ఉన్నతాది .కారులకు, న్యాయమూర్తులకు, రాజకీయ, సినీ ప్రముఖులకు ఉచితంగా బహుకరిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌ల సంయుక్త సారధ్యంలో





ఆంధ్రప్రదేశ్ సుసంపన్నంగా అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ దుర్గమ్మ శ్రీ చరణాలకు దేవస్థానంలో సమర్పించిన ఈ గ్రంథాన్ని ప్రచురించి ముద్రించడానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కిమ్స్ హాస్పటల్ చైర్మన్ (డోనర్) బొలినేని కృష్ణయ్య, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, రచయిత పురాణపండ శ్రీనివాస్, వారాహి చలనచిత్ర అధినేత సాయి కొర్రపాటి, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కమీషనర్ కె రామచంద్రమోహన్ ప్రోత్సాహంతో అతి అరుదైన అమ్మవార్ల వంద చిత్రాలతో పరమశోభాయమానంగా 'మంగళ' ప్రత్యేక గ్రంథాన్ని శ్రావణమాసపు దేవస్థాన కానుకగా భక్తబృందాలకు అందిస్తామని ఆలయాధికారులు తెలిపారు. శుక్రవారం నుండే శ్రీమాలిక గ్రంథ వితరణను ఆలయ వర్గాలు ప్రారంభించాయి.

# భక్తిశ్రద్ధలతో జగన్మాతకు ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 6, ప్రభాతవార్త:** జగన్మాత దుర్గమ్మ వారికి ఆదివారం భక్తబృందాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆషాడం సారెను సమర్పించారు.

**దుర్గమ్మ సేవలో ఏపి డిజిపి:** దుర్గమ్మవారిని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త సతీసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ప్రోటోకాల్ దర్శనాల నిలిపివేత:** భక్తుల తాకిడి ఎక్కువగా వున్నందున ఆదివారం ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 2 వరకు ప్రోటోకాల్ దర్శనాలను ఇఓ రద్దు చేశారు. దీంతో సామాన్య భక్తులకు త్వరగా దుర్గమ్మవారి దర్శనమయ్యింది. ఆలయ ఏఇఓలు స్వయంగా క్యూలైన్లను ఇఓ ఇచ్చిన ఆదేశాల మేరకు క్రమబద్ధీకరించడంతో భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకున్నారు.

**శాకంబరి ఉత్సవాలకొచ్చిన కూరలను పరిశీలించిన ఇఓ:** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 8 నుండి 10 వరకు నిర్వహించబోయే శాకంబరి ఉత్సవాలకు భక్తులు సమర్పించిన కూరగాయలు,



పళ్ళు ఇఓ ఆదివారం పరిశీలించారు. వాటిని జాగ్రత్తగా భద్రపరిచి ఉత్సవాలకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు. శాకంబరి ఉత్సవ నిర్వహణకు కావాల్సిన కూరగాయలు, పండ్లు, విరాళాలను ఇవ్వాలనుకునే భక్తులు విరివిగా విరాళాలివ్వాలన్నారు.

**లోకరక్షణార్థం సూర్యోపసన:** దుర్గమ్మవారి ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యోపాసన సేవను అర్చకులు లోకరక్షణార్థం ఆదివారం నాడు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆదిత్య హృదయం, సూర్యాష్టకం, సూర్యస్తుతి, అరుణ పారాయణ తదితర వేదమంత్ర పఠనాలు గావించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలందించారు.

# ఎయిమ్స్‌లో అత్యాధునిక కార్డియాలజీ సేవలు

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరి ఎయిమ్స్ వైద్య శాలలో కార్డియాలజీ సేవలను ఎయిమ్స్ సంచాలకులు ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అత్యాధునిక ఇంటర్నేషనల్ ఇమేజింగ్ ప్లాట్‌ఫాం అయిన ఏడో తరం అజూరియన్ బైప్లేస్ క్యాథ్ ల్యాబ్ సిస్టం సేవలనున అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. దీని కోసం రూ.11 కోట్లు ఖర్చు చేశామన్నారు. గుండె సంబంధజత వ్యాధులకు వారంలో ఐదు రోజులు ఓపీ ఉంటుందని తెలిపారు. శస్త్రచికిత్సలకు బుధవారం ప్రత్యేక ఓపి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇకపై కార్డియాక్,న్యూరో వాస్క్యులర్ చికిత్స కోసం రోగులు దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంటెంట్ ఏఆర్ నగరాజ్,వైద్యులు అమ్రిత గణేష్,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి దృష్టికి పంచాయితీరాజ్ సమస్యలు

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని ఏపీ పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ తెలిపారు.,సీఎం పంచాయతీరాజ్ వ్యవస్థను అత్యంత శక్తివంతంగా రూపొందించాలనే కృతనిశ్చయంతో సీఎం చంద్రబాబు ఉన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి 'పల్లె పండుగ' పేరుతో రూ.వేల కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఉపాధి హామీ పథకం క్రింద చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1160 కోట్లు విడుదల చేసి సర్పంచులు,ఎంపీటీసి సభ్యులకు గౌరవ వేతనం కోరుతూ సిఎంకు వినతిపత్రం అందచేసినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగ స్పందించారని రాజేంద్ర ప్రసాద్ వెల్లడించారు.

# అందరూ సుఖసంతోషాలతో ఉండాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** తొలి ఏకాదశి పర్వదినం సందర్భగా తెలుగు ప్రజలందరికి ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. తొలి పండుగగా భావించే ఈ తొలి ఏకాదశి సందర్భంగా విష్ణుమూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని సిఎం ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు పడి,పాడి పంటలతో రాష్ట్రం శోభిల్లాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఆషాఢ మాసంలో వచ్చే మొదటి ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. ఈ ఏకాదశి నుండి పండుగలన్నీ ప్రారంభమవుతాయని మంత్రి లోకేష్ గుర్తు చేశారు. శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్ళే రోజు అని, ఈ ఆషాఢ శుద్ధ ఏకాదశిని ప్రజలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. శ్రీ మహావిష్ణువు దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

# తొలి ఏకాదశికి భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. ఉండ్రాజవరంలో కొలువైన వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తొలి ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే సర్వశుభాలు కలుగుతాయని,అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం పాలకవర్గం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణం లోని శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన టీచర్లు: మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జులై 6,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన టీచర్లకు ఏపీ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 'ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చదివిస్తున్న టీచర్లకు అభినందనలు.ప్రైవేటు విద్యా సంస్థల కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేద్దాం.పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు మధుబాబు, రాజేంద్ర ప్రసాద్, కరుణాకర్‌రావుకు 'హేట్సాఫ్' అని తెలిపారు.

# పోలీసుల నిర్లక్ష్యంతోనే వ్యక్తి హత్య: సిఐని నిలదీసిన మృతుని బంధువులు

**రాజంపేట, జూలై6 ప్రభాతవార్త:** పోలీసుల నిర్లక్ష్యంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు దారి తీసింది. వివాహేతర సంబంధం వ్యవహారంలో న్యాయం చేయాలని సిఐ ని ఆశ్రయిస్తే బాధితుల పక్షాన నిలవకుండా ఎగతాళి చేశారు. నిందితున్ని పట్టించినా పట్టించుకోలేదు. దీంతో అవమానభారంతో ఆ వ్యక్తి రైలు కింద పడి దుర్మరణం చెందాడు. దీంతో ఆగ్రహించిన మృతుని బంధువులు కడప రేణిగుంట జాతీయ రహదారిలోని ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ వద్ద మృదేహంతో బైఠాయించి ఆందోళన నిర్వహించారు. వివరాలలోకి వెళితే ఈనెల 3 రాత్రి ఒంటిమిట్ట మండలం రాచపల్లి గ్రామానికి ఓ మహిళతో సీతాపురం గ్రామానికి చెందిన ఖాదర్బాషా అనే వ్యక్తి అక్రమ సంబంధం కలిగి ఉండగా మూడో తేదీ రాత్రి గ్రామస్తులు, పీరమ్మ భర్త, కుమారుడు ఖాదర్బాషాను పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై ఒంటిమిట్ట సీఐ బాబును న్యాయం చేయాలని ఆశ్రయించారు. స్పందించకుండా బాధితులను ఎగతాళిగా మాట్లాడారు. ఫిర్యాదు పై ఏమాత్రం స్పందించకుండా లెక్కలేని తనంతో బాధితులను తిట్టడంతో, వీరమ్మ భర్త శనివారం ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవడంతో ఆదివారం సంఘటన బయటపడింది. తమ ఫిర్యాదు పై సీఐ ఎలాంటి చర్య తీసుకోలేదని చర్య తీసుకుని అంటే తన తండ్రి ఆత్మహత్య చేసుకునేవాడు కాదని పీరమ్మ కుమారుడు ఆదివారం ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ ఎదుట తన తండ్రి శవంతో నేషనల్ హైవే ధర్నాకు దిగడం జరిగింది. సీఐని బాధితులు నిలదీశారు. మృతదేహంతో పోలీస్ స్టేషన్ ఎదుటే ఆందోళన చేశారు. దీంతో దిగివ చ్చిన ఒంటిమిట్ట



సీఐ ఆత్మహత్యకు కారణమైన ఖాదర్బాషాను అరెస్ట్ చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 07 - జూలై - 2025




# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలంలో మల్లేపల్లి నీలకుండీల పేట రామాలయం వద్ద నుండి కూటమి ప్రభుత్వం ప్రతిషాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని కూటమి పార్టీల శ్రేణులతో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని, చేయవలసిన అభివృద్ధి, వారి సమస్యల మీద ప్రజాభిప్రాయ సేకరణ చేసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సంవత్సరం కాలం లో అవ్వలకు తాతలకు, దివ్యాంగులకు పింఛన్ పెంచి అందించామని,మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తుందని, నిరుద్యోగులకు డిఎస్సి ప్రకటించామని, తల్లికి వందనంతో ప్రతి బిడ్డకు 13 వేల రూపాయలు అందిస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో కలిపి అన్నదాత సుఖీభవ అందిస్తామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమా వివరాలను ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహన్ రావు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, సుంకవిల్లి రాజు,దిడ్డి శ్రీను, సర్పంచ్ గంగరాజు, తెలగ రెడ్డి భద్ర రావు, తెలగరెడ్డి ప్రకాష్ రావు,చింతపల్లి భద్రరావు, రామకృష్ణ, కొల్లు త్రిమూర్తులు, కలిమి శ్రీను, తలారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యంతో పాటు ఆదాయం : సర్పంచి వెంకటలక్ష్మి



**అంబాజీపేట , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

సేంద్రీయ వ్యవసాయంతో ఆరోగ్యంతో పాటు ఆదాయం సమకూరుతుందని ముక్కామల గ్రామ సర్పంచి బండారు వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని ముక్కామల గ్రామంలో సేంద్రియ వ్యవసాయంలో భాగంగా తమ రెండున్నర ఎకరాల కొబ్బరి తోటలో అంతర పంటగా బూడిద గుమ్మడి పాదు పెట్టామన్నారు. ప్రకృతి వ్యవసాయం డిపార్ట్మెంట్ వారు అందించిన విత్తనాలను కొబ్బరి తోటలో నాటామని, చిన్న మొక్కలుగా ఉన్నప్పుడు డిపార్ట్మెంట్ వారు అందించిన నీమాస్త్రం కషాయంను పిచికారి చేయించామన్నారు. ఈ ఏడాది మార్చి నెలలో విత్తనం నాటామని నాలుగు నెలలకు సుమారు 6 టన్నులు బూడిద గుమ్మడికాయలు దిగబడి వచ్చిందని సర్పంచి తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఎంటి జనుపల్లి నాగవేణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన బూడిద గుమ్మడికాయలు కేరళ రాష్ట్రం ఎగుమతి అవుతుందని, వీటి ద్వారా జ్యూస్, స్వీట్స్ తయారు చేస్తారన్నారు. బూడిద గుమ్మడికాయ రసంతో క్యాన్సర్, షుగర్ వ్యాధుల నయం అవటంతో పాటు బిపి లెవెల్స్ సమాంతరంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయ ప్రేమికులు సేంద్రియ సాగు చేపట్టేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బండారు మల్లిబాబు,బొక్కా శ్రీనివాస్, ఎడ్ల వెంకటేశ్వరరావు, మాస్టర్ ట్రైనర్ నాగమణి,దుర్గ సత్యశ్యామల లక్ష్మీ, దుర్గాభవాని, సత్యవాణి, మణి, మల్లేశ్వరి, కనకలక్ష్మి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన ట్రస్ట్ కు విరాళం

**ఆత్రేయపురం , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

పురాతన పుణ్యక్షేత్రం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామివారి ఆలయానికి తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాదాలను స్వీకరించారు. విశాఖపట్నం చెందిన పూసపాటి ఈశ్వర వర్మ, రాణి దంపతులు శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.5,116 వేలు మరియు పెద్దాపురం చెందిన కమిడి వెంకట సత్యనారాయణ వెంకటరమణ దంపతులు రూ.5,116 వేలు విరాళంగా అందించారు వీరికి. ఆలయ అర్చకులు,




వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి,సీనియర్ అసిస్టెంట్ మేడిద శ్రీను, శ్రీ స్వామి వారి చిత్రపటం,ప్రసాదాలు అందజేశారు.

# చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కు మణి కర్ణిక టీమ్ సభ్యులు రక్తదానం



**జగ్గంపేట , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేటకు చెందిన మణికర్ణిక టీమ్ సభ్యులు 13 మంది హైదరాబాద్ కు వెళ్లి చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేశారు. ఆదివారం మేడిది సుబ్బయ్య ట్రస్టు ద్వారా మెగా బ్లడ్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మణికర్ణిక యువజన సంఘం వ్యవస్థాపకులు గున్నాబత్తుల అనూష మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ను ప్రారంభించి ఎంతో మందికి ప్రాణాదతలు అయ్యారన్నారు. రక్తం కోసం ప్రాణా పాయ స్థితిలో ఉన్నవారిని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తం అందించడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగా మెడిది సుబ్బయ్య ట్రస్టు ద్వారా బ్లడ్ క్యాంప్ నిర్వహించి మాకు ఈ అవకాశం కల్పించి నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనం తరం రాష్ట్ర చిరంజీవి యూత్ ప్రెసిడెంట్ స్వామి నాయు డు సంఘము చేసే సేవా కార్యక్రమాలను అభినం దించా రు, మేడిద సుబ్బయ్య ట్రస్ట్ చైర్మన్ జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు శ్రీని వాస్, చిక్కాల మణికంఠ, వీరబాబు, స్వామి, వంశీ, అనిల్, ప్రసాద్, మణి,అర్జున్ తదిరదులు పాల్గొన్నారు.


# కర్బలా అమర వీరులకు ఘన నివాళి

**మామిడికుదురు , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

ఇరాక్ లోని కర్బలా పుణ్య భూమిలో వీరమరణం పొందిన అమర వీరులకు మామిడికుదురు మండలం లోని ముస్లింలు ఆదివారం ఘనంగా నివాళర్పించారు.మొహర్రం ఆఖరి రోజు షహాదత్ సందర్భంగా నగరం,మామిడికుదురు గ్రామాల్లో ఉన్న 41 పంజాల నుంచి పీర్లను, గుమ్మటాలను తీసి రక్తం చిందించేలా మాతం చేస్తూ నగరం పంజేషా వరకు వెళ్లారు.అక్కడ షహాదత్ మజ్లిస్ జరిగింది.ఈమజ్లిస్ లో మౌలానా సయ్యద్ మొహమ్మద్ అలీ జాఫరీ కర్బలా లో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ తో పాటు కుటుంబ సభ్యులు 72 మంది వీర మరణం పొందిన సంఘట నలను భక్తులకు వివరించారు. భక్తులు కన్నీటి పర్యంత మయ్యారు. అనంతరం పీర్లను, గుమ్మటాలను మార్కెట్ యార్డు ప్రక్కన ఉన్న పీర్ల చెరువు వద్దకు తీసుకుని వెళ్లి శాంత పరిచారు. సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది భక్తులతో నగరం గ్రామం కిటకిట లాడింది. నగరం పిహెచ్ సి ఆధ్వర్యంలో సిబ్బంది వైద్య సేవలను అందించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగరం ఎస్.ఐ.ఏ .చైతన్య కమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



పి.గన్నవరం ఎమ్మెలే గిడ్డి సత్యనారాయణ, వైఎస్ ఆర్సిపి కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస రావు లు పీర్లను, గుమ్మటాలను దర్శించుకున్నారు.



# కత్తిపూడి లో చోరీ వెండి నగదు అపహరణ

**శంఖవరం , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

మండలంలోని కత్తిపూడిలో శనివారం అర్ధరాత్రి చోరీ సంఘటన చోటుచేసుకుంది సంఘటన ప్రాంతాన్ని ప్రతిపాడు సిఐ అన్నవరం ఎస్సై లు సందర్శించారు దీనికి సంబంధించి అన్నవరం పోలీసులు బాధితులు వివరాల ప్రకారం కత్తిపూడి గ్రామంలో శనివారం అర్ధరాత్రి రౌత్ శివ స్వగృహంలో ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో నగదు వెండి అపహరణ చేశారు బాధితుడు నానమ్మ మృతి చెందడంతో సోదరుని స్వగృహములో ఉండడంతో ఫిర్యాదు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దుండగులు ఈ అపహరణకు పాల్పడ్డారు సంఘటన ప్రాంతాన్ని ప్రతిపాడు సిఐ సూర్య అప్పారావు అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు పరిశీలించారు సమీప ప్రాంతంలో గల సిసి ఫుటేజ్ ఆధారంగా దుండగులు రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చి చోరీకి పాల్పడ్డారని పోలీసులు భావిస్తున్నారు 50 తులాల వెండి నగదు టీవీ చోరీకి గురైనట్టు బాధితుడు ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

## చంద్రన్న ఆశయాలు ఇంటింటికి తీసుకువెళ్లాలి..స్వర్ణాంధ్ర విజన్ 2047 అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సత్య ప్రభ

**ప్రత్తిపాడు , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

మండలంలో ఒమ్మంగి గ్రామంలో స్వర్ణాంధ్ర,-2047 సాధనలో భాగంగా నియోజక వర్గ యాక్షన్ ప్లాన్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 2047 నాటికి 15 శాతం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా నియోజక వర్గాల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారు.ఈ యాక్షన్ ప్లాన్ కమిటీ కి ఎమ్మెల్యే చైర్ పర్సన్ గా ,వైస్ చైర్మన్ గా నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మరియు ఎంపీడీవోలు లు ఇతర ఉద్యోగులు కమిటీ సభ్యులుగా ఉ ంటారు.నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కి, నియోజక వర్గ ప్రగతికి, నియోజకవర్గ ప్రజల తలసరి ఆదా యం పెరిగేలా ఈ కమిటీ ప్రణాళికలు రూపొందిం చవలసి ఉంది.ఈ సందర్భంగా నియోజకవర్గ




ప్రగతికి కూటమి సభ్యులు అనేక సూచనలు చేశారు. భవిష్యత్తు లో అమలు చేయవలసిన ప్రణాళికల గురించి, నియోజకవర్గ యాక్షన్ కమిటీ సభ్యులు వివరించారు.ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయడం సంతోషమని, నియోజకవర్గ అభివృద్ధికి ఇది తొలిమెట్టుగా భావించవచ్చని అన్నారు.నియోజకవర్గ సమస్యలు వాటి పరిష్కార మార్గాలు భవిష్యత్తులో నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా రూపొందించేందుకు అధికారులు నాయకులతో అనుసంధానమై పనిచేయాలని పిలుపునిచ్చారు.. అధికారులు నియోజవర్గ సమస్యలపై నిరంతర పరిశ్రమ ద్వారా మాత్రమే అవగాహన కల్పించుకోగలరని అన్నారు...

త్రాగినీరు, సాగునీరు, విద్య వైద్యం వంటి వ్యవస్థలకు మెరుగైన ప్రణాళికల అవసరమని ఎమ్మెల్యే సత్య ప్రభ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు నియోజకవర్గంలోని వివిధ సమస్యలపై వినతి పత్రాల రూపంలో వారి ఆలోచనలను ఎమ్మెల్యేకు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు యాళ్ళ జగదీష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణిరామారావు, ఎన్డీఏ కూటమి నాయకులు మేడిశెట్టి బాబి,బదిరెడ్డి గోపి తదితర నాయకులు నియోజవర్గ అధికారులు పాల్గొన్నారు.

### శ్రీ భావనారాయణ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**కాకినాడ రూరల్ , జులై 06 , ( ప్రభాతవార్త ) :**



సర్పవరం గ్రామం లోని శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావ నారా యణ స్వామి ఆలయా నికి తోలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఆదివారం భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆలయ కార్య నిర్వహణ అధికారి తలాటం సూర్యనారాయణ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారికి విశిష్టమైన రోజు ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.


### జి మేడపాడు లో తొలి ఏకాదశి వేడుకలు




**సామర్లకోట , జులై 06 , ( ప్రభాతవార్త )**

సామర్లకోట మండలం జి మేడపాడు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా ఉదయం 4 గంటల నుండి తులసీదళాలతో విశేష పూజ జరిగింది. సాయం త్రం నాలుగు గంటలకు హరే శ్రీనివాస భజన బృందం పర్యవేక్షణలో పటాని వెంకన్న దంపతుల సహకారంతో స్వామివారి మెట్ట వీధుల్లో ఊరేగిం పు నిర్వహించారు పంచహారతి నక్షత్ర హారతి వేద ఆశీర్వచనములతో పూజలు జరిగాయని పూజారి సిహెచ్ సుధీర్ శర్మ తెలిపారు.

### సామర్లకోట భీమేశ్వర ఆలయంలో తొలి ఏకాదశి పూజలు



**సామర్లకోట , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

తొలి ఏకదశి మహ పర్వదినం సంద ర్భ ముగా పంచా రామ క్షేత్రమైన శ్రీ చాళుక్య కుమారా రామ భీమేశ్వర దేవస్థానములో గల శ్రీమహా విష్ణువు, లక్ష్మీదేవి అమ్మవారికి ఆదివారం ఉదయం 8.00 గం.ల నుండి దేవస్థానం అర్చకులు మరియు వేద పండితులచే శ్రీస్వామి, అమ్మవారికి అభిషేకములు అనంతరం విశిష్ట అలంకరణ నిర్వహించడం జరిగినది. సదరు కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, వేదపండితులు, ఆలయ మాజీ చైర్మన్ శ్రీ కంటే జగదీష్ మోహన్ (బాబు) , సామర్లకోట పుర ప్రముఖులు భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే గిడ్డి

**అంబాజీపేట , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

స్వతంత్ర సమరయోధుడు, దేశ తొలి ఉప ప్రధాని, సమ సమాజ స్థాపనకు కృషి చేసిన కృషీవలుడు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని అంబాజీపేట మండలంలో ఆదివారం నిర్వహించారు. స్థానిక బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పూలమాలలు వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ చరిత్రలో ఓ చిరస్మరణీయ నాయకుడని, అణగారిన వర్గాల హక్కుల కోసం, సమానత్వం కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం పోరాడారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, కేంద్ర మంత్రిగా, ఉపప్రధానిగా భారతదేశ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించాని, ప్రజాస్వామ్యంలో సామాజిక సమానత్వం, సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ఆయన ఆశయాలను అనుసరించడం అత్యంత అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తొత్తరమూడి గోవిందు, ఈ ఎమ్మార్పీఎస్ నాయకులు ఉందుర్తి నాగబాబు, దిగిమర్తి చిట్టిబాబు,పెదపూడి శ్రీనివాసరావు,కముజు చిరంజీవి, నేదునూరి పెద్దిరాజు, నేదునూరి రాజకుమార్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, నాయకులు శిరిగినిడి వెంకటేశ్వర రావు, పీకే రావు, గణపతి వీర రాఘవులు, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, నాగాబత్తుల సుబ్బారావు, సుంకర నాయుడు, దొమ్మేటి సాయికృష్ణ, అరిగెల సూరిబాబు, మైలా ఆనందరావు, కొర్లపాటి ఢిల్లీ, మట్టపర్తి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు ప్రచార వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గండేపల్లి క్లస్టర్ ఇంచార్జ్, మురారి గ్రామ ఉ పసర్పంచ్ జాస్తి వసంత్ నూతనంగా తయారు చేయించిన ప్రభుత్వ ఏడాది సుపరిపాలన తొలి అడుగు ప్రచార రథాన్ని ఆదివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ సంవత్సరకాలంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని జూడెట్ల బండిలో సమాన స్థాయిలో ముందుకు నడిపిస్తూ తరుణంలో ప్రజలకు తెలియజేయాలని సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని తీసుకుని ఈనెల రెండో తేదీ నుండి 30 తేదీ వరకు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా గడిచిన నాలుగు రోజుల్లోనూ 3,000 మందిని స్వయంగా కలిశామని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు, పార్టీ అధ్యక్షులు, నేను అందరం కలిసి గ్రామాల్లో తిరుగుతూ అందర్నీ కలుస్తూ వారి అభిప్రాయాలు తీసుకుంటున్నామని ఈ సుపరిపాలన కొనసాగించడానికి భవిష్యత్తులో ఏం చేయాలి అనే అంశాన్ని ప్రణాళికలు వేసుకుంటున్నామని ఈ మంచి కార్యక్రమం వల్ల పార్టీకి, ప్రభుత్వానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని ఎంత మంచి కార్యక్రమాన్ని రూపొందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, రేఖ బుల్లి రాజు, గద్దె అబ్బన్న, బస్వా చినబాబు, చింతమనేని చంటిబాబు,ఉ ఒడవల్లి బుల్లి రాజు, ఉమ్మన్ని సుబ్బారావు, చంద్రాల పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తెలసుకునే దిశగా టిడిపి నాయకులు

**కిర్లంపూడి , జులై 06 , ( ప్రభాతవార్త ) :**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ కాకినాడ టిడిపి జిల్లా అధ్యక్షు డు జ్యోతుల నవీన్ కుమార్ పర్యవేక్షణలో ఆదివారం టిడిపి శ్రేణులు సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్ర మంలో భాగంగా బూరుగుపూడి గ్రామం లో టిడిపి శ్రేణులకు ప్రజలు వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ సంక్షేమ పథకాలు అందుతున్నాయా ఏ లేదో తెలుసుకుని టిడిపి మై యాప్ లో నమోదు చేశారు. టిడిపి క్లస్టర్ ఇన్ చార్జి పాటంశెటి మురళీకృష్ణ ఆధ్యర్యంలో టిడిపి



సీనియర్ నేత లు కుంచే తాతాజీ మాజీ ఎమ్పిటిసి పాటంశెటి రవి పర్యవేక్షణలో నిర్వహించారు. ఎక్కు వగా గ్యాస్ సిలిండర్ల సొమ్ము లు పడలేదని చెప్పడంతో వాటిని నమోదు చేశారు. ఈ ఇంటింటా ప్రచారం లో ఫిషర్ మేన్ సొసైటీ అధ్యక్షుడు మూరా సత్తిబాబు కర్ణాకుల పెద్ద కాపు స్వామి పాటంశెటి కొండ్రాజులు పాటంశెటి నాగేశ్వరరావు బుజ్జి తమ్మారావు రాంబాబు బార్కుల చిన్నోడు రామిశెటి రాజు పాల్గొన్నారు.

# బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం : దాడిశెట్టి రాజా



**జగ్గంపేట , జులై 06 , ( ప్రభాతవార్త ) :** రాష్ట్రంలో ప్రజలను నమ్మించి బూటకపు హామీలు ఇచ్చి మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా అన్నారు. ఆదివారం జగ్గంపేట లోని గోకవరం రోడ్డులో ఉన్న సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తోట నరసింహం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దాడిశెట్టి రాజా పాల్గొని ప్రసంగించారు. రేపటి నుంచి గ్రామం లోని ప్రతి గడపకు తిరిగి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అందయ్య లేదా అని అడిగి తెలుసుకోవాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయమని , రాబోయే ఎన్నికల్లో తోట నరసింహం ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వైసిపి యువ నాయకులు రాంజీ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలోని ప్రస్తుత శాసనసభ్యున్ని నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు అని , తన తండ్రి తోట నరసింహం మంత్రిగా , పార్లమెంట్ సభ్యులుగా , వివిధ పదవుల్లో ఆయన పని చేశారని గుర్తు చేశారు. అనంతరం నరసింహం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా బాబు స్యూరిటీ మోసం గ్యారంటీ అనే దాని గురించి వివరించారు. కార్యక్రమం అనంతరం తోట నరసింహం పుట్టినరోజు సందర్భంగా అభిమానుల నడుమ భారీ కేకును కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు , కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఒమ్మి రఘురాం , ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు , జగ్గంపేట మండలం అధ్యక్షుడు రావుల గణేష్ రాజా , నాలుగు మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అభివృద్ధి సంక్షేమ పథకాలే లక్ష్యంగా"సుపరిపాలన": కార్మిక శాఖ మంత్రి సుభాష్

**కాకినాడ రూరల్ , జులై 06 , ( ప్రభాతవార్త )** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం సువరిపాలన కొనసాగిస్తుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఇంద్ర పాలెం గ్రామంలో చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి పాల్గొన్నారు. ప్రతి గ్రామానికి మంచి పాలన, ప్రతి ఇంటికి సంక్షేమం తీసుకెళ్లాలన్నదే చంద్రబాబు సంకల్పమని, సుపరిపాలన కార్యక్రమం ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు పేర్కొన్నారు. గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై మంత్రి సుభాష్ ను మహిళలు హారతి నిరాజనాలతో, పూల మాలలతో ఘన స్వాగతం



పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అమలు తీరుపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్, కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి లు మాట్లాడుతూ "చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం మెరుగైన పరిపాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నారన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన "సూపర్ సిక్స్" పథకాలు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గంలో విప్లవాత్మకంగా ఉంటాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి శాశ్వత భద్రత, అభివృద్ధి, ఉపాధి, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో పూర్తిస్థాయి మద్దతునిచ్చే విధంగా ఈ ఆరు పథకాలు రూపొందించబడినట్లు వివరించారు.

సూపర్ సిక్స్ పథకాల ద్వారా చంద్రబాబు ప్రతి కుటుంబ భద్రతకు ఒక శాశ్వత హామీ ఇస్తున్నారన్నారు.

ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు,లోకేష్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క్లస్టర్ కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోవ తలంపులమ్మ తల్లికి లక్ష తులసి పూజ

**- అమ్మవారిని దర్శించుకున్న కాకినాడ ఎమ్మెల్యే**
**- భారీగా తరలివచ్చిన భక్తులు**
**- ఒక్క రోజు ఆదాయం రూ 8 లక్షల50 వేలు**



**తుని ( రౌతులపూడి ) , జులై 06 , ( ప్రభాతవార్త ) :** ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన లోవ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ తలంపులమ్మ అమ్మవారి దేవస్థానం నందు జరుగుచున్న ఆషాఢ మాసోత్సవములలో ఆదివారం తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీ తలంపులమ్మ అమ్మవారికి ఆలయ వేదపండితులు మరియు అర్చకులు లక్ష తులసి పూజా కార్యక్రమం నిర్వహించారు. మూల విరాట్ వద్ద మరియు పంచలోహా విగ్రహములు వద్ద జరిగిన ఈ లక్ష తులసి పూజా కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధలతో భక్తులు తిలకించారు. ఆలయం నందు వేద ఘోషతో, పూజా కార్యక్రమ మంత్రోచ్ఛారణ లతో కలిగిన ఆధ్యాత్మిక వాతావరణనికి భక్తులు పరవశమైనారు. ఈరోజు సెలవు దినం ఆదివారం కావటంతో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధి కారి వారి పర్యవేక్షణలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగ కుండా తగు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తుల సౌకర్యములలో సహకరించిన పోలీసు సిబ్బంది, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తేటగుంట, మరియు శ్రీవారి సేవకుల వారికి కార్యనిర్వహణాధికారి వారు కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి ఆదివారం 13 వ తేదీన శ్రీ తలంపులమ్మ అమ్మవారికి సుమారు 3 టన్నుల కాయగూరలతో శాకాంబరీ అమ్మవారి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చుదురని కావున భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి శుభాశీస్సులు పొందవలసినదిగా ఈవో విశ్వనాథరాజు కోరారు. కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఆలయానికి ఒకరోజు ఆదాయం రూ 8, 50,543లు సమకూరినట్లు ఈవో తెలిపారు.



## సత్యదేవున్ని దర్శించిన దేవాదాయ కమిషనర్



**అన్నవరం , జులై 06 , ( ప్రభాతవార్త ) :** రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కోడూరి రామచంద్ర మోహన్ ఆదివారం శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామి వారి రత్నాగిరికి విచ్చేసారు. ఆలయం వద్ద ఆయనకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రధానార్చకులు పూర్ణకుంభ స్వాగతం పలుకగా, కమిషనర్ రామచంద్ర మోహన్ ప్రధానాలయంలో స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆస్థాన వేధ పండితులు మహాదాశీర్వచనం గావించి వేధాశీస్సులు అందజేయగా, ఇఓ సుబ్బారావు స్వామివారి ప్రసాదం, ఫొటో, శేష వస్త్రం అందజేశారు. కమిషనర్ కు స్వాగతం పలికిన వారిలో దేవస్థానం పిఆర్వో దామెర కృష్ణారావు, సూపరింటెండెంట్ ఎంవికె సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, పోల్నాటి లక్ష్మీ నారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, అర్చకులు, వ్రత పురోహితులు తదితరులు ఉన్నారు.

## రత్నగిరిపై వైభవంగా రధోత్సవం



**అన్నవరం , జులై 06 , ( ప్రభాతవార్త ) :** రత్నగిరి వాసుడైన శ్రీ సత్యదేవుడు అనంత లక్ష్మి దేవి సమేతంగా ఆదివారం ఆలయ ప్రాకారం చుట్టూ రధం పై ఊరేగుతూ భక్తులకు దర్శణమిచ్చారు. వివిధ పుష్పమాలికలతో ప్రత్యేకంగా అలంకరించిన రధంపై ధివ్యాభరణాలతో అలంకరించిన స్వామి, అమ్మవారిని ఆశీనులు గావించి మేళతాళాలు, వేద మంత్రోచ్చారణ నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు రధోత్సవం నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు దంపతులు రధం లాగి, రధోత్సవం లో పాల్గొన్నారు. తొలి ఏకాదశి పర్వదినం కావడంతో అత్యధిక సంఖ్యలో భక్తజనం, దేవస్థానం సిబ్బంది, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా రత్నగిరిపై భక్తజనం సందడి

**- దేవస్థానానికి రూ. 60 లక్షల ఆదాయం**



**అన్నవరం , జులై 06 , ( ప్రభాతవార్త ) :** తొలి ఏకాదశి పర్వదినం కావడంతో ఆదివారం శ్రీ సత్యదేవుని రత్నగిరికి వేలాదిగా భక్త జనం తరలి వచ్చారు. రద్దీ దృష్ట్యా స్వామి వారి వ్రతాలు, సర్వ దర్శణములు వేకువ జాము నుండీ ప్రారంభించారు.

స్వామి వారిని దర్శించుటకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. వేలాదిగా సత్యదేవుని వ్రతాలు ఆచరించారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి సుమారు 60 లక్షల రూపాయలు ఆదాయం సమకూరింది. సాయంత్రం వరకూ రద్దీ కొనసాగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇఓ వీర్ల సుబ్బారావు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

# ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా యాంటీ రాబిస్ వ్యాక్సిన్ ఆవిష్కరణ



**ప్రత్తిపాడు , జులై 06 , ( ప్రభాతవార్త ) :** ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ చేతుల మీదుగా యాంటీ రాబిస్ వ్యాక్సిన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని పెంపుడు కుక్కలతో పాటు గ్రామంలోని వీధి కుక్కలకు సైతం ఈ వ్యాక్సిన్ వేయించు కోవాలని ప్రజలకు సూచించారు. కుక్కలు మరియు కుక్క కాటు వల్ల ఇతర జీవరాసులకు కూడా రేబిస్ వ్యాధి సోకకుండా అన్ని కుక్కలకు వ్యాక్సిన్ వేయించు కోవలసినదిగా సూచించారు ఈ సందర్భంగా ప్రత్తిపాడు వెటర్నరీ ఎడి డాక్టర్ చిక్కం యోగేశ్వర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 6 వేల డోసుల వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాం అని పేర్కొన్నారు. ఎప్పుడు అవసరం వచ్చిన ఈ వ్యాక్సిన్ నియోజకవర్గం లో అన్ని పశువైద్యశాలలో అందుబాటులో ఉంతుందని అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో శంఖవరం వెటర్నరీ సహాయ సంచాలకులు డాక్టర్ మనోజ్ కుమార్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముల కన్నబాబు, పర్వత సురేష్, బద్ది రామారావు, భాస్కర్ బాబు నియోజకవర్గంలో పశుసంవర్ధక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుక

**కోనసీమ బ్యూరో , జులై 06 , ( ప్రభాతవార్త )** డా.బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ కార్యాలయం వద్ద జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అయ్యాజీవేమా, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముఖర్జీ జీవిత చరిత్ర ను



వివరించారు. ఆయన ఒక దార్శనీక దేశ భక్తుడు అన్నారు. యువతకు దిశా నిర్దేశం చేసిన నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల సత్యనారాయణ, అయ్యగారి కృష్ణ సెంటర్, డీవీఎస్ రాజు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పదవులకే వన్నెతెచ్చిన నాయకుడు కొండయ్య దొర..టిడిపి నేతలు కందుల చిట్టిబాబు,జాస్తి వసంత్



**గండేపల్లి , జులై 06 , ( ప్రభాతవార్త ) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మాజీ డైరెక్టర్, గృహ నిర్మాణ శాఖ మాజీ డైరెక్టర్ దివంగత కందుల కొండయ్య దొర ఐదో వర్ధంతి వేడుకలు గండేపల్లి మండలం జడ్ రాగంపేట కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మురారిలో గ్రామ సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్ హాజరై కొండయ్య దొర విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత కొండయ్య దొర ఏ పదవి చేసిన ఆ పదవికి వన్నెతెచ్చిన నాయకుడని మండలం లో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోర్పు సాయి తేజ, కందుల విజయ్, కందుల వినయ్, కందుల కొండయ్య చౌదరి, కందుల గోవింద చౌదరి, కంటే సురేంద్ర, ఉండవల్లి వరప్రసాద్, కురుకూరి వీర వెంకట చౌదరి, డి గోవిందు, బోండా శ్రీనుబాబు, గద్దె అబ్బన్న, చింతమనేని చంటిబాబు, ఉండవల్లి బుల్లి రాజు అధిక సంఖ్యలో కొండయ్య దొర అభిమానులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క దాడి..14 మందికి తీవ్ర గాయాలు



**కాట్రేనికోన , జులై 06 , ( ప్రభాతవార్త ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోని కాట్రేనికోన మండలం, పల్లం గ్రామంలో చోటుచేసుకున్న ఘటనలో, పిచ్చికుక్క దాడిలో ఏకంగా 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారందరినీ హుటాహుటిన అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే, పల్లం గ్రామంలో ఆదివారం ఉదయం ఒక పిచ్చికుక్క వీధుల్లో స్వైరవిహారం చేస్తూ కనిపించిన ప్రతి ఒక్కరిపై దాడికి దిగింది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవర్నీ వదలకుండా కాటు వేయడంతో గ్రామంలో హాహాకారాలు చెలరేగాయి. ఈ దాడిలో మొత్తం 22 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో కొందరికి శరీరంలోని వివిధ భాగాలపై లోతైన గాయాలు కాగా, మరికొందరికి తీవ్రమైన మానసిక ఆందోళన కలిగింది. బాధితులను వెంటనే స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు కలిసి అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కుక్కల బెడద విపరీతంగా పెరిగిందని వాటిని నియంత్రించడానికి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితులు, స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గతంలో కూడా ఇటువంటి సంఘటనలు చోటుచేసుకున్నప్పటికీ, అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. కుక్క కాటుకు గురైన బాధితులు మాట్లాడుతూ, మా ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది బయటకు వెళ్లాలంటేనే భయంగా ఉంది. అధికారులు వెంటనే స్పందించి ఈ కుక్కల బెడదను నివారించాలి అని డిమాండ్ చేశారు.

# తొలి ఏకాదశి దర్శనానికి ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**అంబాజీపేట , జులై 06 , ( ప్రభాతవార్త ) :** తొలి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని వైష్ణవాలయాలు భక్తులతో పోటెత్తాయి. అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినమున పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నరసింహాచార్యులు విశేష, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి శ్రీవారి భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే మండలంలోని పలు ఆలయాల వద్ద అమ్మవార్లు, స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఆలయాల వద్ద భక్తులకు ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో తీర్థప్రసాదములు అందజేశారు. ఆశాడశుద్ధ ఏకాదశి నుండి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు శ్రీ మహావిష్ణువు శయనించే కాలమని అంటే యోగ నిద్రలో ఉంటారని, ఆషాడ శుద్ధ ఏకాదశిని ప్రథమ ఏకాదశని, శయన ఏకాదశి అంటారని ఆలయ అర్చకులు నరసింహాచార్యులు తెలిపారు. శయన శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ఏకాదశి వరకు నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాస వ్రతం అంటారని తెలిపారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో తొలి ఏకాదశి కళ..స్వామివారి ఆదాయం, రూ 14,లక్షలు



**ఆత్రేయపురం , జులై 06 , ( ప్రభాతవార్త ) :** ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి తొలి ఏకాదశి పర్వదినం కావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కళ కళ లాడింది. ఆదివారం పండగ పర్వదినం కావడంతో ఉదయం శ్రీ స్వామివారికి ఐశ్వర్య లక్ష్మి హెూమం అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం గోపూజ బాల భోగం నివేదన పవళింపు సేవ తదితర కార్యక్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. వివిధ సేవలద్వారా రూ,14,లక్షల 17వేల 965లు వచ్చినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవనం నిర్మాణానికి వద్దిపర్రు చెందిన రావిపాటి గోవిందరావు రత్నమాల దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ. 30,001లు, అమలాపురం చెందిన యర్రమిల్లి రవికుమార్ వెంకట నాగ మీనాక్షి దంపతులు,యానాం చెందిన సలాది శ్రీనివాస్ సత్యవతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ. 50,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు. తొలి ఏకాదశి పర్వదినము పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్లను మాడ వీధులలో గరుడ వాహన సేవ, పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో భారీ సంఖ్యలో లో భక్తులు పాల్గొని స్వామివార్ని దర్శించుకొని తీర్థ ప్రసాదలు స్వీకరించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఫోన్ అందాన్ని లాగేస్తోంది !



కాల్స్, మెసేజ్‌లేమైనా వచ్చాయేమో.. బోర్ కొడుతోంది.. కాసేపు షాపింగ్ చేద్దాం.. ఫోన్ అరచేతిలోకి తీసుకోవడానికి కారణాలెన్నో. అవసరం దగ్గర్నుంచి ఎంటర్‌టైన్‌మెంట్ దాకా ఏది కావాలన్నా గుర్తొచ్చేది అదే! అందుకే అరచేతిని వీడని ఆభరణమైపోయింది. సమయం గడుస్తోందని మురిసిపోతున్నాం కానీ.. అది అందాన్ని లాగేస్తోందని తెలుసా? సూర్యుడి నుంచి వచ్చే అతి నీలలోహిత (యూవి) కిరణాలు చర్మానికి హాని చేస్తాయని తెలుసుగా? ఫోన్ నుంచి వచ్చే హై ఎనర్జీ విజిబుల్ లైట్.. అదేనండి నీలికాంతి కూడా మనకు నష్టం కలిగించేదే. నిజానికి యూవి కిరణాలకంటే ఈ కాంతి ఎక్కువగా చర్మలోతుల్లోకి చొచ్చుకొని పోగలదు అంతేనా.. చర్మకణాలతోపాటు సాగే గుణానికి కారణమైన కొలాజెన్‌నీ దెబ్బతీసి, త్వరగా వృద్ధాప్యఛాయలు వచ్చేలా చేస్తుంది. కొందరిలో బుగ్గలు, ముక్కు మీద నల్లని మచ్చలు వస్తాయి. హార్మోనుల్లో అసమతుల్యత, ఎండలో తిరగడం కారణాలు వెతుక్కుంటాం కానీ.. అతిగా ఫోన్ చూడటం వల్ల కూడా మెలనిన్ ఉత్పత్తి పెరిగి ఈ పిగ్మెంటేషన్ ఏర్పడుతుంది. అంతేకాదు.. చర్మం పొడిబారి చిట్లినట్లుగా అవుతుంది. దీంతో యాక్నే, ఎగ్జిమా వంటివి రావడానికీ దారితీస్తుంది. ఇప్పుడు పనులన్నీ ఫోన్‌తోనే. దాన్ని మానేయడం కష్టమంటారా? అయితే..

రెండుపూటలా ముఖాన్ని శుభ్రం చేయడం, మాయిశ్చరైజర్ రాయడం తప్పనిసరి చేసుకోండి. వాడే క్రీముల్లో విటమిన్ సి, ఇ, నియాసినమైడ్ వంటి యాంటీఆకినసడెంట్లు ఉండేలా చూసుకోండి. ఇంకా యూవిఏ, యూవిబిలతోపాటు నీలికాంతి నుంచి రక్షణనిచ్చే బ్రాడ్‌స్పెక్ట్రమ్ సన్‌స్క్రీన్‌ని మీ స్కిన్‌కేర్ రొటీన్‌లో తప్పక భాగం చేసుకోండి. దానిలో జింక్ ఆక్సైడ్, టైటానియం డయాక్సైడ్, ఐరన్ ఆక్సైడ్స్ వంటివి ఉంటే మేలు.

ఫోన్ చేతిలోకి తీసుకున్న ప్రిసారీ సమయాన్ని చూసుకోండి. 20 నిమిషాలు అవుతోంది అనిపించగానే పక్కన పెట్టండి. వీలుంటే కాస్త దూరాన ఉన్న వస్తువును తదేకంగా చూస్తే మేలు. చర్మంతోపాటుకళ్లకీ హాని తగ్గుతుంది. . స్క్రీన్ ప్రొటెక్టర్ వేశారా? పొరపాటున ఫోన్ చేజారితే తెర పగిలిపోకుండా ఉంటుంది అన్నది చాలమంది ఉద్దేశం. కానీ ఇది నీలికాంతి ప్రభావాన్ని తగ్గించడంలోనూ సాయపడుతుంది. కాబట్టి, గంటలకొద్దీ సిస్టమ్ ముందు పనిచేసేవారైతే వాటికీ స్క్రీన్ ప్రొటెక్టర్లను వేయడం మంచిది. ఇంకా తెరల నుంచి గుర్తుంఉకుని మరీ తరచూ విరామ తీసుకోవాలి. అప్పుడే అందం పదిలంగా ఉంటుంది మరి. ▢

# అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు



**ఒసారి నడక అసాధ్యమన్నారు. మరోసారి బతకడమే కష్టమన్నారు వైద్యులు. రెండుసార్లూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు 51 ఏళ్ల యార్లగడ్డ గీతా శ్రీకాంత్. యోగాతో తనకిదెలా సాధ్యమైందో తెలుసుకుందాం..**

కావిడ్ రెండో దశ.. శ్వాసనాళాలు 90 దెబ్బతిన్నాయి. బతకడం కష్టమన్నారు వైద్యులు. హైఫ్లో ఆక్సిజన్ అందించారు. దీనికితోడు ఐసీయూలో రోజూ నా పక్క బెడ్లమీద వాళ్లు చనిపోయేవారు. అలా చనిపోయిన 30 మంది యువతులూ ఉన్నారు. ఎంతో ధైర్యం కూడగట్టుకుని, మృత్యు ఒడి నుంచి బయట పడటానికి యోగా, ధ్యానం సాయపడింది. జల యోగాలో ఊపిరితిత్తుల్లో గాలిని నింపి ఉంచే పద్ధతి వల్లే బతకగలిగారు అనిపించింది. చావు అంచుల దాకా వెళ్లొచ్చా కదా! అందుకే ఇతరులకు సాయపడాలనుకున్నా, వీడియోకాల్ ద్వారా కౌన్సిలింగ్, ధ్యానంలో శిక్షణ ఇచ్చి మరికొందరిలోనూ ధైర్యాన్ని నింపా ఇదే కాదు, 15 ఏళ్ల క్రితం ఇంట్లో జారిపడినప్పుడు వెన్నుపూస దెబ్బతిని, డిస్కు విరిగాయి. శస్త్రచికిత్స చేసినా నడవడం కష్టమవుతుంది. వైద్యులు. దాదాపు 3 నెలలు మంచమ్మీదే ఉన్నా. అప్పుడూ ధ్యానమే మనో ధైర్యాన్నిచ్చింది.

మాది విశాఖపట్నం దూరవిద్యలో డిగ్రీ గీతంలో ఎంబీఏ పూర్తిచేశా. శ్రీకాకుళం గిరిజన గ్రామాల్లో మహిళల పరిస్థితిపై పరిశోధన చేసి డాక్టరేటుని సాధించారు. వ్యాపార రంగంలోనూ రాణిస్తున్నా. ఇప్పటికీ ఒత్తిడి నుంచి నాకు యోగానే, మోదీ యోగా గురించి మొదటిసారి పిలుపు ఇచ్చినప్పుడు... దీన్ని నీటిలో ఎందుకు ప్రయత్నించకూడదు అన్న ఆలోచన వచ్చింది. జలయోగా గురించి తెలుసుకుని మూణ్నెళ్లు సాధన చేశా. అప్పుడు నా బరువు 100 కేజీలు. అయినా ధైర్యంగా ప్రయత్నించా. మొదట్లో అయిదారు ఆసనాలే వేయగలిగారు, ఇప్పుడు 30కి పైగా ఆసనాలను గంటలో వేయగలను.. నడి సంద్రంలో లైఫ్ జాకెట్ లేకపోయినా గంటపాటు ఉండిపోగలను. గాలిని ఊపిరితిత్తుల్లో నింపి ఉంచగల సామర్థ్యంతోనే ఇది సాధ్యమవుతుంది. దీన్ని ప్లావని ప్రాణాయామం అంటారు. ఇదంత సులభమేమీ కాదు. సాధనతోనే సాధ్యమవుతోంది. కృష్ణా, గోదావరి, గంగా, త్రివేణి సంగమాల్లో జలాసనాలు వేశా. కొందరు నీటిలో ఆసనాలు వేసేటప్పుడు ఏం మాట్లాడలేరు. నేను కథలు కూడా చెప్పగలను. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ అపెక్స్ బాడీ మెంబర్‌గా 200 మంది మాస్టర్ ట్రైనర్లు, 1500 మంది వాలంటీర్లకు యోగాలో శిక్షణ ఇస్తున్నారు.

గీతా శ్రీకాంత్ పౌండేషన్ ద్వారా యువత, మహిళల్లో వ్యాపారాభివృద్ధికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు జలయోగ సాధనకి వయసు, బరువుతో సంబంధం లేదు. నా బరువు 90 పేజీలు అయినా. చేయగలుగుతున్నా రాయపోతే ఈత తెలిసుండాలి. ప్రధాని, ఏపీ సీఎం ప్రకార్డులు తాజాగా గంటపాటు జలయోగ వేశానికి స్థానికులతోపాటు జిల్లా కలెక్టర్ నుంచీ ప్రశంసలు అందుకోవడం మర్చిపోలేను. ▢



# నూనె పీల్చని జొన్న మురుకులు



మురుకులు ఎంతో మంది ఎన్నోరకాలుగా చేస్తారు. బియ్యప్పిండి, మినప్పిండి, పెసర పిండి.. ఇలా చాలా వైరైటీలు ఉన్నాయి. వేటికవే బాగుంటాయి. జొన్నపిండి ఇంకా మంచిది కదా అని..నేనలా ప్రయత్నించి చూశాను. చక్కగా కదిరాయి. చాలా సులువు కూడా. ఎలా చేయలంటే జొన్న పిండిలో నువ్వులు, వేరుశనగ పొడి, వాము, పచ్చిమర్చి ముద్ద, ఉప్పు, రెండు చెంచాల వెన్న వేసి.. కొన్ని నీళ్లతో పిండి కలిపి..కాగుతున్న నూనెలో మురుకులు ఒత్తుకవోఆలి.ఇవి రుచిగానూ ఉంటాయి. నూనె కూడా ఎక్కువ పీల్చవు. మూడు కప్పుల జొన్నపిండికి అర కప్పు నువ్వులు, ఒక కప్పు వేరుశన గుళ్ళ, ఒక టేబుల్ స్పూన్ వాము, మూడు పచ్చిమిర్చి అవసరమౌతాయి. వేరుశనగ గుళ్లను వేయించి పొట్టు తీసి, గ్రైండ్ చేయాలి. పిల్లలు చిప్స్ లాంటి స్నాక్స్ తింటే వాటిల్లో ఉండే ప్రిజర్వేటివ్స్ వల్ల జబ్బులపాలవుతారు. ఇలాంటి చిరుతిళ్లు పెడితే ఆరోగ్యంగా, పుష్టిగా ఉంటారు. ముఖ్యంగా దయాబెటిస్‌తో బాధపడేవారికి ఇవెంతో ఉపశమనం కలిగిస్తాయి. మా పిల్లలూ, మనవరాళ్లే కాదు. వాళ్ల స్నేహితులు కూడా నేను చేసేఇలాంటి చిరుతిళ్ల ఇంకా కావాలంటూ ఇష్టంగా తింటుంటే. నేను కూడా సంతోషంగా మళ్లీ మళ్లీ చేస్తుంటాను. ఈ జొన్నమురుకులు మీరూ ఒకసారి చేసి చూడండి. ▢

# వీటిని ఓవెన్‌లో వేడి చేయొద్దు !

మిగిలిన పదార్థాలు నిలవ చేసుకోవ డానికి ఫ్రిజ్.. వాటిని తిరిగి వేడి చేసుకోవడానికి అవెన్ ఉన్నాయి. కానీ కొన్నిటిని ఓవెన్‌లో వేడి చేయొద్దని ఆహార నిపుణులు హెచ్చరిస్తున్నారు అవేమిటంటే



పుట్టగొడుగులను (మాష్రూమ్స్) తిరిగి వేడి చేస్తే అందులో ఉన్న పోషకాలు నశించడమే కాదు ఇన్ఫెక్షన్లు కలిగిస్తాయి. ఉడికించిన కోడిగుడ్లు, చిల్లీ పెప్పర్స్, బ్రొకోలి, అవెన్‌లో వేడిచేస్తే అవి హానికరంగా తయారవుతాయి. అన్నం మిగిలితే.. రెండోరోజు అలాగే తినొచ్చు. అవెన్‌లో వేడి చేస్తే మాత్రం విషతుల్యమౌతుంది.

నైట్రేట్లు విస్తారంగా ఉన్న బీట్‌రూట్, క్యారెట్, బచ్చలికూర లాంటివి అవెన్‌లో వేడి చేయకూడదు.

ల ఉద్యోగినులు చనుబాలు భద్రం చేసి, బిడ్డకు ఆకలేసినప్పుడు తాగించే ఏర్పాటు చేస్తున్నారు. ఆ పాలు అవెన్‌లో వేడి చేయడం మంచిది కాదు. అవసరానినన బట్టి వేడినీళ్ల గిన్నెలో పాలపాత్రను ఉంచి గోరువెచ్చగా చేయొచ్చు. ఫ్రిజ్‌లో ఉంచిన పండ్లు చల్లగా ఉన్నాయని కొన్ని క్షణాలు కూడా అవెన్‌లో వేడి చేయకూడదు.

. కాఫీ వెంటనే తాగాలి. చల్లారిందని వేడి చేయకూడదు.

ఉడికించిన బంగాళదుంపలు, ప్రాసెస్ చేసిన మాంసం, ఓవెన్‌లో వేడి చేయకూడదు. ▢

# భాషా నైపుణ్యాలు కీలకం

పిల్లల ఎదుగుదలలో భాషా నైపుణ్యాలు చాలా కీలకం. అందుకోసం



వారికి బొమ్మల పుస్తకాలు చూపిస్తూ ఉంటాం. అయితే వాటినే పదేపదే చూడాలంటే పిల్లలకు బోర్ కొట్టొచ్చు. అందుకు ప్రత్యామ్నాయంగా గతంలో మనకు జరిగిన సంఘటనలను సున్నితంగా వారితో పంచుకోమంటున్నారు పరిశోధకులు. అలా చేస్తే ప్రీస్కూల్ పిల్లల భాషా నైపు ణ్యాలు పెరుగుతా యని ఫ్లోరిడా అట్లాంటిక్ యూని వర్సిటీ చేసిన అధ్యయ నంలో తేలింది. కొంతమంది తల్లిదంనరడులకూ, 3-5 ఏళ్ల పిల్లలకూ మూడు రకాల యాక్టివిటీలను ఇచ్చారు. బొమ్మల పుస్తకాలు, లెగో బ్రిక్స్, గతంలో జరిగిన విషయాల గురించి మాట్లాడటం.. వంటి యాక్టివిటీలు ఇచ్చారు. బొమ్మల పుసనతకాలు చూపిస్తూ మాట్లాడితే వచ్చేలాంటి ప్రయోజనాలే, గతంలో జరిగిన విషయాలను చర్చించి నప్పుడూ వచ్చాయట. అమ్మ, నాన్న ఇద్దరిలో ఎవరు మాట్లాడినా ఫలితాల్లో తేడా లేదట. అందుకే పిల్లలతో కేవలం సమయం గడపడమే కాదు, దాన్ని ఎంత నాణ్యంగా గడుపుతున్నామన్నదీ ముఖ్యమే అంటున్నారు పరిశోధకులు. అందుకే పిల్లలను నిద్రపుచ్చేట ప్పుడో లేదా మీకు కుదరిన సమయంలో గతంలో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడుతుంటే వాళ్లలో భాషా నైపుణ్యాలు పెరగటమే కాదు ఊహాశక్తి పెరుగు తుంట. ▢

# సిసింద్రీల కళ్లకు విందు

అరటి, అనాస, యాపిల్, మామిడి, కమలా, ద్రాక్ష, కివీ, స్ట్రాబెర్రీ.. పండ్ల పేర్లు చెబితేనే నోరూరడం సహజం. వీటిని చక్కటి ఆకృతుల్లో ముక్కలు కోసి.. అంతకంటే అందంగా పళ్లేల్లో పేర్చితే ఇంకా బాగుంటుంది కదా! మన సిసింద్రీల కోసం ఇలా చేస్తే నాలుక్కే కాదు కళ్లకు విందే మరి.

















## చెలి చిట్కా

భోజనం చేసిన తర్వాత ఒక పచ్చి క్యారెట్ తినడంవలన నోటి నుంచి దుర్వాసనరాదు. దంతక్షయం చిగుళ్లవాపు వంటిరోగాల నుంచి రక్షిస్తుంది.

# రుద్రాక్షలు




హిందూ సంప్రదాయంలో రుద్రాక్షలకు విశేష ప్రాముఖ్యత ఉంది, 'రుద్ర అంటే శివుడు,' అక్ష అంటే కన్ను. పురాణాల ప్రకారం, శివుని కన్నీటి బిందువుల నుండి భూమిపై మొలిచిన వృక్షాల ఫలాలే రుద్రాక్షలు. శైవ సంప్రదాయంలో రుద్రాక్ష ధారణ అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. రుద్రాక్ష ధరించినవారు పాపాలు తొలగిపోతాయని, శివుని అనుగ్రహం లభిస్తుందని నమ్మకం. శివపురాణం ప్రకారం, రుద్రాక్ష మాలను ధరించి భక్తితో 'ఓం నమః శివాయ' మంత్రాన్ని జపిస్తే శుభఫలితాలు కలుగుతాయని చెప్పబడింది. రుద్రాక్షలు ఆయుర్వేదంలో కూడా ఉపయోగిస్తారు. ముఖ్యంగా, అధిక రక్తపోటును తగ్గించడంలో వీటి ప్రాముఖ్యత ఉంది. సహజంగా రుద్రాక్ష మాలలో 108 పూసలు ఉంటాయి, అదనంగా 'బిందువు' అనే ప్రత్యేకమైన పూస ఉంటుంది. ప్రతి మాలలో బిందువు తప్పనిసరిగా ఉండాలి. రుద్రాక్షలు ధరించినవారు కొన్ని నియమాలు పాటించాలి. మద్యపానం, మాంసాహారం వర్జం. శుభ్రత, నియమ నిష్టలు పాటించాలి. ఇతరుల రుద్రాక్ష మాలను ధరించకూడదు; శ్మశానానికి తీసుకెళ్లకూడదు; నిద్రపోయే సమయంలో తీసివేయాలి. రుద్రాక్షలు శక్తివంతమైన ప్రకంపనలను కలిగి ఉంటాయి. ఇవి మన శరీరాన్ని రక్షణ కవచంలా కాపాడతాయి. మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు రుద్రాక్షలు ఉపశమనం ఇస్తాయని విశ్వాసం. అందుకే, శివుని దయను కోరేవారు, శాంతి, ఆరోగ్యాన్ని కోరేవారు రుద్రాక్షలను భక్తితో ధరించాలి. రుద్రాక్షలు ధరించడం వల్ల మనస్సు ప్రశాంతంగా మారుతుంది. ధ్యానం, జపం సమయంలో వీటి ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. శరీరంలో నెగెటివ్ ఎనర్జీని తొలగించి, శుభశక్తిని అందిస్తాయి. అందువల్ల, రుద్రాక్షలు ధరిస్తే ఆధ్యాత్మికంగా, శారీరకంగా ప్రయోజనం పొందవచ్చు.

**- సి. హెచ్ . ప్రతాప్.**

ఆధ్యాత్మికం

# ఇంటిని బట్టే ఉద్యోగం

**ఆఫీసు పనిని ఎంత సృజనాత్మకంగా, సమర్థవంతంగా చేస్తామో అంత గుర్తింపు కదా? ఆ గుర్తింపు మీద కావాలా అయితే, ఇంటిని చక్కబెట్టు**



కోండి. దానికి దీనికి సంబంధం ఏంటి అంటా... ఇంటి సాధ్యతలు, పనులన్నీ ముందస్తు ప్రణాళికతో పక్కాగా నిర్వహించుకునే వారు, ఆఫీసు పనిని సరిగ్గా చేయగలరని యూనివర్సిటీ ఆఫ్ బాత్ చేసిన పరిశోధనలు. చెబు తున్నాయి. చాలామంది అమ్మాయి లు ముఖ్యం గా అమ్మలు ఇంటిపనులు, పిల్లలు, ఆఫీసు ఒత్తిళ్లతో సతమత మవుతారు. అలాంటివాళ్ళు స్ట్రాటజిక్ రెన్యువల్ పద్ధతిని పాటించ మంటున్నారు పరిశోధ ...నలు అంటే పిల్లలు, పెద్దవాళ్లలు, ఇంటి పనులు వంటి వాటి గురించి ఎవరెవరు ఏమి చేయాలో భార్యాభర్తలు ముందుగానే ప్లాన్ చేసుకోవడం, ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం, బీ ఫ్రీ పీరియడ్స్ ను ఏర్పరచుకోవడం.. వంటివట. ఈ చిన్న చిన్న మార్పులే రోజూవారీ పనుల్లో ఎలాం టి డిస్ట ర్బెన్స్ రాకుండా చూస్తా రు. మనలో ఆత్మ విశ్వా సాన్ని పెంచ ఒత్తిడి ని తగ్గించి, మన లైఫ్ నియంత్రణ లో ఉంది అన్న భావన కలిగి స్తుంది. కొత్తగా ఆలోచించే దాను చేస్తాయట. ఈ దృక్పథమే కొనసాగు తుంది, ఆఫీసులో కూడా సృజ నాత్మకంగా, సమర్థంగా పనిచేసేందుకు దోహదపడుతుందంటే, పని ఉత్పాదకత పెంచుకోవాలంటే ఇంటి వ్యవహారాలు చక్కదిద్దుకుని చూడండి. ▢

# పుస్తకాలకు అట్టలేస్తున్నారా ?

**పిల్లలకు స్కూళ్లు మొదలైయయి. అన్నీ సమ కూర్చడం మొదలుపెట్టాలి కదా!**

వాటిల్లో పుస్తకాలు జాగ్రత్తగా ఉండటానికి వేసే అట్టలొకటి. చిన్నగానే కనిపిస్తుంది కానీ.. పూర్తయ్యేసరికి వెన్నునొప్పి ఖాయం. దాన్నీ సులువు చేస్తూ కొన్ని అమరికలొచ్చాయి. పుస్తకానికి సరిపోయేంత కవర్ తీసుకోవడం, మలవడానికి అనువుగా కత్తిరించు కోవడం, పిన్నులు కొట్టడం అబ్బబ్బా ఎంత పనో. ఇదంతా లేకుండా కేవలం ముడిచేస్తే సరిపోయేలా ఉంటే బాగుండు అనిపిస్తోందా? అయితే, రెడీ టూ యూజ్ బుక్ కవర్స్ తెచ్చుకోండి. పుస్తకాన్ని పెట్టి, మడిచి, పిన్నులు కొట్టుకుంటే చాలు. కొన్నింటికి ఆ శ్రమ కూడా లేకుండా అతికించుకునే వీలూ ఉంది. ▢





# స్ట్రాంగ్ కంటెంట్‌తో థియేట్రికల్‌గా ఎంజాయ్ చేసే సినిమాలే నిర్మిస్తా

## సక్సెస్ ఫుల్ యంగ్ ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్..



**మాస్ మూవీ మేకర్స్** బ్యానర్ లో 'బేబి' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పలు క్రేజీ ప్రాజెక్ట్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు సక్సెస్ ఫుల్ యంగ్ నిర్మాత ఎస్‌కేఎన్. ఆయన నిర్మాణంలో ప్రస్తుతం రష్మిక మందన్న 'ది గర్ల్ ఫ్రెండ్', కిరణ్ అబ్బవరం 'చెన్నై లవ్ స్టోరీ', సంతోష్ శోభన్, అలేఖ్య హారిక మూవీ, హిందీ 'బేబి'తో పాటు ఇద్దరు కొత్త దర్శకులతో ఇంట్రెస్టింగ్ మూవీస్ రాబోతున్నాయి. రేపు (జూలై 7న) పుట్టినరోజు జరుపుకుంటున్న ఎస్ కేఎన్ నిర్మాతగా తన కెరీర్ విశేషాలను, ప్రస్తుతం చేస్తున్న మూవీస్ ప్రోగ్రెస్ ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు.

నేను మెగా ఫ్యామిలీ అభిమానిని. ఆ కుటుంబానికి దగ్గరగా ఉండాలనే కోరికతో ఇండస్ట్రీకి వచ్చాను. చిన్నప్పటి నుంచి వ్యాసరచన పోటీలు, డిబేట్స్ లో రాష్ట్రస్థాయిలో మొదటి, ద్వితీయ స్థానాలు సాధించాను. అలా సినిమా స్క్రిప్ట్స్ రాయాలనే ఆలోచనలు కూడా ఉండేవి. అయితే పీఆర్ఓ అయితే మూవీ రివ్యూస్, ఆర్టికల్స్ రాయొచ్చు, అటు మన మెగా ఫ్యామిలీ హీరోలకు పీఆర్ఓ గా చేయొచ్చు అని బన్నీ, చరణ్ సలహా ఇచ్చారు. అలా పీఆర్ఓగా కెరీర్ స్టార్ట్ చేశా. కొన్నాళ్లకు మారుతి..ఇలా పీఆర్ఓ గా ఉండిపోతావా అని అంటూ నేను డైరెక్షన్ చేస్తా, మీరు ప్రొడ్యూస్ చేయండని ప్రోత్సహించాడు. మారుతి డైరెక్షన్ లో నేను, శ్రేయాస్ శ్రీను కలిసి ఈ రోజుల్లో మూవీ నిర్మించాం. ఆ సినిమా సక్సెస్‌తో ప్రొడ్యూసర్‌గా నా జర్నీ మొదలైంది. హిందీ బేబి పనులు జరుగుతున్నాయి. మనం ప్రీ ప్రొడక్షన్‌కు ఎక్కువ టైమ్ తీసుకోం కానీ హిందీలో ప్రీ ప్రొడక్షన్ ఎక్కువగా చేస్తారు. నెక్స్ట్ మంత్ నుంచి షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నాం. జర్నలిస్ట్, పీఆర్ఓ, ప్రొడ్యూసర్..ఇలా నా కెరీర్ లోని ప్రతి దశను ఎంజాయ్ చేశాను. ఇండస్ట్రీలో ఒక పెద్దగా ఉన్న అల్లు అరవింద్ గారు నాపై నమ్మకం పెట్టుకోవడం అనేది నా అదృష్టం. నేను యూవీ క్రియేషన్స్‌తో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో, గీతా ఆర్ట్స్‌తో, మైత్రీ వాళ్లతో కలిసి సినిమాలు చేస్తున్నానంటే అందుకు అరవింద్ గారు ఇచ్చిన స్వేచ్ఛ, ప్రోత్సహామే కారణం. నా స్నేహితుడు బన్నీవాస్‌కు కథపై మంచి జడ్జిమెంట్ ఉంటుంది. ఏ సన్నివేశాలు బాగా వర్కవుట్ అవుతాయో ఆయన బాగా గెస్ చేయగలరు. ఇవన్నీ నేను బన్నీవాస్ నుంచి నేర్చుకుంటుంటా. అలాగే ఎలాంటి కష్టం వచ్చినా స్థిరంగా నిలబడటం బన్నీవాస్ ప్రత్యేకత. పిల్లా నువ్వు లేని జీవితం సినిమా 80 పర్సెంట్ కంప్లీట్ అయ్యాక ఆ సినిమాలో కీలక పాత్ర చేసిన శ్రీహరి గారు స్వర్గస్తులయ్యారు. ఆ విషయం చెప్పేందుకు నేను బన్నీవాస్ దగ్గరకు వెళ్తే ..మనం ఏ చేయలేం కదా షటీల్ ఆడుకుందాం రా అని పిలిచాడు. కష్టం వచ్చినా అంత కూల్ గా వ్యవహరిస్తాడు. అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేస్తున్నాం. ఇప్పటిదాకా ఏడెనిమిది మందిని పరిచయం చేశాం. మరో ఇద్దరు ముగ్గురిని త్వరలో ఇంట్రడ్యూస్ చేయబోతున్నాం. హీరోయిన్స్ గానే కాదు వివిధ విభాగాల్లోనూ అవకాశాలు ఇస్తున్నాం. లేడీ డైరెక్టర్స్‌ను కూడా పరిచయం చేస్తాం. హిందీ బేబి మూవీ నెక్స్ట్ మంత్ షూటింగ్ ప్రారంభిస్తాం. చెన్నై లవ్ స్టోరీ సెట్స్ మీద ఉంది. సంతోష్ శోభన్, అలేఖ్య హారిక మూవీ స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. కృష్ణ అనే ఒక టాలెంటెడ్ డైరెక్టర్ ను ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. ఆ మూవీ పూజా ఈ నెలాఖరులో చేస్తాం. ఈ చిత్రంలో ఒక ఫేమ్ ఉన్న హీరోతో పాటు ఇద్దరు హీరోయిన్స్ ఉంటారు. హరి హర వీరమల్లు మూవీకి వర్క్ చేసిన అవినాష్ ను డైరెక్టర్‌గా పెట్టి కన్నడ లోని ఓ స్టార్ హీరో, మన తెలుగు నుంచి మిడ్ రేంజ్ హీరో కలిపి ఓ ప్రాజెక్ట్ ప్రొడ్యూస్ చేయబోతున్నాం. ఈ రెండు మూవీస్ వెంటనే ప్రారంభిస్తున్నాం. అలాగే రాజా సాబ్ తర్వాత మారుతితో ఒక సినిమా, సాయి రాజేశ్‌తో మరో సినిమా చేయబోతున్నాం. ఆహాలో త్రీ రోజెస్ సీజన్ 2 వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.ప్రస్తుతం పెద్ద సినిమాలతో పాటు చిన్న చిత్రాలు కూడా చేస్తున్నాం. ఈ రోజు ప్రేక్షకులు మనకన్నా పది రెట్లు షార్ప్‌గా ఉన్నారు. ఎంత హంగామా చేసినా సినిమాలో కంటెంట్ లేకుంటే థియేటర్స్‌కు రావడం లేదు.ఇప్పుడు మా నిర్మాణంలో ఉన్న చెన్నై లవ్ స్టోరీతో పాటు మిగతా అన్ని ప్రాజెక్ట్స్‌లో స్క్రిప్ట్ ఎగ్జిట్ చేసి, స్ట్రాంగ్ కంటెంట్ తో ఉన్నవే చేస్తున్నాం. ఇండస్ట్రీకి సలహాలు ఇచ్చేంత పెద్దవాడిని కాదు, కానీ ఒక జర్నలిస్ట్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చాను కాబట్టి నాకు అనిపించినవి చెప్తా. ప్యాషన్ ఉంటే తప్ప ప్రొడక్షన్ లోకి రావొద్దు. ఇక్కడ పది రూపాయిలు పెడితే ఇరవై వస్తుందని అనుకోవద్దు. పోతే మొత్తం పోతుంది. వస్తే లాభంవస్తుంది. మనకష్టంఅంతా ఒక్కరోజులో ఊడ్చిపెట్టుకు పోవచ్చు. నిర్మాతగా ఉండటం అనేది ముళ్లున్న సింహాసనం లాంటిది. ఇక్కడి గ్లామర్ కు ఆకర్షితులై ప్రొడక్షన్ లోకి వస్తే నష్టపోతారు.రాజా సాబ్ టీజర్‌కు పాన్ ఇండియా వైజ్ గా ఎలాంటి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చిందో మీరంతా చూశారు. ప్రభాస్‌గారికి గ్లోబల్‌గా ఉన్న ఇమేజ్ కు తగ్గట్టుగానే రెస్పాన్స్ ఉంది. ప్రభాస్‌ను ఎలా చూడాలని పదేళ్లుగా ప్రేక్షకులు, ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారో అలా రాజా సాబ్ లో చూడబోతున్నారు. ప్రస్తుతం బ్యాలెన్స్ షూట్ చేస్తున్నాం. డిసెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాజా సాబ్ వస్తుంది.

# 'వర్జిన్ బాయ్స్' ట్రైలర్ విడుదల

**రాజా దారపునేని** నిర్మాతగా రాజ్ గురు బ్యానర్ పై దయానంద్ గడ్డం రచనా దర్శకత్వంలో జులై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం వర్జిన్ బాయ్స్. ఈ చిత్రంలో మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, జెన్నీఫర్ ఇమాన్యుల్, రోనిత్, అన్షుల ముఖ్య పాత్రలు పోషించనున్నారు. స్మరణ్ సాయి సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా జేడీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. బబ్లు, కౌశల్ మంద, ఆర్జె సూర్య, సుజిత్ కుమార్, కేదార్ శంకర్, ఆర్జె శరన్, శీతల్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించారు. ఈరోజు మీడియా సమక్షంలో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్‌లో అంగరంగ వైభవంగా వర్జిన్ బాయ్స్ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. అలాగే ఈ సినిమా టికెట్ కొన్న 11 మందికి ఐఫోన్లు గిఫ్ట్‌గా ఇస్తామని ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో చిత్ర బృందం తెలిపింది. మనీ రైన్ ఇన్ థియేటర్స్ అనే కాన్సెప్ట్ తో కొన్ని థియేటర్లలో డబ్బు మీపై వర్షంలో కురిసి ఆ డబ్బు ప్రేక్షకులు సొంతం చేసుకోవచ్చు అంటూ తెలిపారు.

ఈ సందర్భంగా నటుడు రోనిత్ మాట్లాడుతూ... "నేను దర్శకుడు దయ కాలేజ్ ఫ్రెండ్స్. అప్పటినుండే ఇద్దరం సినిమాలు చేయాలని అనుకునే వాళ్ళం. చూస్తే పది సంవత్సరాల తర్వాత ఒక సినిమా స్టేజిపై ఉన్నాము. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిత్ర బృందం అంతటికి నా ధన్యవాదాలు. చిన్న సినిమాలకు ఊపిరి పోసే సినిమాగా వర్జిన్ బాయ్స్ నిలుస్తుందని అనుకుంటున్నాను. జులై 11వ తేదీన అందరూ సినిమాను చూసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు శ్రీహాన్ మాట్లాడుతూ... " నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకునికి ధన్యవాదాలు. యువతను మెప్పించే చిత్రం వర్జిన్ బాయ్స్. అలాగే మత్తు పదార్థాలకు ఎవరు బానిసలు కాకండి. ఎవరైనా అటువంటి చర్యలు చేస్తే ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి సహకరించాలని, బాధ్యతగా వ్యవహరించాలని కోరుకుంటున్నాను" అన్నారు. నిర్మాత రాజా దారపునేని



మాట్లాడుతూ... "ఈ చిత్రానికి వర్తిన్ బాయ్స్ అనే టైటిల్ ఖచ్చితంగా సూట్ అయ్యే టైటిల్. ఇప్పటికే విడుదలైన టీజర్, ఒక పాట ఎంతో వైరల్ అయ్యాయి. ఈ సినిమాలో పెద్దవారు ఎవరూ లేరు. అయినా ఈ సినిమాకు సపోర్ట్ చేసినందుకు అందరికీ థాంక్స్. ఎన్నో సర్ప్రైజ్ లతో ఈ సినిమాతో జులై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తున్నాము" అన్నారు. దర్శకుడు దయానంద మాట్లాడుతూ... " మేము కాలేజీ రోజుల్లో ఉండగా చేసిన కొన్ని సంఘటనలను ఆధారంగా చేసుకుని ఈ సినిమా మొదలు పెట్టడం జరిగింది. ఇటువంటి సినిమాలు చాలా అరుదుగా వస్తాయి. చిత్రానికి చాలా మంచి బృందం నాకు లభించినందుకు సంతోషంగా ఉంది. స్మరణ్ సాయి సంగీతం ఈ చిత్రానికి బోనస్ గా నిలుస్తుంది. మా అన్నయ్య గీతానంద్‌తో నాకు ఇది రెండవ చిత్రం. జూలై 11వ తేదీన ప్రేక్షకులంతా చూడవలసిన సినిమా వర్జిన్ బాయ్స్" అన్నారు.నటుడు గీతానంద్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ప్రస్తుతం ఉన్న బిజీ జీవితంలో ఒక మంచి ఎంటర్టైన్మెంట్ ఇచ్చే సినిమాలను ఇష్టపడుతున్నాను. ఈ సినిమా ప్రేక్షకులని మరో కొత్త ప్రపంచంలోకి తీసుకువెళ్తుంది. అన్నారు.

# 'ది 100' ట్రైలర్ లాంచ్

**ఆర్కే సాగర్** కమ్ బ్యాక్ ఫిల్మ్ 'ది 100' జూలై 11న థియేటర్స్ లోకి రానుంది. ఈ హైఆక్టేన్ క్రైమ్ థ్రిల్లర్‌ను రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహించారు. కెఆర్ఐఏ ఫిల్మ్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై రమేష్ కరుటూరి, వెంకి పూశడపు సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, పాటలు హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.



"జీవితంలో జరిగిపోయినది మనం మార్చలేము, కానీ జరగబోయేదాన్ని ఖచ్చితంగా ఆపగలం" అనే విక్రాంత్ ఐపిఎస్ వాయిస్ ఓవర్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఆయుధాన్ని ఎప్పుడూ ఉపయోగించకూడదనే రూల్ పెట్టుకుంటాడు. కానీ ఆత్మరక్షణ కోసం, అతను తాను ఆయుధంగా చూసుకోవడం ప్రారంభిస్తాడు. వ్యవస్థలోని శక్తివంతమైన వ్యక్తుల మద్దతుతో క్రూరమైన దొంగల ముఠా అతని జీవితంలో ఒక పెద్ద సవాలు ఎదురౌతుంది. అతని సొంత డిపార్ట్‌మెంట్ కూడా అతనిపై ఆరోపణలు చేసి, చివరికి అతన్ని సస్పెండ్ చేస్తుంది. ఒకప్పుడు ఆయుధం తీసుకెళ్లనని శపథం చేసిన వ్యక్తి ఆయుధం తీసుకోవడం తప్ప వేరే మార్గం లేని పరిస్థితుల్లోకి వస్తాడు.పాత్ర కోసం పూర్తిగా మేకోవర్ అయిన ఆర్‌కె సాగర్.. విక్రాంత్ ఐపిఎస్‌గా ఫిట్‌గా, అద్భుతంగా కనిపించారు. తన పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. మిషా నారంగ్ తన లవ్ ఇంట్రెస్ట్ గా కనిపించి కథకు రొమాంటిక్ టచ్‌ను యాడ్ చేసింది. దర్శకుడు రాఘవ్ ఓంకార్ 'ది 100 చిత్రాన్ని' ప్రారంభం నుండి ముగింపు వరకు సస్పెన్స్, థ్రిల్స్ నిండిన ఇంటెన్స్, గ్రిప్పింగ్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించాడు. శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంటుంది, హర్షవర్ధన్ రామేశ్వర్ పవర్ ఫుల్ సంగీతం యాక్షన్‌ని మరింత ఎలివేట్ చేసింది. ఈ చిత్ర ఎడిటర్ అమర్ రెడ్డి కుడుముల, చిన్నా ప్రొడక్షన్ డిజైనర్. సుధీర్ వర్మ పెరిచర్ల డైలాగ్స్. ట్రైలర్ థియేటర్ విడుదలకు ముందే సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.

# 'బకాసుర రెస్టారెంట్' టైటిల్ సాంగ్ విడుదల



**తన నటనతో,** డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాందించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జె శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జె మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలోని బకాసుర టైటిల్ ం ా ్ య ఎ్ సాంగ్ న ు బ్లాక్‌బస్టర్ మాస్ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. వికాస బడిస స్వరాలు సమాకూర్చిన ఈ పాటను ర్యాప్ సింగర్ రోల్ రైడ్, వికాస బడిస ఆలపించారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ 'బకాసుర రెస్టారెంట్' టైటిల్‌తో పాటు ఈ పాట కూడా బాగుంది. చాలా కొత్తగా అనిపించింది. నటుడు ప్రవీణ్ నాకు మొదట్నుంచి తెలుసు. ప్రవీణ్ హీరోగా రాబోతున్న ఈ చిత్రం మంచి సక్సెస్ కావాలి. తొలి చిత్ర దర్శకుడు ఎస్‌జే శివతో పాటు అందరికి ఈ చిత్రం మంచి పేరును తీసుకరావాలన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ హంగర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉందిఅతి త్వరలో చిత్ర విడుదల తేదిని ప్రకటిస్తాం. అనిల్ రావిపూడిగారు మా సాంగ్‌ను విడుదల చేయడం సంతోషంగా ఉంది. ఈ చిత్రం అందరికి నచ్చుతుంది అన్నారు.

# ధనుష్ చిత్రంలో పూజాహెగ్డే?



**టాలీవుడ్ లో** కొన్నాళ్ల కితం వరుస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో అదరగొట్టిన స్టార్ హీరోయిన్స్ లో పూజా హెగ్డే కూడా ఒకరు. మరి పూజా హెగ్డే హీరోయిన్‌గా మళ్ళీ కొంత కాలం తర్వాత సిల్వర్ స్క్రీన్ పై బిజీగా మారింది. అయితే ఎక్కువగా తమిళ్ లోనే సినిమాలు చేస్తున్న పూజా హెగ్డే రీసెంట్ గానే 'రెట్రో' సినిమాలో సూర్య సరసన కనిపించింది. ఇక ఇవి కాకుండా తమిళ్‌లోనే కూలీ, ఇంకా జన నాయగన్ లాంటి భారీ సినిమాల్లో కూడా ఆమె నటించిన సంగతి తెలిసిందే. మరి ఈ ప్రాజెక్ట్ లు కాకుండా మరో సాలిడ్ ప్రాజెక్ట్‌ని ఆమె పట్టేసినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. దీని ప్రకారం పూజా హెగ్డే నెక్స్ట్ హీరో ధనుష్ సరసన కనిపించనున్నట్టుగా తెలుస్తుంది. ధనుష్ లేటెస్ట్‌గా కుబేరతో హిట్ కొట్టాడు అలాగే తన హిందీ సినిమా ఒకటి పూర్తి చేసుకున్నాడు. మరి ఫైనల్ గా తన నెక్స్ట్ సినిమా కోసం కూడా సిద్ధం అవుతుండగా అందులో పూజా నటించనున్నట్టు ఇపుడు తెలుస్తుంది. ఇక దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

# చిత్రీకరణ తుది దశలో 'ది గర్ల్ ఫ్రెండ్'

**నేషనల్ క్రష్** రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌లో జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో రశ్మిక, దీక్షిత్ శెట్టిపై పాట చిత్రీకరిస్తున్నారు. టాకీ పార్ట్ దాదాపుగా పూర్తయ్యింది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు. ఈ చిత్రంలోని పాటను ఈ నెలలోనే విడుదల చేయనున్నారు.



'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ఆడియెన్స్‌లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది.

నటీనటులు రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులుటెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ కృష్ణన్ వసంత్, సంగీతం హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్ శ్రావ్య వర్మ, ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ జి.ఎస్.కే మీడియా,వంశీ కాక, మార్కెటింగ్ ఫస్ట్ షో, సమర్పణ అల్లు అరవింద్, బ్యానర్స్ గీతా ఆర్ట్స్,ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్, నిర్మాతలు, ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి,రచన దర్శకత్వం రాహుల్ రవీంద్రన్

# 'లక్కీ భాస్కర్' సీక్వెల్‌ను కన్ఫర్మ్ చేసిన డైరెక్టర్



**వెంకీ అట్లూరి** తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లక్కీ భాస్కర్ సినిమాకు సీక్వెల్ ఉంటుందని, ఆ స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నట్టు వెల్లడించారు.హీరోగా కెరీర్ ను స్టార్ట్ చేసిన వెంకీ అట్లూరి ఆ తర్వాత పలు సినిమాలకు రైటర్‌గా వర్క్ చేశారు. వరుణ్ తేజ్ హీరోగా తొలి ప్రేమ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయమైన వెంకీ మొదటి సినిమాతోనే మంచి హిట్ అందుకున్నారు. ఆ తర్వాత మిస్టర్ మజ్ను, రంగ్‌దే సినిమాలతో ఓ మోస్తరు ఫలితాన్ని అందుకున్న వెంకీ, కోలీవుడ్ హీరో ధనుష్‌తో సార్ సినిమా చేసి బ్లాక్ బస్టర్ అందుకున్నారు. సార్ సినిమా తర్వాత మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ తో లక్కీ భాస్కర్ సినిమాను చేశారు వెంకీ అట్లూరి. 2024లో వచ్చిన లక్కీ భాస్కర్ పాజిటివ్ టాక్ తో బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను అందుకుని నిర్మాతలకు లాభాలను మిగిల్చింది. 80-90ల మధ్య కాలంలో తెరకెక్కిన ఈ సినిమా కథ బొంబాయిలో ఉండే ఓ సాధారణ బ్యాంక్ క్యాషియర్ చుట్టూ తిరుగుతుంది. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా కథ, స్క్రీన్ ప్లే ఆడియన్స్ ను విపరీతంగా మెప్పించింది. ఇదిలా ఉంటే వెంకీ అట్లూరి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లక్కీ భాస్కర్ సినిమాకు సీక్వెల్ ఉంటుందని, ఆ స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నట్టు వెల్లడించారు. లక్కీ భాస్కర్ కాకుండా దానికి ముందు ధనుష్‌తో చేసిన సార్ సినిమాకు మాత్రం ఎలాంటి సీక్వెల్ లేదని వెంకీ అట్లూరి తెలిపారు. కాగా ప్రస్తుతం వెంకీ అట్లూరి కోలీవుడ్ అగ్ర హీరో సూర్యతో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. సూర్య కెరీర్లో ఈ సినిమా 46వ మూవీగా తెరకెక్కుతుంది. ప్రస్తుతం సూర్య46 వర్క్‌లో బిజీగా ఉన్న వెంకీ అట్లూరి ఈ సినిమా పూర్తయ్యాక లక్కీ భాస్కర్ సీక్వెల్‌ను చేసే అవకాశముందని స్పష్టం చేశారు.

# పాయల్ లేటెస్ట్ ఫోటోషూట్

**లేటెస్ట్ గా పాయల్** గ్లామర్ షో చేస్తూ షేర్ చేసిన ఫోటో షూట్ ఆమె ఫాలోవర్స్ ని పిచ్చెక్కిపోయేలా చేసింది. బ్లాక్ కలర్ స్లీవ్ లెస్ జాకెట్, డెనిమ్ షార్ట్‌తో పాయల్ అందాల రచ్చ ఆడియన్స్‌కి కనువిందు చేస్తుంది. ఆరెక్స్ 100 బ్యూటీ పాయల్ రాజ్ పుత్ ఎందుకో కెరీర్‌లో వెనకపడింది. మంగళవారం తర్వాత మళ్లీ తిరిగి ఫాంలోకి వస్తుందని భావించినా ఎందుకో అమ్మడు సరైన ఛాన్స్‌లు అందుకోవట్లేదు. లాస్ట్ ఇయర్ రక్షణ అంటూ ఒక అటెంప్ట్ చేసింది కానీ అది కూడా వర్క్ అవుట్ కాలేదు. ఇక ప్రస్తుతం ఆది సాయి కుమార్ హీరోగా చేస్తున్న కిరాతక సినిమాలో నటిస్తుంది పాయల్. ఆ సినిమాతో పాటు తమిళ్‌లో గోల్ మాల్, ఎంజల్ అనే రెండు సినిమాలు చేస్తుంది. అంతకుముందు పంజాబి, హిందీ, తెలుగు, ఒక కన్నడ సినిమా మాత్రమే చేసిన పాయల్ రాజ్ పుత్ ఇప్పుడు తమిళ పరిశ్రమకు ఎంట్రీ ఇస్తుంది. ఐతే పాయల్ సినిమాల కన్నా తన ఫోటో షూట్స్‌తో ఆడియన్స్‌ని ఎట్రాక్ట్ చేస్తుంది. తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ ని ఎప్పుడు నిరాశ చెంద నివ్వదు పాయల్. ఈ క్రమంలో తన ఫోటో షూట్స్ వారిని ఎంటర్టైన్ చేస్తాయి. ఒక స్టార్ మెటీరియల్ అయిన పాయల్ రాజ్ పుత్ ఇలా కేవలం ఫోటో షూట్స్‌కే అంకితం అవ్వడం ఇబ్బందిగానే అనిపించినా అమ్మడు మాత్రం తన కెరీర్, తన ఫ్యాన్స్‌తో సంతృప్తి చెందుతుంది. పాయల్ రాజ్ పుత్ కి సినిమాల ఫలితాలు వాటి వల్ల వచ్చే ఛాన్స్‌లు ఎలా ఉన్నా ఇలా ఫోటో షూట్స్‌తోనే ఎక్కువ మైలేజ్ వస్తుంది. మరి అమ్మడు తిరిగి ఫాంలోకి రావాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నా అవకాశాలు పెద్దగా రావట్లేదు. ఐతే పాయల్ ఫ్యాన్స్ మాత్రం తమకు ఇలా ఫోటో షూట్స్ చేసినా చాలని అంటున్నారు. పాయల్ లాంటి అందాల భామ ఇలా కెరీర్‌లో వెనకపడం ఆమె ఫ్యాన్స్‌ని కలవరపరిచేలా చేస్తుంది. ఐతే రానున్న సినిమాలతో అయినా పాయల్‌కి సక్సెస్ వచ్చి తద్వారా మరిన్ని అవకాశాలు రావాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. మరి అది జరుగుతుందా లేదా అన్నది ఆ సినిమాలు వచ్చాక తెలుస్తుంది.





రమ్య పసుపులేటి



పురస్కారంతో డా. బి.విజయభాస్కర్‌ను సత్కరిస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, కలెక్టర్ హరిచందన, భీంరెడ్డి తదితరులు

# డాక్టర్లు పేదలకు ఇతోధికంగా వైద్యసేవలందించాలి

## గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 6, ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్యకర జీవితానికి, అనారోగ్య సమస్యలకు ఎల్లవేళలా మేమున్నామంటూ ధైర్యానిస్తూ ప్రజా సేవయే పరమార్థమైన వైద్యవృత్తిలో ఉన్న డాక్టర్లు పేదల ప్రయోజనం కోసం స్వచ్ఛందంగా తమ వైద్యాన్ని విస్తరించి ఇతోధికంగా నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రాణాలను కాపాడి ఆరోగ్యకర జీవితాన్ని సాగించడానికి తోడ్పడాలని గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ కోరారు. వైద్యరంగం వ్యాపారం కాకుండా వాణిజ్యం నుండి కరుణవైపు మళ్లించాలని పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నరు రెడ్‌హిల్స్ సమీపంలో కొత్తగా రక్తనిధి కేంద్ర ఏర్పాటు, జనరిక్ మందుల దుకాణం, వృద్ధుల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఐఆర్‌సిఎస్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నరు విశిష్ట అతిథులు హైదరా బాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, జిల్లా ఐఆర్‌సిఎస్ అధ్యక్షుడు ఎం.భీమ్‌రెడ్డి, గవర్నరు సంయుక్త కార్యదర్శి భవానీశంకర్, డిప్యూటీ కార్యదర్శి పల్లవి తదితరులతో కలిసి వందమందికిపైగా ప్రముఖ వైద్యులను మెడికల్ ఎక్సలెన్స్ అవార్డులతో ఘనంగా సత్కరించారు. అవార్డు గ్రహీతలతో సిపిఆర్‌లో అవగాహన కల్పిస్తున్న ప్రఖ్యాత ఆర్థోపెడిక్ వైద్యుడు బి.విజయ భాస్కర్, డిఎంహెచ్‌ఓ వెంకటి, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, భారతీయ వైద్యుల సంఘాధ్యక్షుడు ద్వారకానాథ్‌రెడ్డి తదితరులున్నారు.

# ఎవరి లబ్ధి కోసం లోకేష్‌తో కెటిఆర్ రహస్యమంతనాలు?

## పిసిసి మీడియా కమిటీ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించకుండా బనకచర్ల ఆపేందుకు మా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే ఆంధ్రప్రదేశ్ మంత్రి లోకేష్‌తో ఎవరి లబ్ధికోసం కెటిఆర్ మంతనాలు చేస్తున్నారని పిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి నిలదీశారు. గాంధీభవన్ టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కెటిఆర్‌తో నారా లోకేష్ మంతనాలు ఒక్కసారి కాదు పలు మార్లు రహస్యంగా కలిసి చేశారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కి కెటిఆర్ ప్రతిసవాళ్లు విసురుతున్నారని సోమవారం అమరవీరుల స్థూపం వద్దకు రా చర్చ చేద్దాం అని రామ్మోహన్‌రెడ్డి ఆహ్వానించారు. రైతుల సంక్షేమం మీద మాట్లాడేందుకు మీకు బిఆర్ఎస్ నాయకులకు సిగ్గు ఉండాలి. పదేళ్లలో రైతులు చనిపోతే కనీసం పట్టించుకోలేదని ఆయన ఆవేదన చెందారు. నీ సవాళ్లకు జవాబు చెప్పడానికి సామ రామ్మోహన్ రెడ్డి సరిపోతారని సిఎంతో పోల్చుకోకు కెటిఆర్ అని ఆయన అన్నారు. మీ హయాంలో రేవంత్‌రెడ్డి అంటే ఆయన ఎవరు అన్నావని ఇప్పుడు ఆయన పేరు పక్కన నీ పేరు వస్తే చాలు అని తహతహలాడుతున్నావని ఆయన ఎద్దేవా చేశారు.

# ఎప్‌సెట్-2025 కౌన్సెలింగ్ దరఖాస్తు గడువు నేడు పూర్తి

## 96,802 మంది దరఖాస్తు.. మొదలైన వెబ్‌ఆప్షన్లు

## 70,561 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్..

## 13న మాక్ సీట్ కేటాయింపు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా స్లాట్‌బుక్ చేసుకునే గడువు నేటి(సోమవారం)తో ముగియనుంది. స్లాట్ బుక్ చేసుకున్న వారికి ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కొన సాగిస్తుండగా.. ఆదివారం రాత్రి నుంచి వెబ్ ఆప్షన్లను ప్రారంభమయ్యాయి. జూన్ 28 నుంచే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా ఇప్పటి వరకు 96,802 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 1 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. ఇప్పటి వరకు 70, 561 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు. నేటి(జులై 7)తో విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకొని స్లాట్‌బుక్ చేసుకోవడానికి గడువు ముగియనుండగా.. రేపటి(జులై8) వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగనుంది. ఆదివారం రాత్రి నుంచి ప్రారంభమైన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 10 వరకు కొనసాగనుంది. కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటిసారిగా మాక్ సీట్ అలాట్‌మెంట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ నెల 13న మాక్ సీట్ అలాట్‌మెంట్ చేయనున్నారు. అందులో మార్పులు చేసుకోవడానికి ఈ నెల 14, 15 తేదీల్లో అవకాశం కల్పించారు. అనంతరం ఈ నెల 18లోపు మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు ఈనెల 18 నుంచి 22 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో ఈనెల 25న వివరాలను అప్‌లోడ్ చేసుకోవాలి. 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. 30లోపు రెండోవిడత సీట్ల కేటాయింపు చేస్తారు. ఈ నెల 30 నుంచి ఆగస్టు 1 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి.



# కాశ్మీర్ సమస్యపై దీటుగా పోరాడిన గొప్ప నాయకుడు శ్యాంప్రసాద్‌ముఖర్జీ

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

## ఘనంగా నివాళులు అర్పించిన నేతలు

## కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** జన సంఘ్ వ్యవస్థాపకుడిగా, సైద్ధాంతికంగా దిశను చూపిన మహానేత శ్యాంప్రసాద్ ముఖర్జీ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. ఆదివారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్‌ముఖర్జీ జయంతి వేడుకలు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్య క్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు, గొట్టాల ఉమారాణి, కొల్లి మాధవి, రాష్ట్ర కోశాధికారిబండారి శాంతి కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బిజెపి నాయకులకు, కార్యకర్తలందరికీ గొప్ప స్ఫూర్తి ప్రధాత అన్నారు. చిన్న వయస్సులోనే అనేక పోరాటాలు చేసి, జన సంఘ్‌ను స్థాపించి, కాశ్మీర్ సమస్యపై ధీటుగా పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. దేశంలో ఇద్దరు ప్రధానమంత్రులు, రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉండకూడదని పోరాడిన నేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ మరణం అనుమానాస్పద పరిణామాల్లో జరిగిందని అన్నారు. వారి జీవితం త్యాగానికి ప్రతీకగా, ధైర్యానికి ప్రతిరూపంగా నిలిచిందని, ముఖర్జీ ఆశయా లకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్టికల్ 370ని రద్దు చేసి, ముఖర్జీకి నివాళి అర్పించారని అన్నారు. ఒకే దేశం - ఒకే చట్టం - ఒకే రేషన్ - ఒకే ఎన్నికలు అనే భావనను ముందు ఉంచి, దేశ సమగ్రత కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలంటూ పిలుపునిచ్చారు. మనమంతా శ్యాంప్రసాద్‌ముఖర్జీ బాటలో ముందుకెళ్తూ, దేశ ఐక్యత, పార్టీ బలం కోసం కృషి చేయాలన్నారు.

# విజయదశమికి చీరెల పంపిణీ

## సన్నాహాలు చేస్తున్న అధికారులు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 65 లక్షల మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి రెండు చొప్పున చీరలు పంపిణీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఇప్పటికే సిరిసిల్లలో పవర్ లూం మీద చీరలు తయారు చేయిస్తున్నట్లు తెలిసింది. 65 లక్షల మందికి రెండు చొప్పున 1.30 కోట్ల చీరలు అవసరం అవుతాయి.ఈ మేరకు 4 కోట్ల మీటర్ల చీరలు అవసరం పడతాయని ఆఫీసర్లు అంచనా వేశారు.ఇందులో కోటి మీటర్ల చీరలు తయారై ప్రాసెసింగుకు సిద్ధంగా ఉండగా మిగిలిన వాటి తయారీ కొనసాగుతున్నది. సిరిసిల్లలో రోజుకు సుమారు 5 వేల మంది పవర్‌లూమ్ కార్మికులు దీనికి సంబంధించిన వర్క్ చేస్తున్నట్లు తెలిసింది.ప్రభుత్వం పంపి ణీ చేయనున్న చీరలు సెప్టెంబర్ చివరి కల్లా సిద్ధం చేయాలనే లక్ష్యంగాపెట్టుకున్నది. అప్పటి కల్లా తయారీ ప్రక్రియ పూర్తవుతుందని ఆఫీసర్లు చెబుతున్నారు.చీరల తయారీ కోసం బీసీ సంక్షేమ శాఖ ఇప్పటికే రూ.318 కోట్లు విడుదల చేసింది.చీరల డిజైన్‌లను ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి ఖరారు చేసినట్లు తెలిసింది.ఈ సారి దసరా, లేదా ప్రభుత్వం నిర్ణయించే మరో తేదీలో చీరలను పంపిణీ చేయనున్నారు.ఈ చీరలను ప్రభుత్వం సిరిసిల్ల జిల్లాలో తయారు చేయిస్తోంది.ప్రభుత్వ నిర్ణయంతో ఆ జిల్లాలో సాంచాల నవ్వడి మొదలైంది.నెల రోజులుగా పనులు చురుగ్గా సాగుతున్నాయి.ఒక్కో కార్మికుడు వారానికి రూ.4 వేలనుంచి రూ.5 వేల వరకూ సంపాదిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.దీని ద్వారా తమకు ఉపాధి సమస్య తీరిందని కార్మికులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం ఒక్కో మహిళకు ఒక చీరె ఇవ్వగా,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రెండు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

# ఆదర్శప్రాయుడు ప్రణయ్‌భాస్కర్

## ప్రభుత్వం ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలి

## ప్రణయ్ ఆశయాలను నెరవేరుస్తానన్న అభినవ్

## ఓరుగల్లులో ఘనంగా ఆయన 28వ వర్ధంతి, 68వ జయంతి వేడుకలు



**హన్మకొండ బ్యూరో, జూలై 6, ప్రభాతవార్త:** మధ్యతరగతి కుటుంబ నేపథ్యం, బి సి సామాజిక వర్గం, బహుజనుల కోసం ఏదో చేయాలనే తాపత్రయం, ఆరాటం, అతి పిన్నా వయస్సులో మంత్రి వరించిన సాదా సిదా నాయకుడు దాస్యం ప్రణయ్ భాస్కర్.నేడు అయన 28వ వర్ధంతి, 68 జయంతి వేడుకలు ఓరుగల్లులో ఘనంగా జరిగాయి. దాస్యం ప్రణయ్ భాస్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి నగర ప్రజల చిరావాంఛ కోరిక.మాజీ మంత్రివర్యులు, ఓరుగల్లు ప్రజలకు అత్యంత సన్నిహితుడు స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి వర్ధంతి వేడుకలను దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన తనయుడు కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ తన తల్లి దాస్యం సబితా భాస్కర్, సోదరి బావ అపూర్వ రంజిత్ లతో కలిసి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.. తొలుత వడ్డేపల్లిలోని వారి స్వగృహంలో పూజా కార్యక్రమాల అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తర్వాత వడ్డేపల్లి గ్రామ ప్రణయన్న ఆప్తులు, అభిమానులతో కలిసి సుబేదారిలోని ప్రణయ్ మార్గ్ వద్ద ప్రణయ్ భాస్కర్ పటానికి పుష్పాంజలి ఘటించి నినాదాల నడుమ నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా అక్కడ ఆయన మీడియాతో మాట్లా డుతూ.. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని దేశ ప్రధాని కొడుకుతో ఢీకొని గెలిచి సత్తా చాటిన ప్రణయ్ భాస్కర్ రాజకీయాల్లో ఎందరికో ఆదర్శప్రాయుడు అని అన్నాడు.అతి చిన్న వయసులోనే మంత్రి పదవిని చేపట్టి ప్రజలకు అత్యంత చేరువయ్యి ఆయన చేపట్టిన మంత్రి పదవికే వన్నె తెచ్చిన మహానేత ప్రణయ్ భాస్కర్ అని అన్నాడు. ఆయన ప్రాతి నిధ్యం వహించిన హనుమకొండ నియోజకవర్గం పరిధి ఎంత విశాలమైనదో మనందరికీ తెలిసిందే. రవాణా వ్యవస్థ, కమ్యూనికేషన్ టెక్నాలజీ లేని ఆ సమయంలోనే ఆయన ప్రతి గడపను తాకుతూ "అన్నా అంటే నేనున్నా" భరోసా నిచ్చిన గొప్ప నాయకుడి జయంతి వర్ధంతిని ప్రతి ఏటా ఇంత ఘనంగా నిర్వహించుకోవడం గర్వదాయకంగా ఉంది అని అన్నాడు.ఆదివారం రోజు ప్రణయ్ మిత్ర మండలి, ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహృదయ అనాథ వృద్ధాశ్రమం, కాజీపేట, డబ్బాల్, కుమార్ పల్లి మార్కెట్, ఎంజీఎం సర్కిల్, చామన్ ప్రాంతాల్లో అన్నదాన, రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం చాలా గర్వాంగా ఉందని అన్నారు.ఆయన ఏకైక రాజకీయ వారసుడిగా ఆయన ఆశయాల సారధిగా ఆయన చేయాలనుకున్న, మధ్యలో ఆగిన అంశాలను పూర్తి చేస్తానని అభినవ్ భాస్కర్ వ్యాఖ్యనించడం అందరిని ఆకర్శించింది.అంతేకాక మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత ప్రణయ్ భాస్కర్ అంటూ గత ముఖ్యమంత్రి కేసిఆర్, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఆయన సేవలను కొనియాడిన సందర్భాలను అయన ఈ సందర్బంగా గుర్తు చేసుకున్నారు.ఆయన స్ఫూర్తితోనే ఆయన రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తానని అభినవ్ అన్నారు..ఆయనకు ప్రభుత్వ పరంగా రావాల్సిన, దక్కాల్సిన గౌరవం వాస్తవికంగా జరుగలేదు. రాబోయే రోజుల్లో తప్పకుండా దానిని భర్తీ చేయడానికి చేయాల్సిన కార్యక్రమాలను ప్రకటిస్తాము అని ఈ సందర్బంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రణయన్న ఆప్తులు, స్నేహితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జిల్లాల కార్యాలయాలకు అదనపు పోస్టులు సృష్టించాలి

## ముఖ్యమంత్రికి లేఖ రాసిన ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త :** కొత్త జిల్లాల పరిధిలో కావాల్సిన అదనపు పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలనీ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖరాశారు. '2017లో రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 డిఎస్‌పీ ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పాటుచేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన వీటికి వెంటనే పోస్టులు మంజూరు చేయాలన్నారు. ఇందులో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా లెక్కిందాలి. వాటిలో గ్రూప్1 50 శాతం, గ్రూప్2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొందరు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా క్రింద భర్తీ చేయవలిసిన గ్రూప్1,2,3,4 సర్వీస్ ఉద్యోగాలను సరిగ్గా పూర్తి స్థాయిలో లెక్కించి గణన చేసి భర్తీ చేయడానికి ప్రతిపాదనలు పంపలేదని లేఖలో పేర్కొన్నారు. అన్నిరకాల 67 కేటగిరీల పోస్టులకు ఒకేసారి సెలెక్ట్ అయితే ఆ అభ్యర్థి ఒకే పోస్టుల ఎంపిక చేసుకుంటారు. మిగతా 56 రకాల పోస్టులు మిగిలిపోతాయి. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం ఇతర అభ్యర్థులకు రాకుండా పోతాయి.ఆప్షన్ పద్ధతి,వెయిటింగ్ లిస్టు కాల పరిమితి ప్రవేశపెట్టి పోస్టుల భర్తీ చేస్తే అందరికీ అవకాశం వస్తుందని' ఆయన లేఖలో పేర్కొన్నారు. అందుకే ఆప్షన్ పద్ధతి పెట్టడం, వెయిటింగ్ లిస్ట్ పెట్టడం, అన్ని ఫలితాలు ఒకేసారి ప్రకటించడం లాంటి చర్యలు తీసుకోవాలని కృష్ణయ్య ప్రభుత్వానికి సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్

# 'కోర్టు తీర్పు ప్రకారం ఆర్యవైశ్య మహాసభకు ఎన్నికలు జరపాలి'

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలపై కోర్టు తీర్పుతో ప్రజాస్వామ్యం గెలిచిందని మహాసభ నాయకులు చెప్పారు. పదేళ్లపాటు ఎన్నికలు నిర్వహించకుండా అమరవాది లక్ష్మీనారాయణ మహాసభను అక్రమించుకుని పెత్తనం చెలాయించారని, తన తొత్తులనే ఎన్నికల అధికారిగా నియమించి అక్రమాలకు తెరలేపారని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీతోనే ఎన్నికలు జరపాలని కోర్టు తీర్పు ఇచ్చిందని, త్వరలో బైలాస్ ప్రకారం ఎన్నికలు జరపాలని వారు కోరారు. ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసభ నాయకులు మిడిదొడ్డి శ్యాంసుందర్, మహాసభ ప్రక్షాళన కన్వీనర్ మొగుళ్లపల్లి ఉపేందర్, యాదా నాగేశ్వర్‌రావు, బచ్చు రామకృష్ణ, కోర్టులో విజయం సాధించిన వైశ్య నాయకులు అగీర వెంకటేశం, ఎల్.వి.కుమార్, పుల్లూరి సత్యనారాయణ, పిసిసి మెంబరు కొండ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పటికైనా అమరవాది బుద్ధి తెచ్చుకుని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలకు సహకరించాలన్నారు. అర్థిక వ్యవహారాలపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

# కవిత రైల్‌రోకో ఎందుకు చేస్తుందో అర్థం కావడంలేదు?: మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** తెలంగాణ జాగృతి అధినేత, ఎమ్మెల్సీ కవిత కల్వకుంట్ల ఎందుకు రైల్‌రోకో చేస్తుందో అర్థం కావడం లేదని మాజీ ఎంపి వి.హనుమంతరావు సందేహం వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో విలేఖ రులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు తొలి ఏకాదశి, పీర్ల పండగ శుభా కాంక్షలు తెలిపారు. 11 యేళ్ల మోడీ పాలనలో బిసిలకు ఏం చేయలేదని అన్నారు. మూడుసార్లు మోడీని కలసి బిసిలకు సపరేట్ మినిస్ట్రీ ఏర్పాటు చేయాలని కోరామని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో ఒబిసి లను పైకి తీసుకు రావడానికి కర్ణాటకలో ఈ నెల 15న సమావేశం నిర్వహిస్తుంది. కర్ణాటక సిఎం సిద్ధరామయ్య నాకు ఆహ్వానం పంపారని చెప్పారు. మేము 42 శాతం రిజర్వేషన్ అమలుచేయకపోతే రైల్‌రోకో చేయండని కవితకు విన్న వించారు. సామాజిక న్యాయ సమరభేరి సభ గ్రాండ్ సక్సస్ అయ్యింది. కార్యకర్తలపై కేసులు ఎత్తివేయాలని ఖర్గే సూచించారు. యేళ్ల తరబడి కాం గ్రెస్ కోసం కష్టపడిన వాళ్లకు పదవి ఇవ్వాలని పిసిసి విస్తృతస్థాయి సమావేశంలో చెప్పారు.

# రామచందర్‌రావుకు, సిఎం రేవంత్‌కు పోలిక లేదు

## ఆర్థికంగా దివాళా తీసిన బిఆర్ఎస్ నేతలను అరబ్ దేశంలోనైతే రాళ్లతో కొట్టేవారు

## కవిత ముక్కు నేలకు రాసి రైల్‌రోకో చేయాలి

## మినరల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** బిజెపి స్టేట్ ప్రెసిడెంట్ రామచందర్‌రావుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏం పోలిక? నువ్వు రాజీనామా చెయ్యి నేను చేస్తా ఇద్దరం బిసిలకు పదవులు ఇద్దాం అంటూ మా ముఖ్యమంత్రి చేసే సవాల్ ఆయన స్పందించడం కూడ లేదని మినరల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్ ఎద్దేవా చేశారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో సామాజిక న్యాయం ఉందని అన్నారు. మొన్నటి ప్రెసిడెంట్ కిషన్‌రెడ్డి అగ్రవర్ణ కులాలకు చెందిన వ్యక్తి మీరు అగ్రవర్ణ సామాజికవర్గం అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా అగ్రవర్ణమే బిజెపి కేవలం అగ్రవర్ణ కులాల పార్టీ మాత్రమే అని అన్నారు. బిసిలకు రిజర్వేషన్ పెంచడానికి రాజ్యాంగం సవరణ చేస్తే రిజర్వేషన్ అమలు అవుతుందని ఆయన అన్నారు. కవిత ముక్కు నేలకు రాసి బిసిలకు క్షమాపణలు చెప్పి రైల్ రోకో చేయాలని డిమాండ్ చేశారు. కవిత ఎంపిగా ఉన్నప్పుడే 34 శాతం నుంచి 23శాతానికి బిసి రిజర్వేషన్ తగ్గించినప్పుడు కవిత చిత్తశుద్ధి ఎటుపోయిందని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబంను అరబ్ దేశాల్లో స్టేడియంలో రాళ్లతో కొట్టి చంపుతారని ఆయన గుర్తు చేశారు. మీకు అలాంటి శిక్ష వేసిన తప్పులేదని కెటిఆర్‌ను ఆయన హెచ్చరించారు.

కేటీఆర్.. మీ ఇంట్లోనే సక్కగా లేదు పదేళ్లలో ఎందుకు ఉద్యోగాల భర్తీ చేయలేదు అని అన్నారు. ఆంధ్రా కాంట్రాక్టర్లను బ్లాక్‌మెయిల్‌చేసి కెసిఆర్ కుటుంబం డబ్బులు వసూలు చేసుకు న్నారని ఆరోపించారు. ఇప్పుడు ఆంధ్రోళ్లను తిడు తున్నారు. నీళ్ల తీసుకుపోమ్మంది మీరు కదా. దొంగనే దొంగదొంగ అన్నట్లుందని ఆయన అన్నారు. ప్రజలను నిండా మోసం చేసిన ఘరానా మోసాలు మోసగాళ్లు మీరని దుయ్యబట్టారు. నిరుద్యోగభృతి ఏం అయ్యింది. మీకు సిఎం రేవంత్‌రెడ్డి అవసరమే లేదు, నేను చాలు అని ఆయన అన్నారు. నేను ప్రెస్‌క్లబ్‌కు వస్తా అన్నింటి మీద చర్చ పెడదామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం వస్తుందో లేదో అని ప్రవళిక ఉరివేసుకుంటే.. నిందలు వేశావని ఆవేదన చెందారు. ప్రభుత్వం జీవో విడుదల చేస్తే.. కోర్టు కొట్టివేస్తుంది. తమిళనాడు తరహాలో అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. బిసిలకు బిజెపి న్యాయం చేస్తుందా అన్యాయం చేస్తుందా తేల్చుకోండి అని సూచించారు.

# ఉద్యోగులకు పిఆర్‌సిని అమలుచేయాలి

## పెన్షనర్ల బకాయిలు విడుదల చేయాలి

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులకి పిఆర్‌సిని అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్రప ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దీంతోపాటు ఉద్యోగులతోపాటు పెన్షనర్ల బకాయిలను విడుదల చేయాలని ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో తీర్మానం చేసినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ తెలిపారు. రాష్ట్రంలో పిఆర్‌సి అమలు గడువు దాటి 2 సంవత్సరాలు గడిచినందున వెంటనే పిఆర్‌సి నివేదికను తెప్పించుకుని జులై 1, 2023 నుండి అమలు చేయాలని, 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో చావ రవి అధ్యక్షతన రాష్ట్ర ఆఫీసు బేరర్ల సమావేశం జరిగింది. రవి మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కానీ ఈ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరి స్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు.నిర్ణయించిన ప్రకారం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురు కులాల పనివేళలు శాస్త్రీయంగా సవరిం చాలని, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యా యులకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, డిఈఓ, డిప్యూటీ ఈఓ,ఎంఈఓ, డైట్ లెక్చరర్ ఖాళీలను భర్తీ చేయాలని, పాఠశాలల పర్యవేక్షణ సంబంధిత అధికారుల ద్వారానే జరపాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ ఈ నెల 9న కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు.

# ప్రముఖ అస్సామీ కవి నీలిమ్‌కుమార్‌కు 29న సినారె విశ్వంభర జాతీయ పురస్కారం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూలై 6 ప్రభాతవార్త :** జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా. సి.నారాయణరెడ్డి స్మృత్యర్థం ప్రతీయేటా శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ప్రదానంచేసే ప్రతిష్టాత్మక విశ్వంభర జాతీయ సాహిత్య పురస్కారానికి 2025 సంవత్సరానికి ప్రముఖ అస్సామీ కవి నీలిమ్‌కుమార్‌ను ఎంపిక చేసి నట్లు ట్రస్టు అధ్యక్షురాలు సి.గంగ, ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య ఆదివారం తెలిపారు. రవీంద్రభారతిలో ఈ నెల 29న జరిగే సి.నారాయణరెడ్డి 94వ జయంత్యు త్సవంలో ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ చేతులమీదుగా నీలిమ్ కుమార్‌ను ఘనంగా సత్కరించి డా. సినారె విశ్వంభర జాతీయ పురస్కారం, పురస్కారంతోపాటు 5లక్షల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేస్తారని తెలిపారు. ఇప్పటి వరకు 24 కవితా సంపుటాలు వెలువరించిన నీలిమ్‌కుమార్ కుసుమాగ్రజ్ జాతీయ పురస్కారం, ఉదయభారతి జాతీయ పురస్కారం వంటి అనేక గౌరవాలు అందుకున్నారని, ఆయన కవితలు ఆంగ్లం, స్పానిష్, జర్మన్, ఫ్రెంచ్, హిందీ, నేపాలీ, మరాఠీ, పంజాబీ, బెంగాలీ వంటి అనేక భాషల్లోకి అనువాదమయ్యాయని వివరించారు. పలు విశ్వవిద్యాలయాల్లో ఆయన రాసిన కవితలు పాఠ్యాంశాలుగా ఉన్నాయని కూడా ట్రస్టు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెల్లడించారు.



అస్సామీ కవి నీలిమ్‌కుమార్

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఇంటి ముందు, చుట్టుపక్కల నీరు నిల్వ ఉంచుకోవద్దు

## సీజనల్ వ్యాధుల నుంచి అప్రమత్తంగా ఉండాలి

## డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్‌నాయక్

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయే వారం రోజులపాటు తేలికపాటి వర్షాలు పడనున్నాయని.. ముఖ్యంగా రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. వర్షాలు కురవనున్న నేపథ్యంలో ఇంటి ముందు, చుట్టు పక్కల ప్రాంతాల్లోనూ నీరు నిల్వకుండా చూసుకోవాలని డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డైరక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ ప్రజలకు సూచించారు. వర్షాలు పడే సమయంలో తక్కువ ఉష్ణోగ్రత, అధిక తేమకు దారి తీయవచ్చని.. దాంతో సీజనల్ వ్యాధులకు దారితీస్తుందన్నారు. ప్రధానంగా నీరు, గాలి ద్వారా సంక్రమించే వ్యాధులకు దారితీస్తుంది.. వాటి నుండి రక్షణ కోసం, ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండటానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా రాకుండా ఉండటానికి దోమలను నివారించే చర్యలను తీసుకోవాలని రవీందర్ నాయక్ ప్రజలకు సూచించారు. ప్రధానంగా దోమతెరలను ఉపయోగించాలన్నారు. నీరు నిలిచిపోకుండా గృహ కాలువలను నిర్వహించాలని.. గృహ సెప్టిక్ ట్యాంకులను మెష్‌తో కప్పాలి. ఇంటి చుట్టూ నిలిచి ఉన్న నీటిని తొలగించడానికి ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. నీటి ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్లను నివారించడానికి తీవ్రమైన గ్యాస్ట్రోఎంటెరిటిస్, కామెర్లు, టైఫాయిడ్ రాకుండా ఉండటానికి వేడిచేసిన నీటిని త్రాగాలని సూచించారు. తరచుగా హ్యాండ్ శానిటైజర్‌లను వాడాలని, ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఉండటానికి తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు చేతి రుమాలు వాడాలని సూచించారు. ఎవరికైనా జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి సంబంధిత ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లాలని పబ్లిక్ హెల్త్ డైరక్టర్ సూచించారు.

# వాణిజ్యం

# పసిడి కొనుగోలులో జాగ్రత్తలు మస్ట్..

**ముంబై, జులై 6:** భారతదేశంలో మొత్తం బంగారం డిమాండ్ 2024లో 802.8 టన్నులకు పెరిగింది. 2023లో 761 టన్నుల ఉంటే ఐదు శాతం పెరిగింది. బలమైన ఆభరణాల కొనుగోళ్లతో పాటు బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడి ఆసక్తి పెరుగుదల వల్ల ఈ స్థాయి కొనుగోళ్లు సాధ్యమయ్యాయి. అయితే చాలా మంది భారతీయులు సాంస్కృతిక బంగారం కొనుగోలును మంచి ఆర్థిక పెట్టుబడి అని భావిస్తారని నిపుణులు చెబుతున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల్లో ముఖ్యంగా

న్నారు. అలాగే ద్రవ్యతతో పాటు భద్రత కూడా ప్రధాన సమస్యగా మారుతుందని చెబుతున్నారు. స్వచ్ఛత తనిఖీలు, డీలర్ కోతల కారణంగా భౌతిక బంగారాన్ని నగదుగా మార్చడం కష్టం కావచ్చని చెబుతు న్నారు. కాబట్టి బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి గోల్డ్ ఈటీఎఫ్‌లు మంచి ఎంపికగా అని సూచిస్తున్నారు. గోల్డ్ ఈటీఎఫ్‌లు నిల్వ ఇబ్బందులతో పాటు ఛార్జీలు లేకుండా మీకు మంచి ధరను అంది స్తాయని సూచిస్తున్నారు. బంగారం అనేది మీ పెట్టు బడి పోర్ట్‌ఫోలియోలో భాగం

బంగారం ధరలు బాగా పెరిగాయి. ఎంసీఎక్స్‌లో 10 గ్రాములకు రూ.550 పెరిగి రూ.96,014కి చేరుకుంది. ప్రపంచ మార్కెట్లు, భారతీయ ఈక్విటీల్లో క్షీణత తర్వాత ధర పుంజుకుంది. సెన్సెక్స్, నిఫ్టీ

121 పడిపోతే పెట్టుబడిదారులు వెంటనే బంగారం వైపు మొగ్గు చూపుతూ ఉంటారు. కాబట్టి బంగారం ధర విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు.



వివాహాలు, పండుగల చుట్టూ బంగారం ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉంటుంది. అయితే బంగారం విలువను కలిగి ఉన్నప్పటికీ అది ఇతర ఆస్తుల మాదిరిగా రాబడిని ఇవ్వదని నిపుణులు పేర్కొన్నారు. డివిడెండ్ చెల్లించే స్టాక్‌లు, అద్దె సంపాదించే ఆస్తి లేదా వడ్డీని ఉత్పత్తి చేసే బాండ్ల మాదిరిగా కాకుండా బంగారం లాకర్‌లో ఉంటుందని వివరిస్తున్నారు. ప్రజలు బంగారంలో తమ డబ్బులో 2030 శాతం వెంటనే మేకింగ్ ఛార్జీల వల్ల నష్టపోతున్నారని పెద్దగా పట్టించుకోరని నిపుణులు చెబుతున్నారు. మీరు ఆభరణాలను పెట్టుబడిగా భావించి కొనుగోలు చేస్తుంటే మీరు నష్టంతో ప్రారంభిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచు కోవాలని కోరుతు

కావాలి కానీ మొత్తం ప్రణాళికలో భాగం కాకూడదని సూచిస్తున్నారు. ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్‌లు, ఎన్‌పీఎస్ వంటి పదవీ విరమణ పథకాలు మీ డబ్బు వృద్ధి చెందడానికి సహాయ పడతాయని కాబట్టి ఆ రంగంలో కూడా పెట్టుబడులను వైవిధ్యపర్చాలని సూచిస్తున్నారు. అయితే క్యూ1 చివరి రోజున

# పెట్రోల్ బంకుల్లో మోసాలెన్నో..

**న్యూఢిల్లీ, జులై 6:** పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల సామాన్యులకు పెను భారంగా మారాయి. భారీగా పెరిగిన ధరలతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ధరలతో ఒకవైపు జేబులు గుల్ల చేసుకుంటుంటే.. మరోవైపు కొన్ని పెట్రోల్ బంకుల వాళ్లు చేసే మోసాలకు కూడా బలవుతున్నారు. షార్ట్ ఫ్యూయలింగ్ అనేది ఒక సాధారణ మోసపూరిత పద్ధతి, ఇది కస్టమర్లు అప్రమత్తంగా లేకుంటే సులభంగా చేయవచ్చు. కస్టమర్ తమ వాహనానికి కొంత మొత్తానికి ఇంధనం నింపాలనుకున్నప్పుడు ఇది జరుగుతుంది. కానీ

నిజానికి అతను మీ వాహనంలో కేవలం రూ.800 పెట్రోల్ మాత్రమే నింపాడు. మిగతా రూ.200 అతను మిమ్మల్ని జీరో రీ సెట్ చేయకుండా మోసం చేశాడు. అందుకే కచ్చితంగా రీడింగ్‌పై పెట్రోల్ కొట్టే ముందు జీరో ఉందో లేదో చూసుకోండి. కొన్నిసార్లు ఇంధన పంపిణీ యంత్రాలలో ఎంటర్ చేసిన దాని కంటే తక్కువ పెట్రోల్, డీజిల్ వచ్చేలా ముందే ఎలక్ట్రానిక్ చిప్‌ను అమర్చుతారు. కానీ మీటర్ పూర్తి మొత్తాన్ని చూపుతుంది. 2020లో తెలంగాణలో ఇలాంటి సంఘటన వెలుగులోకి వచ్చా యి. అక్కడ పెట్రోల్



ఇంధన కేంద్రంలోని అటెండెంట్ మీటర్‌ను రీసెట్ చేయనప్పుడు మీరు పూర్తి మొత్తాన్ని చెల్లించి తక్కువ ఇంధనాన్ని పొందు తారు. ఉదాహరణకు - మీరు రూ.1,000పెట్రోల్ కొట్టమన్నప్పుడు.. అటెండెంట్ మీటర్‌ను సున్నాకి రీసెట్ చేయకుండా ఇప్పటికే 200 వద్ద ఉన్నదాన్ని కొనసాగిస్తూ మీకు పెట్రోల్ కొట్టేశాడు. రూ.1000 నంబర్ రాగానే పెట్రోల్ కొట్టేయడం ఆపే స్తాడు. మీరు రూ.1000 ఇచ్చేసి వెళ్లిపోతారు. కానీ,

పంపులకు చిప్‌లను ఏర్పాటు చేసి, ప్రతి 1,000 ఎంఎల్ పెట్రోల్/డీజిల్‌కు 970ఎంఎల్ ఇంధ నాన్ని పంపిణీ చేస్తున్నారు. పెట్రోల్ పరిమాణం గురించి మీకు అనుమా నం ఉంటే, మీరు ఐదులీటర్ల పరి మాణ పరీక్ష కోసం అడగవచ్చు. పెట్రోల్‌పంపులు 5లీటర్ కొలతను కలిగి ఉంటాయి. ఈ రోజుల్లో కొన్ని పెట్రోల్ పంపులు మీ వాహ నాన్ని సాధారణఇంధనానికి బదులుగా సింథటిక్ ఆయిల్‌తో నింపే కొత్త ఉపా యాన్ని ఉపయోగించడం ప్రారంభించాయి.

# వయో వృద్ధులకు 'ఆధార్' ఉంటే రూ.5లక్షల బీమా

**న్యూఢిల్లీ, జులై 6:** భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ సౌలభ్యాన్ని పెంచే దిశగా ఒక ముఖ్యమైన చర్యలో భాగంగా ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్‌ఆరోగ్య యోజన పథకాన్ని ప్రకటించింది. 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్లకు వారి ఆదాయంతో సంబంధం లేకుండా బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. సుమారు 4.5 కోట్ల కుటుంబాలకు సమగ్ర ఆరోగ్య కవరేజీని అందించడంతో దాదాపు 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్ల కుటుంబానికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా కవర్ ద్వారా ప్రయోజనం పొందవచ్చు. లబ్ధిదారులు ఆయుష్మాన్ భారత్ సీనియర్ సిటిజన్ పథకానికి ప్రత్యేక వెబ్‌సైట్ పోర్టల్, ఆయు ష్మాన్ యాప్ ఈ పథ కాన్ని దరఖాస్తు చేసు కోవచ్చు. రిజిస్ట్రేషన్ కోసం అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్. సీనియర్ సిటిజన్లు ఆయుష్మాన్ కార్డు కోసం అధికారిక జాతీయ ఆరోగ్య అథారిటీ వెబ్‌సైట్ లేదా ఆయుష్మాన్ యాప్ ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా ఎన్‌హెచ్‌ఏ బెనిఫిషియరీ పోర్టల్‌ని సందర్శించాలి. మీ ఫోన్ నంబర్‌ను నమోదు చేసి, క్యాప్చాను ఎంటర్ చేసి ఓటీపీ



ద్వారా ధ్రువీకరించాలి. 70 సంవత్సరాల అంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్ల కోసం అని ఉన్న బ్యానర్‌పై క్లిక్ చేయాలి. మీ రాష్ట్రం, జిల్లా, ఆధార్ నంబర్‌ను అందించాలి. కేవైసీ ధ్రువీకరణ కోసం ఆధార్ ఓటీపీను ఉపయోగించాలి. అనంతరం ఇటీవలి ఫోటోను అప్‌లోడ్ చేయాలి. ఆమోదం పొందిన తర్వా త ఆయుష్మాన్ వయ వందన కార్డ్‌ను 15 నిమిషాల్లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొబైల్ అప్లికేషన్ ప్రాసెస్, మీ మొబైల్‌లో ఆయుష్మాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మొబైల్ నంబర్‌ను నమోదు చేసి, క్యాప్చా ఎంటర్ చేసి ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలి. ఆధార్ సమాచారం, డిక్లరేషన్‌ను అందించాలి. అంటే ఇటీవలి ఫోటోగ్రాఫ్‌ను అప్‌లోడ్ చేయాలి. లబ్ధిదారుడు, కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలి. ఆపై ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి. రిజిస్ట్రేషన్ విజయవంతమైన తర్వాత వెంటనే కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసి ఓటీపీ ధ్రువీకరణకు సమ్మతి ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్), మాజీ సైనికుల సహకార ఆరోగ్య పథకం (ఈసీహెచ్ఎస్) లేదా ఆయుష్మాన్ సీఏపీఎఫ్ వంటి ఇతర ప్రజారోగ్య బీమా పథకాలలో ప్రస్తుతం చేరిన సీనియర్ సిటిజన్లు తమ ప్రస్తుత పథకాన్ని కొనసాగించడాన్ని ఎంచుకోవచ్చు లేదా ఏబీపీఎంజేఏవైకు మారవచ్చు. ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ లేదా ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ పరిధిలోకి వచ్చే సీనియర్ సిటిజన్లు కూడా ఏబీ పీఎంజేఏవై కింద ప్రయోజనాలకు అర్హులు.

# ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు హోల్డర్లకు అలర్ట్

**ముంబై, జులై 6:** ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు హోల్డర్స్‌కు ఆ బ్యాంకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. జూలై 15, 2025 నుంచి ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన నిబంధనలు మారతాయని స్పష్టం చేసింది. ఈ మార్పులు మీరు మీ బిల్లులు చెల్లించే విధానాలతో పాటు మీరు పొందే ప్రయోజనాలను ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం, చాలా మంది కార్డుదారులు ఆలస్య ఛార్జీలను నివారించడానికి వారి బిల్లులో కొద్ది మినిమమ్ డ్యూను చెల్లిస్తున్నారు. అయితే జూలై 15 నుంచి కనీస మొత్తం బకాయి (ఎంఏడీ) లెక్కించే విధానం మారుతుంది. మీ ఎంఏడీలో 100 శాతం జీఎస్టీ,



ఈఎంఐ మొత్తాలు,ఛార్జీలు, ఫైనాన్స్ ఛార్జీలు ఏదైనా ఓవర్‌లిమిట్ మొత్తం, మిగిలిన బ్యాలెన్స్‌లో 2 శాతం ఉంటాయి. ఇప్పటి నుంచి మీరు చెల్లించే మొత్తం మొదట జీఎస్టీ, తరువాత ఈఎంఐ, తరువాత ఛార్జీలు, వడ్డీ, చివరగా రిటైల్ షాపింగ్ లేదా నగదు ఉపసంహరణ వంటి మీ ప్రధాన ఖర్చు లకు సర్దుబాటు చేస్తారు. కాబట్టి మీరు చెల్లించని ఛార్జీ లు లేదా ఫైనాన్స్ ఛార్జీలు ఉంటే, మీ చెల్లింపు మొదట వాటిని క్లియర్ చేస్తుంది. మీరు మొత్తంలో కొంత భాగాన్ని మాత్రమే చెల్లిస్తే మీ ఇతరఖర్చులపై వడ్డీ పెరుగు తూనే ఉంటుంది. అలాగే ఉచిత విమాన ప్రమాద బీమాను తమ కార్డులపై ఆస్వాదించిన కస్టమర్లకు మరో పెద్ద మార్పు వచ్చింది. అనేక ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులు గతంలో రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఉచిత విమాన ప్రమాద బీమా కవర్‌ను అందించేవి.

# అవగాహనతోనే మంచి రాబడి

**ముంబై, జులై 6:** మ్యూచువల్ ఫండ్స్ అనేవి వివిధ పెట్టుబడిదారుల నుంచి డబ్బును సమీ కరించి స్టాక్‌లు, బాండ్లు లేదా ఇతర మనీ మార్కెట్ సాధనాలకు సంబంధించిన విభిన్నమైన పోర్ట్‌ఫోలియోను సృష్టిస్తాయి. ఈ నిధులను ఫండ్ మేనేజర్లు చురుగ్గా లేదా నిష్క్రియాత్మకంగా నిర్వహిస్తారు. వీటిని ట్రేడింగ్ రోజు చివరిలో ఫండ్‌కు సంబంధించిన నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ) అని పిలిచే ధరకు కొనుగోలు చేస్తారు లేదా విక్రయిస్తారు. పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్ ద్వారా వారికి కేటాయించిన యూనిట్లను కలిగి ఉంటారు. అంతర్లీన ఆస్తులపై యాజమాన్యం కలిగి ఉండరు. అయితే స్టాక్స్ విషయానికి వచ్చేసరికి దీనిని ఈక్విటీ అని కూడా

పిలుస్తారు. అంటే కంపెనీలో ఒక భాగాన్ని సొంతం చేసుకోవడం. ఇవి కంపెనీ ఆదాయాలు, నష్టాలపై దామాషా ప్రకారం మీకు హక్కును ఇస్తాయి. ఒక కంపెనీ బాగా పనిచేస్తే మీ పెట్టుబడి త్వరగా పెరుగుతుంది. కానీ అది పేలవంగా పనిచేస్తే, మీరు డబ్బును కోల్పోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్/స్టాక్స్ ఈ రెండింటి మధ్య నిర్ణయం తీసుకునేటప్పుడు వాటి తేడాలను అర్థం చేసుకోవడంతో పాటు మీ పెట్టుబడి లక్ష్యాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా అవసరం. వైవిధ్యీకరణ. మ్యూచువల్ ఫండ్స్ తక్షణ వైవిధ్యీకరణను అందిస్తాయి. ఎందుకంటే మీరు స్టాక్‌లు, బాండ్‌లు లేదా ఇతర ఆస్తులకు సంబంధించిన వైవిధ్యమైన పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి పెట్టవచ్చు. కానీ



స్టాక్‌లతో వైవిధ్యీకరణను సాధించడానికి మీరు బహుళ కంపెనీల్లో (సాధారణంగా 1520 స్టాక్‌లు) పెట్టుబడి పెట్టాలి. మ్యూచువల్ ఫండ్లలో రిస్క్ ఉంటుంది. కానీ ఇది నేరుగా స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడం కంటే తక్కువ. ఫండ్ల రాబడి పనితీరు, మార్కెట్ పరిస్థి తులపై ఆధారపడి ఉంటుంది. మరోవైపు వ్యక్తిగత స్టాక్‌లలో పెట్టు బడి పెట్టడంవల్ల ఎక్కువరిస్క్ ఉంటుంది. కానీ అవి అధిక రాబడి ని కూడా అందిస్తాయి. ఖర్చు, పన్ను ప్రయోజనాలు మ్యూచువల్ ఫండ్స్ ఖర్చులు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే ఈక్విటీలింక్డ్ సేవింగ్స్ స్కీమ్ వంటి కొన్ని నిధులు సెక్షన్ 80 సీ తగ్గింపులకు అర్హత పొందుతాయి. కానీ వ్యక్తిగత స్టాక్స్ హామీ ఇవ్వబడిన రాబడి లేని బహుళ కంపెనీలలో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.

# రోహిత్, కోహ్లి మ్యాచ్ పెండింగ్

## భారత్, బంగ్లా సిరీస్ వాయిదా
## భద్రతా కారణాల రీత్యా నిర్ణయం




**న్యూఢిల్లీ:** హిట్ మ్యాన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి ఆడాల్సిన మ్యాచ్‌లు పెండింగ్‌లో పడ్డాయి. దీంతో వీరు మళ్లీ క్రికెట్ గ్రౌండ్‌లోకి అడుగు పెట్టడానికి మరి కొన్ని రోజులు వేచి ఉండాల్సిందే. బంగ్లాదేశ్, భారత్ మధ్య ఆగస్టులో జరగాల్సిన వైట్‌బాల్ సిరీస్ వాయిదా పడింది. సిరీస్ ను వాయిదా వేయడానికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, భారత క్రికెట్ నియంత్రణ బోర్డు ఈ వాయిదా నిర్ణయాన్ని తీసుకున్నాయి. షెడ్యూల్ ప్రకారం భారత్, బంగ్లాదేశ్ రెండు జట్ల మధ్య సిరీస్ ఆగస్టులో జరగాల్సి ఉంది. అయితే అనివార్య కారణాలతో వచ్చే ఏడాది సెప్టెంబర్ కు వాయిదా వేశాయి. బంగ్లాదేశ్ టూర్ లో భారత్ 3 వన్డే మ్యాచ్‌లు, 3 టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17 నుండి 31 వరకు చిట్టగాంగ్, ఢాకాలో ఈ సిరీస్ లు జరగాల్సి ఉంది. అయితే సిరీస్ ను వాయిదా వేస్తూ ఇరు దేశాల క్రికెట్ బోర్డులు ఒక అంగీకారానికి వచ్చాయి. అంతర్జాతీయ క్రికెట్ కమిట్ మెంట్స్, రెండు జట్ల షెడ్యూల్ సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, రెండు బోర్డుల మధ్య చర్చల అనంతరం వాయిదా నిర్ణయం తీసుకున్నామని భారత్ క్రికెట్ బోర్డు తాజాగా తెలిపింది. పర్యటనకు సంబంధించి సవరించిన తేదీలు, మ్యాచ్‌లను త్వరలోనే ప్రకటిస్తామంది. షెడ్యూల్ ప్రకారం భారత జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ వెళ్లాల్సి ఉంది. అయితే, బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అశాంతి కారణంగా ఈ సిరీస్ వాయిదా పడినట్టు తెలుస్తుంది. భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో ఈ పర్యటనకు భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. దీంతో సిరీస్‌ను ఇరు జట్ల బోర్డులు వాయిదా వేసినట్టు అధికారికంగా ప్రకటించాయి. ఈ సిరీస్ కొత్త షెడ్యూల్‌ను తగిన సమయంలో ప్రకటించనుంది. కాగా భారత్, బంగ్లా సిరీస్ వాయిదా పడటంతో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ క్రికెట్ గ్రౌండ్ లోకి రావడం మరింత ఆలస్యం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు ప్రస్తుతం వన్డేలు మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. ఈ దిగ్గజ బ్యాటర్లు ఇద్దరూ ఒకేసారి టీ20లకు, టెస్టులకు రిటైర్ మెంట్ ప్రకటించేశారు. దీంతో వీరిద్దరినీ ఎప్పుడెప్పుడు వన్డేల్లో చూస్తామా అని అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ సిరీస్ రద్దు కావడంతో వారు కొంత నిరాశ చెందారు.



## వింబుల్డన్ పురుషుల డబుల్స్‌లో
# రిత్విక్, బాలాజీ నిష్క్రమణ
### భారత్ ఆశలు సజీవంగా ఉంచిన భాంబ్రీ

**న్యూఢిల్లీ:** వింబుల్డన్ టోర్నమెంట్‌లో భాగంగా పురుషుల డబుల్స్‌లో ప్లేయర్లు బొల్లేపల్లి రిత్విక్, ఎన్ శ్రీరామ్ బాలాజీ నిష్క్రమించగా, యుకీ భాంబ్రీ దూసుకుపోతున్నాడు. పురుషుల డబుల్స్ రౌండ్ ఆఫ్ 16లోకి ప్రవేశించడం ద్వారా యుకీ భాంబ్రీ 2025 వింబుల్డన్‌లో భారత ఆశలను సజీవంగా ఉంచుకున్నాడు. అమెరికన్ రాబర్ట్ గాల్లోవేతో కలిసి, భాంబ్రీ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఈ జంట పోర్చుగల్‌కు చెందిన నునో బోర్జెస్ మరియు అమెరికాకు చెందిన మార్కోస్ గిరోన్‌ను 6-3, 7-6(8) తేడాతో వరుస సెట్లలో ఓడించారు. ఆత్మవిశ్వాసంతో కూడిన నెట్ ప్లే మరియు దృఢమైన సర్వింగ్‌తో, భాంబ్రీ-గాల్లోవే రెండవ సెట్ టైబ్రేక్‌లో తమ పట్టును నిలుపుకుని మూడవ రౌండ్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకున్నారు. ఇంతలో, రిత్విక్-బాలాజీ ఇద్దరూ పురుషుల డబుల్స్ ఈవెంట్ యొక్క రెండవ రౌండ్లో ఉత్సాహంగా ప్రయత్నించినప్పటికీ ఓడిపోయారు. కోర్టు 6లో, బొల్లిపల్లి మరియు కొలంబియాకు చెందిన నికోలస్ బారియంటోస్ బ్రిటిష్ జంట జో సాలిస్‌బరీ మరియు నీల్ స్కుప్స్కిలను గరిష్ట స్థాయికి నెట్టి, రెండు సెట్ల హోరాహోరీ పోరులో 4-6, 6-7 (79) తేడాతో ఓడిపోయారు. రెండో సెట్ టైబ్రేక్ లో ఇండోకొలంబియన్ ద్వయం తీవ్రంగా పోరాడింది, సెట్ పాయింట్లను కూడా కలిగి ఉంది, కానీ మాజీ గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్‌లైన అనుభవజ్ఞులైన బ్రిటిష్ జట్టు కీలక సమయాల్లో తమ ధైర్యాన్ని నిలుపుకుని వరుస సెట్లలో విజయం సాధించింది. ఇంతలో, కోర్టు 14లో, బాలాజీ మరియు అతని మెక్సికన్ భాగస్వామి మిగ్యుల్ ఏంజెల్ రెయెస్‌వరేలా 4-6, 4-6 తేడాతో నాల్గవ సీడ్ అర్జెంటీనాకు చెందిన హురాసియో జెబాలోస్, స్పెయిన్‌కు చెందిన మార్సెల్ గ్రానోల్లర్స్ చేతిలో ఓడిపోయారు. మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లో భారత జోడీ యుకీ భాంబ్రీ మరియు చైనా జోడీ జియాంగ్ జిన్యు రౌండ్‌కు చేరుకున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.